ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

రాజమహేంద్రవరం fb.com/vaartha

19-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 319, పేజీలు : 12 వెల : 6.50



జ్ఞానవాపి కేసులో కోర్టుకు ఎఎస్ఐ నివేదిక 5లో

క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు: 16 మంది మృతి


# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ



సోమవారం లబ్దిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న సిఎం జగన్

● వైద్య సేవల కోసం 55 నెలల్లో రూ. 32,279 కోట్ల వ్యయం ● 4.52 కోట్ల మందికి ఆరోగ్యశ్రీ సేవలు ● 'కంటి వెలుగు'లో 5 లక్షల మందికి కళ్లజోళ్లు ● గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్ సెంటర్లు ● జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యరంగంలో తమ ప్రభుత్వ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.గత 55నెలల తమ పాలనలో వైద్య వ్యవస్థలో సంస్కరణలపై మొత్తం రూ.32,279 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపరిధిలో తమప్రభుత్వం ఏటా రూ.4,100 కోట్లు వ్యయం చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద పలు అంశాల్లో ప్రయోజనం కలిగించే నూతన స్మార్ట్‌కార్డులు రూపొందించామన్నారు. కంటి వెలుగు పరిధిలో 5లక్షల మందికి కళ్ళజోళ్ళు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సంక్రాంతినాటికి ఈ జోళ్ల అందించే కార్యక్రమం పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో మూడు వైద్యహబ్‌లు ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్సల వ్యయపరిమితిని ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచింది.మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచి మాదిరిగా పని చేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. దీనివలన ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలకు సమాధానం లభిస్తోంది.

ఈ యాప్ గురించి ప్రతి ఇంట్లో వివరించే కార్యక్రమంతో పాటు నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.సోమవారం తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఈ కార్యక్రమాలన్నింటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ≫7



ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని సోమవారం వారణాసిలో ప్రారంభించిన ప్రధాని మోదీ చిత్రంలో యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు 5లో

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం

## పార్టీ ఎమ్మెల్యేలతో సిఎం వరుస భేటీలు

### రానున్న ఎన్నికల నేపథ్యంలో వారితో విడివిడిగా చర్చలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఎంఎల్‌ఏలతో వరుస భేటీలను నిర్వహిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఆయన ఇప్పటికే నివేదికలను తెప్పించుకున్నారు. ఎక్కడ ఏ శాసన సభ్యుడు సమర్ధవంతంగా వ్యవహరిస్తున్నారో, ఎవ్వరికి విజయ అవకాశాలున్నాయో ఆయన నివేదికలనను తెప్పించుకుని అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ మొత్తం అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న లక్ష్యంతో పనిచేయాలని ఆయన పార్టీ క్యాడర్‌కు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు.ఈ క్రమంలో 11 నియోజక వర్గాలకు ఇన్‌చార్జీలను మార్చారు.అంటే అభ్యర్థులను మార్చారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,విడదల రజనిలను వేరే నియోజకవర్గాల అభ్యర్థులుగా నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజల్లో పార్టీ గత ఎన్నికల తరువాత బలీష్టంగా ఉందనే నివేదికలను క్షుణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఆయన అభ్యర్థులను మార్చారని పార్టీలో కీలకనేతలుగా వ్యవహరిస్తున్న వారి వ్యాఖ్య, తమను నియోజక వర్గం మార్చినా అక్కడ తాము గెలుస్తామని మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ దీమాను వ్యక్తం చేసారు. సిఎం జగన్ మరో 30వరకు నియోజక వర్గాల అభ్యర్థులను మారుస్తారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి.వారిలో కొద్దిమంది అసలు టిక్కెటు ఎక్కడా లభించదనే ఊహాగానాలున్నాయి.ఈ నేపథ్యంలో సిఎం జగన్ సోమవారం పలువురు ఎంఎల్‌ఏలను ఒక్కొక్కరిగా తన కార్యాలయానికి పిలుపించుకుని వరుస భేటీలు నిర్వహించినట్లు కీలక సమాచారం.వారి,వారి నియోజకవర్గాల పరిస్థితులపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించినట్లు చెబుతున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీకున్న గుర్తింపు,ఎంఎల్‌ఏల గ్రాఫ్ గురించి కీలకంగా సిఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. నేడు ఆయన పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు,పిఠాపురం,జగ్గంపేట,ప్రత్తిపాడు,గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు అందింది.వీరితో సిఎం జగన్ విడి.విడిగానే ఎక్కువ సమయం తీసుకుని మాట్లాడినట్లు కీలక సమాచారం.గోదావరి జిల్లాల్లో రాజకీయ పరిస్దితులపై ఆయన ఎంఎల్‌ఏలే ఆశ్చర్యపోయే అంశాలు సీఎం జగన్ వారికిచెప్పినట్లు సమాచారం.మనం గతంలో కన్నా ఆ జిల్లాలో ఎక్కువ సీట్లు గెలుస్తామనే ≫2

## 79 మంది ఎంపీల సస్పెన్షన్

### భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న ఆందోళనలు

### హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రకటన చేయాల్సిందే: పట్టు వదలని విపక్షాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన తీవ్రమైనదని, దీనిపై చర్చ అవసరం లేదని, సమగ్ర విచారణ జరగాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చినప్పటికీ ఉభయ సభల్లో ప్రతి పక్షాలు వెనక్కి తగ్గడం లేదు. పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం 79 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని విపక్ష ఎంపిలు పట్టువిడుపులు లేని ధోరణిలోఆందోళన సాగిస్తుండటంతో తాజాగా 30 మందికిపైగా ఎంపిలు సస్పెండయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుంది. పార్లమెంట్‌లో గతవారం సంభవించిన భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోకసభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, లోకసభలో ఆందోళనచేస్తున్న విపక్ష ఎంపిలపై స్పీకర్ మళ్లీ సస్పెన్షన్ వేటు వేశారు. కాగా, ఇదే ≫2

## కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..



సోమవారం విశాఖ జిల్లా యువగళం పాదయాత్రలో లోకేష్, కుటుంబ సభ్యులు, అచ్చెన్నాయుడు తదితరులు

### 226 రోజుల్లో 3132 కి.మీ. సాగిన యువగళం పాదయాత్ర

### విశాఖ జిల్లాలో విజయవంతంగా పూర్తి

### భవిష్యత్తులో సాధించే విజయాలకు ఇది పునాది: నారా లోకేష్

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితలుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం విశాఖ జిల్లా అగనంపూడి వద్ద విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది జనవవరి 27 తేదిన కుప్పం శ్రీవరదరాజు స్వామి పాదాల చెంద నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాల్టీలు, 2028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్న యువతవైపు .. ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు, మరోవైపు అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనం మరోవైపు.. ఇలా అడుగడుగునా ఆభద్రతాభావం, నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్నప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజలు కష్టాలు వింటూ , కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణవిజయం సాధించింది. యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్‌లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా నారాలోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండుల్లో సైతం యువగళం ఆగలేదు.

ఎమ్మిగూరు నియోజకవర్గంలో జోరువర్షాన్ని సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమాన్లు తాకిడికి చేయి నొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైన ఉక్కు సంకల్పంతో లక్ష్యం దిశగా పయనించారు లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70బహిరంగసభలు, 155 ముఖా ≫6



కోతకు గురవుతున్న ఉప్పాడ తీరప్రాంతం

## తెగిపోయిన రక్షణ 'వల'యం!

### కోతకు గురవుతున్న ఉప్పాడ, కోనపాపపేట తీరం, మత్స్యకార గృహాలు

### శాశ్వత పరిష్కారం శూన్యం

### ప్రకటనలకే పరిమితమైన నాయకుల హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అందమైన సుందర ఉప్పాడ తీర ప్రాంతం తుఫానులు, అల్పపీడనాలు కారణంగా ఇప్పటికే తన సహజత్వాన్ని కొల్పోవడంతో పాటు ఉనికిని కూడా కొల్పోబోతోంది. నిత్యం విరుచుకుపడే సముద్ర కెరటాల తాకిడితో మత్స్యకార గ్రామాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోయాయి. తుఫానులు వచ్చినప్పుడు హడావిడి చేసే నాయకులు, అధికారులు మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. తుఫానువచ్చిన ప్రతీసారి హామీలు యధావిధిగానే ఇస్తున్నారే తప్ప ఆచరణలోకి మాత్రం నోచుకోవడం లేదు, ఉప్పాడతో పాటు శివారు గ్రామాల రక్షణకు రక్షణ గోడ ఏర్పాటు చేస్తామని గత టిడిపి పాలనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మత్స్యకారులకు ఇచ్చినహామీ ఆచరణలోకిమాత్రం తీసుకురాలేక పోయాను. ఇరువురు కూడా ప్రతీ ≫2

## భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?



కర్ణాటకలో ఎన్ఐఎ సోదాలు జరుపుతున్న దృశ్యం

### కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌లలో ఎన్ఐఎ సోదాలు

### బళ్లారిలో ఎనిమిది మంది ఉగ్రవాదుల అరెస్టు, భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

### పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో లింకులున్నట్లు నిర్ధారించిన ఎన్ఐఎ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మధ్య ఆసియాతో పాటు యూరప్ దేశాలలో గతంలో వరుస పేలుళ్లకు పాల్పడిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు భారత్‌లో మరోసారి వరుస పేలుళ్ల జరిపేందుకు కుట్ర పన్నారు. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోమవారం భగ్నం చేసింది. ఈ సందర్భంగా బళ్లారిలో ఐసిఎస్ నాయకుడు మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన ఎన్ఐఎ అధికారులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో కర్ణాటక, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్కండ్‌లోని 19 చోట్ల సోదాలు కూడా నిర్వహించిన ఎన్ఐఎ అధికారులు ఐసిఎస్ కుట్రకు సంబంధించిన అనేక విషయాలను రట్టు చేశారు.

భారత్‌పై నిషిద్ధ ఐసిఎస్ ఉగ్రవాదుల కుట్రలు ఆగడం లేదు. ఇప్పటి వరకు తమ సంస్థ తరపున ఉగ్రవాదులను భర్తీ చేసుకుంటూ వారిచేత పేలుళ్లకు పాల్పడిన ఐసిస్ తాజాగా ఏడాది క్రితం నిషేధానికి గురైన మరో ఉగ్రవాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. తమపై కేంద్రం నిషేధం విధించడంతో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తన పేరును పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాగా మార్చుకోగా ఈ సంస్థతో ఐసిఎస్ చేతులు కలిపి తాజాగా దేశ వ్యాప్తంగా పలుచోట్ల పేలుళ్లకు కుట్ర పన్నింది. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను ఎన్ఐఎ భగ్నం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎన్ఐఎ అధికారులు బళ్లారితోపాటు కర్నాటకలోని పలు ప్రాంతాలు, బిహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌ఘడ్, ఒడిషా, మహారాష్ట్రలోని పూణె, ≫2



## 'డాన్' దావూద్‌పై విష ప్రయోగం?

### తీవ్ర అస్వస్థతతో కరాచీలోని ఆస్పత్రిలో చేరిక

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పరారీలో ఉన్న అండర్ వరల్డ్ డాన్,ముంబయి పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీలోని ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. అతనిపై విష ప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లుగా ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట. మీడియా కథనాల ప్రకారం ..కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియాల కథనాల ప్రకారం కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే ఆ అంతస్తుకు అనుమతి స్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికార ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువులనుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరో వైపు, పాకిస్థాన్‌లో రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవ లకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. యూట్యూబ్,ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ,లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాక్‌మీడియా కథనాలు వెల్లడించాయి.

## మళ్లీ ముసురుతున్న కరోనా

### రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. కేరళలో కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరిస్తూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. రానున్న పండుగల సీజన్‌లో వైరస్ కట్టడి చర్యలను ముమ్మరంగా చేపట్టాలని సూచించింది. ఇన్‌ఫ్లుయెంజా తరహా కేసులను జిల్లాస్థాయిలోనే నమోదు చేసి వాటిపై పర్యవేక్షణ ఉంచాలని తెలిపింది. కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు ఇటీవల కేరళలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర ఆరోగ్యశాఖ భారత్ సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను హెచ్చరించింది. అప్రమత్తంగా ఉంటూ, కొత్త కేసులపై నిఘా ఉంచాలని ఆదేశించింది. ఆర్‌టీపీసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలని వేరియంట్ తెలుసుకునేందుకు జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. వృద్దులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తాజా అడ్వైజరీలో కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్‌కార్డుల పంపిణీని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

>> కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలువురు లబ్ధిదారులకు సిఎం జగన్ నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేసారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు,నగరపాలక సంస్థల కమీషనర్లు,వైద్యాధికారులతో సిఎం జగన్ వర్చువల్‌గా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వహయాంలో వైద్య ఆరోగ్యరంగంలో పలు కీలక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నేటి నుంచి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేస్తారన్నారు.కనీసం ఇంటికి ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తామన్నారు.తద్వారా 1.48కోట్ల కుటుంబాలకు,4.52 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీసేవలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దిశ యాప్ తరహాలో ప్రతి ఇంటివారు విధిగా ఆరోగ్యశ్రీయాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలన్నారు.ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్,లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు,ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎల్రక్టానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలతో ఆభా ఐడి ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్‌కోడ్‌తో లాగిన అవ్వడం ద్వారా రోగి చేయించుకున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు,తీసుకుంటున్న వైద్యం,చికిత్సలు,డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆస్పత్రులు,ఆ ఆస్పత్రులకు చేరేందుకు గూగుల్ మ్యాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు,ఆరోగ్యమిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు,తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు,సిబ్బందికి పూర్తి అవగాహన,మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు సులభతరం అవుతుందన్నారు.

ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం, ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్సను ప్రభుత్వం అందిస్తోందన్నారు.వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్)లో ఏపి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీకార్డులకు సంబంధించి ఈ-కెవైసీ చేయడం జరుగుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా వైద్యసేవల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.గత ప్రభుత్వాల్లో మాదిరిగా వైద్యం కోసం దాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక 104 సంచార వైద్యశాలతో వైద్యుల అనుసంధానం జరుగుతుందన్నారు.

ఒక వైద్యుడు ఆరోగ్య కేంద్రంలో ఉంటే మరొక డాక్టరు తనకు కేటాయించిన గ్రామాలలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్,పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకు గర్వకారణమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజీ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.మందులు అయిపోయిన తరువాత వాటి కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరంలేకుండా విలేజీ క్లినిక్స్,ఫ్యామిలీ డాక్టర్లతో అనుసంధానం చేసి నేరుగా ఇంటికే వచ్చి అందించే సదుపాయం కల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అరకొరగానే ఉండేవన్నారు.ప్రజలు నిలువుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏ విధమైన వెసులుబాటు లేదన్నారు.

ఆరోగ్యశ్రీ కోసం గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.1,304 కోట్లు వ్యయం చేసిందన్నారు.1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితి చేసారన్నారు.అందుకు భిన్నంగా తమ ప్రభుత్వం వైద్యం ఖర్చు రూ.1000దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చులేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో చికిత్స వ్యయం పరిమితిని పెంచామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అపరిమితంగా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.నెట్ వర్కు ఆస్పత్రుల సంఖ్య 2,304కి పెంపు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని తరువాత ఆస్పత్రులకు క్రమ తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ బకాయిలు రూ.680కోట్లు కూడా చెల్లించిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.మన రాష్ట్రంతో పాటు హైదరాబాద్‌లో 85,బెంగుళూరులో 35,. చెన్నయిలో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లు_లో చికిత్సలు ఆరోగ్య శ్రీ పరిధిలో జరుగుతున్నాయన్నారు.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు ఇస్తున్నామన్నారు.వైద్యుల సూచన మేరకు ఎన్ని రోజులైనా ఆరోగ్య ఆసరా అందిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు ఆరోగ్య ఆసరా పరిధిలో 25,27,870 మందికి రూ.1,310 కోట్లు ప్రయోజనం కల్పించామన్నారు.చికిత్స పూర్తయి ఇంటికి వెళ్లే రోగులకు రూ.300 చార్జీలు అందిస్తున్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడైనా అవినీతి జరిగినట్లు ఉంటే,తక్షణం 104 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.దీని ద్వారా జగన్‌కు చెబుదాం సమాచారం అందడం జరుగుతుందన్నారు,సంబంధిత పరిస్థితిని చక్కదిద్దుతామన్నారు.ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు చేసి వినియోగిస్తున్నామన్నారు.తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కలిసి అందుబాటులో ఉన్న మొత్తం వాహనాలు 2,204 అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజీ హెల్త్ క్లినిక్‌లు,పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

రూ.785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధారా సురక్షిత మంచినీటి ప్రాజెక్టు,పలాసలో కిడ్నీ రిసెర్చ్,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేసామన్నారు.గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం,బుట్టాయిగూడెం,దోర్నాల వద్ద మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.పాడేరు,పార్వతీపురం,నర్సీపట్నం,గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పిల్లల హార్ట్ ఆస్పత్రిని తిరుపతిలో,మానసిక ఆరోగ్యకేంద్రాన్ని కడపలో,,కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని పలాసలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం జగన్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను తద్వారా ఆర్థికంగా పరిపుష్టమైన రాష్ట్రాన్ని రూపొందించాలనుకుంటున్నారన్నారు.దేశంలోనే ఎక్కడలేని రీతిలో సామాన్యులకు సైతం ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగనదన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ,వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముష్వా తిరుమల కృష్ణబాబు,డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్చువల్‌గా నెల్లూరు,విశాఖల నుంచి మం త్రులు గుడివాడ అమర్నాథ్, కాకాని గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:18/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 863577
2nd Prize Rs.7000/- 86875
3rd Prize Rs.3500/-
03990 05897 11006 22105 25677
42840 45659 46276 94705 97756
4th Prize Rs.200/-
0101 1218 1705 4952 7299 7570 7593
8436 9051 9282
5th Prize Rs.100/-
0334 0585 0731 2170 3145 3809 4013
4446 5518 5754
6th Prize Rs.50/-
0242 1518 3097 4539 5577 7050 8985
0406 1688 3326 4551 5778 7117 9031
0644 1754 3592 4562 5819 7192 9126
0673 1772 3606 4721 6103 7503 9217
0766 1996 3699 4782 6126 7728 9469
0860 2010 3845 4818 6189 7814 9586
1242 2032 3958 4833 6210 7840 9608
1257 2039 3980 4936 6381 7860 9634
1267 2148 4002 4940 6710 7975 9689
1347 2151 4084 5044 6819 8092 9722
1390 2207 4133 5054 6846 8115
1400 2374 4326 5102 6855 8264
1476 2578 4367 5179 6872 8374
1477 2690 4477 5258 6894 8521
1504 2799 4537 5540 7020 8601

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 723625
2nd Prize Rs.7000/- 51058
3rd Prize Rs.3500/-
03111 13751 14116 20185 25962
30281 49616 52205 83261 97505
4th Prize Rs.200/-
0712 1227 1450 3620 4078 4638 5388
5609 5627 9960
5th Prize Rs.100/-
1266 2970 3464 3605 4270 5010 7076
8559 9233 9453
6th Prize Rs.50/-
0067 1436 3669 4975 6711 8258 9143
0134 1702 3712 5619 6862 8372 9225
0202 2165 3808 5834 6872 8497 9429
0251 2349 3929 5898 7051 8512 9441
0566 2656 3987 6035 7104 8562 9467
0671 2707 3998 6122 7158 8640 9472
0689 2942 4104 6187 7499 8641 9597
0720 3096 4130 6220 7535 8644 9746
0760 3239 4230 6223 7561 8796 9976
0829 3272 4272 6241 7594 8804 9977
1152 3302 4357 6345 7596 8838
1159 3329 4378 6394 7941 8869
1236 3455 4696 6466 7998 8894
1302 3482 4789 6585 8177 9023
1341 3524 4843 6695 8229 9069

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:18/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 136214
2nd Prize Rs.7000/- 26290
3rd Prize Rs.3500/-
40205 43797 55112 63994 66736
69252 75568 81277 88748 96579
4th Prize Rs.200/-
0474 1164 2792 3887 4400 4787 4914
6147 6521 9349
5th Prize Rs.100/-
1489 1490 2007 2381 3630 4879 7452
7592 8195 9706
6th Prize Rs.50/-
0049 1622 2583 3974 5386 6813 8797
0192 1738 2609 4090 5493 7349 8805
0264 1809 2872 4104 5587 7376 8862
0569 1887 3052 4134 5608 7482 9260
0868 1922 3070 4229 5655 7518 9311
1090 1928 3083 4356 5805 7540 9488
1129 1943 3162 4495 5819 7649 9591
1132 2070 3177 4587 6075 7803 9653
1196 2238 3226 4683 6220 7976 9835
1199 2337 3249 4694 6318 7994 9852
1280 2391 3425 4718 6327 8138
1496 2423 3554 4888 6680 8269
1548 2432 3642 4997 6689 8365
1593 2457 3854 5134 6700 8403
1603 2575 3918 5164 6800 8773

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 247441
2nd Prize Rs.7000/- 42333
3rd Prize Rs.3500/-
02937 14815 14924 20916 33017
44211 50247 60451 85344 90747
4th Prize Rs.200/-
1605 2574 4063 4552 5255 5799 6408
8423 9543 9680
5th Prize Rs.100/-
0828 4480 4976 5496 6477 6831 7737
8119 8264 9327
6th Prize Rs.50/-
0042 1540 3231 5467 6784 7706 8637
0098 1545 3304 5500 6829 7741 8801
0131 1554 3391 5577 6877 7775 8864
0250 1625 3420 5986 6895 7806 8992
0276 1643 3424 6162 6903 7859 9064
0417 1894 3460 6228 6928 7889 9334
0564 2002 3630 6241 6939 8095 9346
0713 2109 3731 6342 7089 8117 9480
0810 2288 3937 6427 7182 8120 9559
0854 2436 4260 6488 7256 8131 9733
1136 2907 4460 6535 7302 8255
1161 2932 4583 6543 7513 8366
1266 3083 4956 6550 7523 8463
1397 3137 5429 6593 7538 8477
1528 3183 5454 6715 7676 8485

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:18/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 316118
2nd Prize Rs.7000/- 14030
3rd Prize Rs.3500/-
08210 15726 23001 25337 32914
37126 52170 60575 90989 90997
4th Prize Rs.200/-
2069 2395 2584 5007 5107 5206 5494
6642 8475 9865
5th Prize Rs.100/-
1419 4588 5871 6009 6544 7819 8070
8241 8905 9973
6th Prize Rs.50/-
0172 2063 3602 4647 6267 7680 8784
0295 2175 3631 4750 6329 7760 8798
0437 2203 3755 5235 6359 7815 9044
0472 2366 3988 5458 6409 7942 9133
0494 2694 4041 5551 6451 7981 9374
0649 2730 4076 5658 6620 8128 9488
0701 2859 4156 5772 6641 8148 9607
0793 3006 4230 5866 6708 8171 9642
0980 3037 4299 5915 6749 8176 9813
1007 3066 4342 5996 7164 8181 9832
1442 3201 4400 6038 7243 8194
1627 3245 4448 6067 7315 8390
1819 3300 4504 6139 7376 8465
1869 3437 4523 6162 7497 8764
1884 3595 4578 6173 7586 8767

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 952312
2nd Prize Rs.7000/- 61294
3rd Prize Rs.3500/-
03280 08095 19566 20083 45246
51078 58883 83553 86774 88340
4th Prize Rs.200/-
0458 1916 3186 6085 6615 6904 7260
7420 7616 8563
5th Prize Rs.100/-
1906 2830 4088 5208 5607 5980 6589
7518 7772 9119
6th Prize Rs.50/-
0014 1252 2448 3871 5317 6945 8911
0025 1321 2505 4098 5332 7107 9108
0040 1331 2530 4106 5678 7135 9228
0058 1533 2597 4155 5688 7198 9315
0103 1588 2633 4222 5929 7267 9470
0106 1730 2738 4289 5977 7402 9585
0141 1868 2899 4469 6139 7527 9683
0168 1884 2970 4538 6163 7671 9822
0236 1988 3065 4629 6195 7907 9839
0844 2090 3449 4833 6198 8102 9890
0898 2112 3549 4879 6676 8211
0927 2199 3562 4947 6763 8529
1045 2204 3690 4964 6769 8668
1088 2346 3781 5080 6869 8779
1211 2404 3789 5223 6898 8792

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:18/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 482349
2nd Prize Rs.7000/- 02802
3rd Prize Rs.3500/-
02012 03465 11270 16201 24631
35393 65304 75681 76608 85255
4th Prize Rs.200/-
0585 2381 5268 5359 5882 7772 8431
8706 9825 9913
5th Prize Rs.100/-
1272 1334 1625 2387 3446 3853 5504
6753 9351 9616
6th Prize Rs.50/-
0014 1641 3622 4992 6083 7153 8841
0042 1788 3689 5033 6491 7242 8872
0092 1996 3714 5238 6500 7280 9051
0203 2041 3906 5432 6620 7368 9068
0283 2307 3998 5500 6652 7508 9237
0323 2764 4035 5512 6686 7579 9270
0558 2803 4079 5596 6747 7729 9425
0696 2862 4097 5598 6837 7827 9764
0839 2940 4145 5712 6855 8103 9945
0906 3002 4224 5723 6934 8110 9989
0963 3065 4558 5730 6986 8428
1068 3124 4611 5785 7041 8432
1078 3314 4801 5788 7062 8690
1230 3460 4872 5796 7071 8701
1322 3468 4920 6075 7123 8801

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 396349
2nd Prize Rs.7000/- 03603
3rd Prize Rs.3500/-
08797 17818 24559 25027 41852
42094 53470 71836 78341 89938
4th Prize Rs.200/-
0325 0977 0998 3164 4190 4963 7835
8453 8759 9580
5th Prize Rs.100/-
0877 1994 3717 4436 6238 7203 7217
7421 8439 8505
6th Prize Rs.50/-
0101 2180 3914 5123 6242 8177 9578
0223 2339 3937 5175 6289 8231 9624
0244 2465 4033 5454 6398 8289 9653
0247 2476 4416 5555 6423 8342 9698
0464 2924 4461 5675 6450 8411 9718
0721 2957 4520 5683 6459 8494 9721
0810 3003 4573 5707 6484 8623 9755
0828 3136 4628 5717 6763 8657 9934
0860 3375 4688 5927 6872 8683 9963
0945 3596 4727 5980 6968 8702 9974
1365 3636 4826 6132 7127 8707
1470 3652 4869 6153 7214 8853
1627 3669 4958 6163 7560 9125
1965 3761 4966 6173 7587 9147
2032 3815 4976 6207 8110 9435

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:18/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 328253
2nd Prize Rs.7000/- 24114
3rd Prize Rs.3500/-
00716 07522 32471 36545 48944
49121 63235 77833 78036 83379
4th Prize Rs.200/-
0561 0994 1017 2264 2292 3554 5019
5443 5728 9438
5th Prize Rs.100/-
0085 0755 2597 2894 2920 5101 5953
6686 8821 9970
6th Prize Rs.50/-
0194 1450 2923 4222 6418 7548 8895
0205 1860 3111 4334 6476 7839 9037
0334 2014 3157 4667 6514 7912 9107
0411 2033 3368 4770 6541 8003 9125
0433 2087 3424 4837 6871 8007 9216
0477 2255 3427 5099 6885 8251 9658
0516 2270 3520 5535 6894 8255 9708
0532 2353 3605 5685 6988 8368 9748
0619 2361 3793 5797 7038 8455 9828
0703 2393 3848 5820 7044 8545 9939
0848 2595 3862 5894 7065 8578
0993 2606 3930 5919 7239 8787
1012 2650 4071 5975 7268 8820
1198 2777 4195 6299 7326 8841
1327 2877 4206 6399 7481 8878

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 536387
2nd Prize Rs.7000/- 42813
3rd Prize Rs.3500/-
02350 18572 20361 34790 44257
57310 67957 71362 71707 96647
4th Prize Rs.200/-
0117 2675 3102 4527 4615 5182 6559
6586 6924 7317
5th Prize Rs.100/-
0817 1791 2235 2310 2744 3094 6427
7907 8288 9115
6th Prize Rs.50/-
0026 1764 2991 4827 6332 7432 8983
0234 1952 3128 5054 6357 7504 8998
0297 2054 3203 5066 6364 7564 9040
0420 2133 3234 5086 6379 7600 9159
0519 2193 3299 5091 6428 7911 9398
0566 2335 3427 5238 6579 8039 9434
0660 2391 3483 5283 6587 8104 9438
0747 2392 3554 5314 6640 8203 9453
0857 2394 3809 5398 6728 8220 9454
0876 2397 3956 5418 6751 8417 9768
1094 2612 4204 5420 6811 8424
1242 2626 4362 5538 6895 8757
1260 2645 4445 5632 7014 8768
1517 2745 4583 5917 7142 8849
1673 2975 4624 6176 7425 8934

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:18/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 831745
2nd Prize Rs.7000/- 86594
3rd Prize Rs.3500/-
18273 29948 31617 42345 42743
53427 64116 64815 75772 97344
4th Prize Rs.200/-
0830 1442 2116 2574 3851 4081 7216
7934 9073 9972
5th Prize Rs.100/-
1294 2457 3334 4397 4487 5813 7989
8452 8598 9883
6th Prize Rs.50/-
0030 1346 2750 4820 6742 7938 9129
0130 1382 2756 4903 6822 8031 9141
0174 1445 2947 5122 6838 8043 9241
0277 1506 3124 5219 7091 8227 9461
0322 1548 3653 5284 7114 8301 9500
0344 1595 3654 5653 7234 8443 9516
0436 1824 3671 5815 7291 8467 9653
0451 1937 3724 5873 7420 8494 9768
0481 2058 3750 6145 7532 8498 9828
0574 2134 3986 6153 7550 8516 9992
0992 2190 4179 6291 7602 8522
1012 2332 4231 6306 7623 8684
1056 2340 4415 6537 7714 8797
1092 2531 4524 6632 7735 8931
1261 2534 4579 6646 7783 8954

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 685127
2nd Prize Rs.7000/- 63150
3rd Prize Rs.3500/-
17155 17742 28154 39606 41701
52588 63810 74618 85653 96431
4th Prize Rs.200/-
0390 0933 2324 2342 4670 5498 5951
6938 7548 8971
5th Prize Rs.100/-
3316 3963 5883 5934 6440 6751 7818
9367 9501 9859
6th Prize Rs.50/-
0104 1621 3309 5105 6296 7687 9036
0209 1625 3311 5123 6363 7791 9037
0275 1749 3366 5167 6423 7839 9058
0281 1763 3626 5205 6818 7986 9209
0348 1788 3992 5216 6840 8041 9230
0366 1826 4148 5228 6902 8060 9658
0452 2036 4172 5378 6997 8093 9673
0476 2129 4202 5395 7112 8135 9786
0559 2169 4425 5466 7126 8474 9819
0631 2406 4431 5642 7242 8561 9820
1041 2444 4878 5872 7314 8628
1095 2456 4903 5981 7359 8719
1303 2700 4905 6109 7440 8758
1382 2886 4981 6272 7645 8831
1596 3027 5010 6283 7668 8948


సోమవారం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

## స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** శీతాకాల విడది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో... సోమవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... రాష్ట్రగవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా ఇతర అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు.

# 79 మంది ఎంపీల సస్పెన్షన్

>> కారణంతో గత వారంలో 13 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. వీరితోపాటు ప్రివిలేజ్ కమిటీ వద్ద నివేదిక పెండింగ్‌లో ఉన్నందున మరో ముగ్గురు ఎంపిలు సస్పెన్షన్‌లో ఉన్నారు. మొత్తంగా 46 మంది ఎంపిలపై ఈ సమావేశాల్లో వేటు పడగా, వీరిలో 43 మంది భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్‌చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఎంపిలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి, ఆ పార్టీ ఎంపి గౌరవ్ గొగొయ్, డిఎంకె ఎంపిలు ఎ. రాజా, టిఆర్ బాలు, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు సౌగత్‌రాయ్, కల్యాణ్‌బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. తర్వాత స్పీకర్ ఓంబిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా, లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. గత గురువారం వారిపై వేటు వేశారు. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండన చేసినట్టయింది. మరోవైపు, రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమలులో ఉంది.

**లోక్‌సభ రేపటికి వాయిదా..**

'భద్రతా వైఫల్యం'పై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై కేంద్రం సభలో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ కార్యకలాలు స్తంభించాయి.

**రాజ్యసభ నుంచి 46 మంది ఎంపిల సస్పెన్షన్**

ఇదిలా ఉండగా రాజ్యసభలో నుంచి 46 మంది ఎంపిలను ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. శీతాకాల సమావేశాల వరకు ఈ సస్పెన్షన్ విధించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో స్తంభించిపోతున్నాయి. ఈ క్రమంలో పలుసార్లు ఇవాళ సభను ఛైర్మన్ వాయిదా వేశారు. సభ్యులను సర్దిచెప్పినా వినకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేశారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగుతుంది. సోమవారం ఏడవ రోజున ఈ ఆందో ళనలో భాగంగా రాష్ట్రవ్యాప_ంగా అంగన్ వాడీ కార్యకర్తలు సీడీపీవో, మండల రెవెన్యూ, పరిషత్ కేంద్రాలు ఆందోళనలు చేస్తున్నారు.వారితో పాటుగా అంగన్‌వాడీ హెల్పర్లు ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.ప్రభుత్వం స్పందించే వరకు తాము ఆందోళన కొనసాగుతుందన్నారు.వేతనాల పెంపు, గ్రాట్యుటీ,ఫింఛను అమలు తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.తమకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు.గతంలో తెలంగాణా రాష్ట్రంకంటే రూ.వెయ్యి ఎక్కువగా జీతం ఇస్తామన్నారని,ఇప్పుడు ఆ మాట ఊసేత్తడంలేదన్నారు. సీఎం జగన్ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీనే మేము నేరవేర్చమని అడుగుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు అంటున్నారు.

# తెగిపోయిన రక్షణ 'వల'యం!

>> సారి రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని టెండర్లు పిలవడమే తరువాయని చెబుతున్నారే తప్ప అమలులోకి తీసుకురావడం లేదు. కాలయాపన జరుగుతుండటంతో నానాటికి ఉప్పాడ తీరం కనుమరుగైపోతున్నది. 2004 ముందే టిడిపి ప్రభుత్వం హయాంలో ఉప్పాత తీర రక్షణకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ రాజశేఖరరెడ్డి పర్యటన ఉప్పాడ మీదుగా సాగడంతో సముద్ర కోత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం ఉప్పాడ తీర రక్షణకు చర్యలు చేపట్టారు. ఉప్పాడ తీరానికి రక్షణగా సుమారు రూ.12కోట్లతో జియోట్యూబ్ రక్షణ గోడ నిర్మాణానికి అప్పటి సంపర ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లెబ్బాయిరెడ్డి, కాకినాడ ఎంపి కేంద్ర రవాణాశాఖ సహాయమంత్రి మల్లిపూడడి మంగపతి పళ్ళంరాజులు శంకుస్థాపన చేశారు. నిర్మించిన ఈ రక్షణ గోడతో తీరాన్ని కొంతవరకు రక్షణ కలిగించింది. క్రమేపి ఉధృత కెరటాలతో నిర్మించిన రక్షణ గోడ నైలాన్ తాడులు తెగిపోవడంతో గోడ చెల్లాచెదురై పోయింది.ప్రస్తుతం గోడ ఆనవాళ్లు మాత్రమే మిగిలి నేతల హామీలా వెక్కిరిస్తోంది. రాజశేఖరరెడ్డి తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వర్మ మత్స్యకార గ్రామాల రక్షణకి చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. పలుమార్లు అధికారులను తీసుకువచ్చి తీరప్రాంత రక్షణకు తగిన చర్యలు తీసుకోవడానికి అంచనాలు రూపొందించడం కూడా జరిగిందని ఆయన మాటల్లోనే వివరించారు. ఆయన అధికారంలో ఉండగా ఆ హామీ అటకెక్కింది. మత్స్యకారుల రక్షణ మాత్రం కెరటాల మాటున నీటిమూటలాగే మిగిలిపోయింది. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పలుమార్లు రక్షణ గోడకు చర్యలు తీసుకుంటామని సముద్రం సాక్షిగా హామీలను గుప్పించారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు గడిచినా ఆ హామీ నేటికి కార్యరూపం దాల్చక పోవడంతో పాటు ఆ అవకాశమే లేదు. రెండు ప్రధాన పార్టీల ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మత స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్య అయిన సముద్రం కోత నుండి గ్రామాలను రక్షించడం కడలి కెరటం లాగే వచ్చి వెళ్లి పోతుందంటున్నారు.

# భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

>>ముంబాయి, నాగ్‌పూర్, జార్ఖండ్‌లోని ఇంకొన్ని ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. మొత్తం 19 చోట్ల ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. బళ్లారిలో ఐసిస్ తరపున కీలకంగా పనిచే స్తున్న మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో కలిసి ఎన్ఐఎ అధికారులు దాడులు చేశారు. దాడుల సందర్భంగా సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్, పదునైన కత్తులు, ఐఇడి బాంబులు, ఇంకొంత ఆయుధ సామాగ్రిని, భారత మిలటరీ యూనీఫాంలు పెద్ద ఎత్తున ఎన్ఐఎ అధికారులు జప్తుచేశారు. బళ్లారిలో జప్తు చేసిన మందుగుండు సామాగ్రితో వందల సంఖ్యలో బాంబులు తయారు చేయవచ్చని ఎన్ఐఎ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ మందుగుండు సామాగ్రిని ఎఫ్ఎస్ఎల్‌కు తరలించారు. ఉగ్రవాదులు తమ మధ్య సమాచార మార్పిడికి ఐఎం యాప్‌లను తొలిసారిగా వాడారని తేలింది, కుట్ర అమలు విషయాన్ని దీనిద్వారానే వారు మార్పిడి చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా పలుచోట్ల 1993 ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు పాల్పడాలని ఐసిఎస్ ఉగ్రవాదులు, పిఎఫ్ఐ ఉగ్రవాదులు కలిసి వ్యూహాలు రచించినట్లు ఎన్ఐఎ తేల్చింది. కాగా మహారాష్ట్రలో అంతకు ముందు వారం రోజుల క్రితం మహారాష్ట్రలో నిర్వహించిన దాడుల్లో 15 మంది ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేయగా వీరిని విచారించిన తరువాత వెలుగు చూసిన సమా చారం ఆధారంగా తాజా దాడులు నిర్వహించారు. పట్టుబడ్డ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.

# వరుస భేటీలు

>> అంశాన్ని ఆయన వారికి వివరించినట్లు చెబుతున్నారు.మరో నలుగురు ఎంఎల్ఏలతో మంగళవారం సిఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడే అవకాశం ఉందంటున్నారు.సిఎం జగన్ పలువురు సిట్టింగ్ ఎంఎల్ఏలను పక్కన పెడతారనే ఊహాగానాలు వస్తున్న దశలో ఆయన వరుసగా శాసన సభ్యులను పిలిపించుకుని మాట్లాడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.07, పూర్వాభాద్ర
రా.12.02, వ.ఉ.7.24-8.55,
దు.ఉ.8.44-9.28, 2) రా.10.47-11.38
శుభసమయం ఉ.5.30-6.15,మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత స్థానంలోని వారికి సలహాదారునిగా రాణించే సూచనలు.వాహన యోగ సూచన.

**వృషభం :** అవాంతరాలను అధిగమించి కార్యవిజయాలను సాధిస్తారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం :** మొండిబాకీలను రాబట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణా అంశాలు కలిసి వస్తాయి. అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి.

**సింహం :** కోపాన్ని ఆవేశాన్ని మీ అదుపులో ఉంచుకొనగలిగితే మంచి ఫలితాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలలో నింపాదిగా వ్యవహరిస్తారు. ఋణాలు చాలావరకు తీరుస్తారు.

**తుల :** ఎగుమతి, దిగుమతి వ్యాపారులకు అనుకూలం. ఉద్యోగ అవకాశాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం :** సన్నిహితులలో ఒకరికి మీరు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఒకే చట్రంలో జీవితం మూస పోసిన విధంగా సాగుతోందని భావిస్తారు.

**మకరం :** ఆదాయ పరిధిని విస్తృత పరచుకోవడానికి క్రొంగొత్త మార్గాలు లభిస్తాయి.

**కుంభం :** అనాలోచిత నిర్ణయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**మీనం :** ప్రజాసంబంధాలను మరింతగా విస్తృతపరచుకోవడానికి గాను ఆరాటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కెం. హైదరాబాద్

# 23నుండి పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు

**టోకెన్, టిక్కెట్ ఉన్న భక్తులకే ఆలయంలోనికి ప్రవేశం**

**ఎలాంటి సిఫార్సులేఖలు అంగీకరించం**

**పదిరోజుల దర్శనంలో ఒకే ఫలితం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు మరో ఎనిమిదిరోజులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే భక్తులు పుణ్యప్రదంగా, అదృష్టంగా భావిస్తారు. ఈనెల 23వతేదీ శనివారం వేకువజామున నుండి జనవరి 1వతేదీ సోమవారం అర్ధరాత్రి వరకు ఆలయంలోపల వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతామన్నారు. పదిరోజుల పాటు ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలకు, సామాన్యభక్తులకు కల్పించనున్న దర్శనాలు, సౌకర్యాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఎఒ శేషశైలేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారాలను తెరచి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. జనవరి 1వతేదీ అర్ధరాత్రి 12గంటలకు ఈ వైకుంఠద్వారాలను మూసివేస్తా మన్నారు. పదిరోజుల దర్శనాలకు తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**స్వయంగా వస్తేనే విఐపిలకు బ్రేక్‌దర్శనాలు:** వైకుంఠద్వార దర్శనాలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే వారితోబాటు పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తామని ఇఒ ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి సిఫార్సు లేఖలు అంగీకరించబోమన్నారు. గతంలోలాగే ఈ ఏడాది కూడా విఐపిలకు దర్శనాలు ఉంటా యన్నారు. పదిరోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలని విజ్ఞప్తి చేశారు. దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు 24గంటల ముందు మాత్రమే తిరుమలకు రావాలని, అప్పుడే ఆలయంలోనికి అనుమతిస్తామన్నారు. టోకెన్లు లేని భక్తులు తిరు మలకు రావచ్చని,అయితే దర్శనం కల్పించ లేమ న్నారు.తలనీలాలు సమర్పించి ఇతర సంద ర్శ నీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. టైమ్ స్లాట్ టోకెన్లుపొందిన భక్తులు దర్శన సమయానికిమాత్రమే ఆలయంలోనికి రావాలని కోరారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టోకెన్లుజారీ:** తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి టోకెన్లను తిరుపతిలోని 9 కేంద్రాల్లో 90 కౌంటర్లద్వారా టోకెన్లు పూర్తయ్యేవరకు 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామన్నారు.

టోకెన్లు కలిగిన భక్తులకు తిరు మలలో గదులు కేటాయించడం జరుగుతుంద న్నారు.తిరుమలలో గదులు పరిమితంగా ఉండ టంతో తిరుపతిలోనూ బసచేయాలని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి 23వతేదీ ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారని, 24వతేదీ ద్వాదశిన ఉదయం చక్రత్తాళ్వార్‌కు పుష్కరిణిలో చక్రస్నానం మహోత్సవం జరుగుతుందని తెలిపారు. పదిరోజుల్లో ఏరోజు స్వామి వారిని దర్శించుకున్నా ఒకే ఫలితం లభిస్తుందని చెప్పారు.

# తిరుమల సమాచారం



## గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సాదరస్వాగతం: నేడు వెంకన్న దర్శనం

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడి రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేయనున్న గవర్నర్ మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. గవర్నర్ పర్యటనతో టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా తిరుపతిలో జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో గవర్నర్ పాల్గొని యాత్ర రథాలను ప్రారంభించారు.

## వెంకన్న ఆశీస్సులకోసం ధనుర్మాసంలో పాదయాత్ర

**కాలినడకన అన్నమయ్యమార్గంలో తిరుమలకు ఆకేపాటి**



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై వేలకీర్తనలు రచించి ఆలపించిన పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడచిన కాలిబాటలో ప్రతి ఏడాది నడచుకుని వచ్చి దేవదేవుడుని దర్శించుకోవడం ఆనవాయితీ అని ఉమ్మడి కడపజిల్లా జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. ధనుర్మాసంలో పవిత్రంగా కాలిబాట మార్గంలో వేలాదిమంది స్థానికులతో కలసి నడచిరావడం స్వామివారి అనుగ్రహమేనని విశ్వాసం వెలిబుచ్చారు. మూడు రోజులు కాలినడకన వచ్చి సోమవారం సాయంత్రం తిరుమల పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం వద్దకు చేరుకున్నారు.ఇక్కడ ఆయనకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. సుమారు 3వేలమంది భక్తులతో కలసి నడచి వచ్చిన ఆకేపాటిని పలకరించి స్వామివారి దర్శనం వివరాలు తెలుసుకున్నారు.

వీరంతా సాధారణ దర్శనంలో క్యూలైన్లో వెళ్ళి ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# పరిశ్రమలకు నిలయం, పోరాటాల గడ్డ

**ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు**


శ్రీకాళహస్తిజిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న నాగసుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమని, అలాగే ఆది నుంచి పోరాటాల గడ్డ అని ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు పేర్కొన్నారు. ఇక్కడి మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఏఐటియుసి జిల్లా మహాసభలు జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి నియోజకవర్గ పాలనలో అరాచకాలు పెచ్చుపెరిగాయని,కార్మికులకు న్యాయం జరగటం లేదని కార్మిక పోరాటాలను ఉధృతం చేయటానికి సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.మహాసభల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శిమురళి, ఉమ్మడి చిత్తూరుజిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి మాట్లాడారు.104 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియూసి తిరుపతి జిల్లా మహాసభలు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమన్నారు. ఉద్యమాలకు అడ్డాగా ఉందన్నారు.ఇలాంటి చోట సంఘ నిర్మాణం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ విస్తరణకు కొత్త సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను గురించి వక్తలు వివరించారు. కార్మిక వర్గాలపై పాలకులు వివక్షత చూపతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలకుల నియంతృత్వ పోకడలతో సమ్మె హక్కును కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారానికి పాలకులు స్పందించనపుడు శాంతియుతంగా సమ్మెలు, ఆందోళనలు చేయటం జరుగుతుందని దానిని కూడా కాలరాయటం దారుణమన్నారు. ఇలాంటి తరుణంలో అసం ఘటిత కార్మికులు ఏకత్రాటిపైకి వచ్చి పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలన్నారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రంగా ఉందని ఇక్కడ ఏఐటియూసిని తిరుగులేని శక్తిగా కార్మికులకుఅండగా నిలిచేందుకు ప్రతి కార్మికుడు సహకరించాలని సమావేశంలో వక్తలు పిలుపు నిచ్చారు.నేడు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు చోటు చేసుకున్నాయని వీటికి సంబంధించి ప్రతి కార్మికునికి అర్థమయ్యేలా చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేడు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్య క్షంగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే అంగన్‌వాడిలకు అండగా ఏఐటియూసి ఉద్యమంలోకి దిగుతుందని సభల్లో ప్రకటించారు.ఈ సభా కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, జిల్లా ఆఫీసు బేరర్స్ ఉలిపి శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్, శివకుమార్, ఎన్‌డి రవి, వైయస్ మణి, శివ, కే.వై.రాజా, చల పతి, చంద్రబాబు, చాముండేశ్వరి,ఉదయ్, చంద్రయ్య, నాగేంద్ర, జాన్, కత్తిరవి,శశికుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యనుగొంతు కోసి హత్య చేసిన భర్త

**కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు**


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** భార్యపై అనుమానంతో భర్త భార్యను గొంతు గోసి హత్య చేసిన సంఘటన సోమవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరులోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలోగల పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో సంతోషమ్మ(30) ఆమంచి బాబు అనే ఇరువురు దంపతులు కాలనీలో నివసిస్తున్నారని, ఏమైందో గాని సోమవారం ఉదయం 9గంటల సమయంలో భర్త ఆమంచి బాబు భార్య సంతోషమ్మను గొంతు కోసి హత్య చేసి బాత్రూమ్‌లో పడవేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలియగానే సింగరాయకొండ సీఐ రంగనాథ్,ఎస్సై ఖాదర్‌బాషా పోలీసు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించిన ఇంధన శాఖ అధికారులకు సీఎం జగన్ అభినందన

**వరుసగా ఏపికి రెండోసారి జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023 అవార్డు**


జాతీయ స్థాయిలో సాధించిన ఇంధన సామర్థ్య అవార్డుతో సీఎం జగన్‌ను కలిసిన అధికారులు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఇంధనశాఖ అద్భుతాలను సాధిస్తున్న ఆ శాఖ అధికార యంత్రాన్ని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు. ఏపీకి అత్యుత్తమ ఇంధన సామర్థ్య అవార్డు లభించింది.ఇటీవల ఢిల్లీ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేతుల మీదుగా ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ ఈ అవార్డును అందుకున్నారు.ఆయనతో ఏపీఎస్ఈసీఎం చీఫ్ ఎగ్జ్యూక్యూటివ్ ఆఫీసర్ బిఏవీపీ కుమార్‌రెడ్డి అవార్డు ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం విజయానంద్ ఈ అవార్డును సీఎం జగన్ కలిసి చూపించారు. ప్రతిష్టాత్మక జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023ని మన రాష్ట్రానికి వరుసగా రెండవ పరా య్యయం లభించినట్లు వివరించారు.వారిని సీఎం జగన్ ప్రశంసిస్తూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇటువంటి మరిన్ని విజయాలను ఇంధన శాఖ సాధించాలని సీఎం జగన్ అన్నారు.ఇంధన నియంత్రణ,పొదుపు అత్యంత అవశ్యకంశాలు అన్నారు.ఏపీలో ఇంధన ఉత్పాదక సామర్థ్యంలో ఇన్నోవెటీవ్ ఆలోచన లను అమలు చేయాలన్నారు.

డిస్కం అధికారుల నడుమ సమన్వయత ఉంటే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఇంధన శాఖ అధికారులు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు,ఏపీ ట్రాన్స్‌కో జెఎండీ(విజిలెన్స్, సెక్యూరిటీ) తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# మృత్యుంజయునికి అభిషేకాలు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఒక ఉత్సవం నిర్వహించడం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చక ర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణ లతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


# టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

**లారీతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**పోలీసుల అదుపులో 16 మంది తమిళనాడు వాసులు**

**సత్యవేడు, డిశంబరు 18, ప్రభాతవార్త: తిరుపతి** జిల్లా సత్యవేడు మండలంలోని ఇందిరానగర్ వద్ద ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకున్న ఒప్రయివేట్ ఎర్రచందనం గోడౌన్ నుండి ఎర్రచందనం దుంగలను చోరీకి పాల్పడి, లారీలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుండగులుపై సోమవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సినీఫక్కీలో లారీని వెంబడించి లారీతో సహా నాలుగు టన్నులకు పైగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచదనం అక్రమ రవాణాకు పాల్పడిన 16 మంది తమిళనాడు ప్రాంతానికి చెందిన ఎర్రచందనం అక్రమరవాణా దొంగల ముఠా సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం. ముందస్తు సమాఛారంతో వారం రోజులుగా ఇక్కడే పాగా వేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు, సోమవారం వేకువజామున ఎర్రచందనం గోడౌన్ కాపలాదారులను కట్టివేసి ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడిన దుండగులపై చాకచక్యంగా దాడులు నిర్వహించడం జరిగింది. దాదాపు 30మంది టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రసాద రావు ఈ దాడుల్లో పాల్గొనగా, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈకేసును స్థానిక పోలీసులకు అప్పగించారు.


సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి


సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన కృష్ణాజిల్లా పెదన నేతలు

## సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన నేతలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెదన నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ కీలకనేతలు సోమవారం సీఎం జగన్ సమక్షంలో అధికార వైఎస్సార్సీలో చేరారు.తన మజిలీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. పెడనకు చెందిన యడ్లపల్లి రామ్‌సుధీర్‌తో పాటుగా లోకేష్,పొలగాని లక్ష్మీనారాయణ,మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్‌లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం యడ్లపల్లి రామ్‌సుధీర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల మనోభావాలతో సంబంధం లేకుండా టీడీపీలో జనసేన దాదాపు కలిపేసిన పవన్ కళ్యాణ్ తమను నమ్మించి మోసగించాడన్నారు. బీసీ. ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే పవన్,టీడీపీ నేత చంద్రబాబుతో కలిసి వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తాము రాజకీయాల్లో ఉన్నంత కాలం సీఎం జగన్ వెంటే నడుస్తామన్నారు. ఇప్పటి వరకు పవన్‌తో కలిసి నడిసి తప్పు చేసామన్నారు.రాజకీయాలకతీతంగా అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు,మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ విధానాలు నచ్చకనే ఇప్పటివరకు ఆయనను వెన్నంటి ఉన్నవారంతా జనసేన నుంచి బయటకు వస్తున్నారన్నారు.పార్టీలోకి నూతనంగా వచ్చిన వారందరికి ఆయన స్వాగతం పలికారు.

## విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా బిసిని నిలబెడితే స్వాగతిస్తా: కేశినేనినాని



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటుకు బిసిని తెలుగుదేశం అభ్యర్థిగా నిలిపితే స్వాగతిస్తానని ఎంపీ కేశినేని నాని స్పష్టం చేసారు.కాల్‌మనీ రాకెట్లుగాళ్ళను, భూకబ్జాదారులను బీసీ అభ్యర్థుల పేరిట నిలబడితే పరిస్థితులు మరో విధంగా ఉంటాయన్నారు. పార్టీల మధ్య పొత్తులపై విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పొత్తులు కొత్తకాదన్నారు. బిజెపి కూడా అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. భావ సారూప్యత ఉన్న పార్టీలు కలవడం ద్వారా ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. ప్రాంతం, రాష్ట్రం,దేశం మంచి కోరుకునే వారు కలుస్తారన్నారు. కొన్ని సార్లు పొత్తులపై కొంతమంది విమర్శలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ జనసేన కలిసి పని చేస్తాయని కేశినేని నాని స్పష్టం చేశారు. బీసీ లంటే నీతి, నిజాయతీతో పని చేసేవారు. మా గోగుల రమణ ఐదేళ్ల డిప్యూటీ మేయర్‌గా నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్, గూండాగిరీలు ఉన్న వాళ్ల బీసీలు కాదు.నిరుపేదలు అయినా క్యారెక్టర్ ఉంటే కాళ్లకు దండం పెడతాం.ప్రజలను పీడించి, అక్రమంగా వేలకోట్ల రూపాయలుదోచుకున్న వారు బీసీలు కాదు. పార్టీకోసం పనిచేసే బీసీలు విజయవాడలో చాలా మంది ఉన్నారు.ఇటువంటి వారి గెలుపునకు నేనే పనిచేస్తా అని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. టీడీపీలో కొందరు భూకబ్జాదారులు, అవినీతి పరులన్నారని,వారిని పార్టీకి దూరంగా ఉంచడం మంచిదన్నారు.

## వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలతో ఉయ్యాల జంపాల

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపణ**

**పార్వతీపురం (మన్యం జిల్లా) డిసెంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపించారు. సోమవారం ఆమె పార్వతీపురంలోని స్థానిక అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను సందర్శించారు. టిడ్కో గృహాలను 2000 సంవత్సరంలో అందించాల్సి ఉండగా ఇప్పటికీ పూర్తి అవ్వకపోవడంపై ఆమె మండిపడ్డారు. టిడ్కో అధికారులు ఇళ్ళ నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆమెకు చెప్పారు.అయితే, ఇప్పటికి కరెంటు పనులు, ప్లంబింగ్ పనులు పూర్తవ్వలేదని, ఇవన్నీ పూర్తి కాకుండా ఎలా అందచేగలరని ఆమె ఈ సందర్భంగా అధి కారులపై మండిపడ్డారు. టిడ్కో గృహాల సందర్శన అనం తరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుని టిడ్కో గృహాలను నిర్మిస్తుంటే ఆ గృహాలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ నిర్మించి పేదలకు ఇస్తు న్నట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ ప్రభు త్వ హయాంలో ఎటు చూసినా అవినీతే కనిపి స్తోందని, ప్రజలెవరికీ న్యాయం చేసే పరిస్థితి లేదన్నారు.

రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలి పారు. పార్టీని బలోపేతం చేసే దిశగా తమ వంతు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**ఇ-వేలం ప్రకటన**

No.PSOCII/25/e-auction/2023-24, తేది: 16.12.2023

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన కరీంనగర్ & ఉప్పల్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్/టైర్లు/టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) కరీంనగర్ (KRMR): 20.12.2023, 2) ఉప్పల్ (HZ/UPL): 28.12.2023. ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్: https://tsrtc.telangana.gov.in (Tenders)ను చూడగలరు.

సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.8754-PP/CL/Advt/1/2023-24, తేది: 18.12.2023

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# మాటలతో ధరలు తగ్గవు!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేద న్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞా లేకుండా పెరిగిపోతున్నాయి. ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పదేపదే పాలకులు అధికారగణం చెప్తున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ముఖ్యంగా కేంద్ర పెద్దలు ఈ ధరల విషయంలో తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలు ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరొక పట్టణంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు, కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు.రైతువద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరుగుతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు.కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి గిట్టుబాటు ధర ఇప్పించి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతులు, వినియోగదారుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు, నిరసనలు చేశారు.కొన్నిచోట్ల దాడులకు కూడా పాల్పడింది నిజమే కావొచ్చు. కేసులు పెట్టి రైతులను వేధిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం,ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసించే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు,ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులుగా నేతల బంధుమిత్రులనో, తమ తోకలు,బాకాలుగా ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు.మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసంగా రూపాంతరం చెందాయి.ఇందులో ప్రజలతోతిరస్కరించబడినవారు,ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు,ప్రజాసేవ అంటే ఏమిటో తెలియవారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు.పాలకులు దయాదాక్షిణ్యాల మీదఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రంగానే కాదు అవి దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నారు. దీంతో రైతు నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఇక ఇటీవల కాలంలో రైతుల పేరుతోనే గ్రామాల్లో సరుకులు నిలవ చేసుకొని కృత్రిమ కొరతసృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్లోకి దించుతున్నారు. పప్పుదినుసులే కాదు మిర్చి లాంటి వాణిజ్యపంటల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి.నూనెల పరిస్థితిచెప్పాల్సిన పనిలేదు.యేడాది వ్యవధిలో కందిపప్పు ధర యాభైశాతం పైగా పెరిగితే, బియ్యం ఇరవైఐదుశాతం వరకుపెరిగింది. మొత్తం పది, పన్నెండు రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి.పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పట్టించుకునే తీరిక అధికారగణానికి లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తున్నది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్‌ధరలు వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావంచూపుతున్నాయి.పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది.అటు వినియోగదారులు,ఇటుఉత్పత్తిదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులోకానీ,ఇటు శాసనసభలో కానీ గత రెండేళ్లుగా ఎన్నిసార్లు చర్చజరిగింది? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్నచర్యలు ఏమిటంటే శూన్యమనే చెప్పొచ్చు.వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం.అలాగే కమిషన్‌ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేదికూడా నిజమే.అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాది రూపాయలు జీత భత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి?అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం,రాజకీయ జోక్యంకారణంగా ఈ పరిస్థితి దాపురిస్తుందన్నదనే విమర్శలను కొట్టివేయలేం.ఒక్క విష యం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడి పోతున్నారు.పరిమిత ఆదాయం లేని నల్లధనస్వాములను గూర్చిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని, ప్రజలు, నెలసరి పరిమిత ఆదాయం గల జీతగాళ్ల పరిస్థితి అయోమయంగా మారిపోతున్నది.

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్.కెనడీ

# ప్రజావాక్కు



## మార్పుకు కొలమానం

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లలో ఎక్కడోతప్ప 70శాతానికి మించిఓట్లు పోలవడం లేదు. చాలాచోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది. ఇది ప్రజాస్వామ్య దేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే. ఇక ఓటు వేసిన 70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగ ఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతంఎంత? 60శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంత మంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా? ఉన్న నాయకుల్లో బెటర్ ఆప్షన్‌గా ఎవరినో ఒకరిని ఎన్నుకోవడం తప్పనిసరి చేయాల్సిన పరిస్థితుల్లో నోటా ఆప్షన్ విధానం ప్రజలకు మంచి చెడు బేరీజు వేసుకునే శక్తిని కూడా కోల్పోయేలా చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఈ విషయం గురించి తప్పనిసరిగా ఆలోచించాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలురు రమణారావు, అక్కరాపల్లి, విజయనగరం జిల్లా

## నిరాశ మిగిల్చిన కాప్ సదస్సు

ఎప్పటిలాగే వాతావరణ సదస్సు మళ్లీ నిరాశనే మిగిల్చింది. ఒక్క శిలాజ ఇంధనాలు లాస్ డ్యామేజ్ ఫండ్ గురించి చర్చ జరిగిన అభివృద్ధిచెందిన దేశాలనుండి స్పష్టమైన హామీ రాబట్టడంలో కాప్ విఫలం అయింది. అంతేకాదు లాస్ డ్యామేజ్ ఫండ్‌కి నిధులు పొగెయ్యాలి అనుకున్న లక్ష్యంలో 0.2 శాతం మాత్రమే నెరవేరడం విచారకరం. లక్ష్యాలు గొప్పగా ఉన్నా ఆచరణలో మాత్రమ నెమ్మదిస్తోంది. ఐస్‌ల్యాండ్ దేశాలు ఈకాప్ డ్రాఫ్ట్‌ను మృతశాసనంతో పోల్చాయి అంటేనే పరిస్థితి అర్థమవుతుంది. పైపెచ్చు అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బొగ్గు వినియోగం తగ్గించాలని విచిత్ర వాదన చేస్తున్నాయి. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. మరి గ్లోబల్ ఏమిషన్‌లో 60 నుండి 70శాతం ఎమిషన్ అభివృద్ధి చెందిన దేశాల నుండి మాత్రమే లభిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

## మానవత్వం పరిమళించాలి

మానవజాతి పవిత్రమైనది.ఉత్తమైనది. అంతేకాదు చాలా విలువైనది కూడా. అలాంటి విలువైన మానవత్వాన్ని నేడు మనం విస్మరిస్తున్నాం.మానవతా లక్షణాలనుమరచిపోతున్నాం. మానవుల మధ్య మానవుడే మృగంలా ప్రవర్తిస్తున్నాడు.రాక్షసుడుగా జీవిస్తున్నాడు.అందుకే దేశంలో అలజడులు ఏర్పడుతున్నాయి. పవిత్రమైన హృదయం ప్రశాంతనిచ్చే కోవెల లాంటిది. మనలో మనవత్వాన్ని పంచగలిగినంత ఆత్మీయత, అనురాగం నిండి ఉండాలి. మంచి ఆలోచనలు, నడవడిక కలిగి మంచి పనులూ చేస్తుంటే భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది. శరీర శుభ్రత,దుస్తులశుభ్రత ఉన్నంతమాత్రాన ప్రయోజనం ఉండదు.మన మనసును పవిత్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే చుట్టుపక్కల వాళ్లను ప్రేమించగలుగుతాం.సమాజంలో అక్రమం,అధర్మం,అన్యాయాలు నశిస్తే మానవత్వం పరిమళిస్తుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఎందుకింకా ఆలస్యం?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికై సాగించి సమరంలో అందెశ్రీ విరచిత జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఉర్రూతలూగించింది. అప్పటి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మా తెలుగుతల్లికి మల్లె పూదండ గేయానికి బదులుగా ప్రతిరోజూ ప్రార్థనా సమయంలో పాఠశాలల్లో జయజయహే తెలంగాణ గీతం మారుమ్రోగింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ఒక శ్వాసగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల నుండి కూడా ఈ గేయాన్ని ఇంకా రాష్ట్ర గేయంగా ప్రకటించకపోవడం దురదృష్టకరం. కాబట్టి ఈ ప్రభుత్వమైనా వెంటనే ఈ గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించి తెలంగాణ కవులకు సముచిత గౌరవం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

## మానిటరింగ్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీలు, వికలాంగుల కమిటీలను ప్రతినెల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రస్థాయిలో కూడా మానిటరింగ్ కమిటీలను నియమించాలి. అనుభవజ్ఞులను, సామాజిక కార్యకర్తలను, ఉన్నత విద్యావంతులను, మానిటరింగ్ కమిటీలలో నియమించాలి. కమిటీలను నియమించడమే కాదు. వాటిని అమలు చేసే విధానంలో కూడా మార్పురావాలి. ప్రతి నెల కమిటీలు, సమావేశాలు ఏర్పాటు చేయడం వలన ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరమార్గాలు చూపవచ్చు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే!

*ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది. ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీనమైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం.*



డాక్టర్ కత్తి పద్మారావు

తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి అనే ప్రకటన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో రెడ్డివర్గం 10 సంవత్సరాల తర్వాత వారికి వచ్చిన రాజ్యాధికారం గురించివాళ్లుఉత్సాహపడుతున్నారు. నిజానికి అంతకుముందు చాలా కాలం రెడ్లరాజ్యమే నడిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కువ మంది రెడ్లేపరిపాలించారు. సంజీవ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నెదురమల్లి జనార్ధన రెడ్డి, అంజయ్యరెడ్డి, వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఇలా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా రెడ్లే పాలించారు. కొంతకాలం కమ్మవారు పాలించారు. ఎన్టీరామారావు, నాదేండ్ల భాస్కరరావు, నారా చంద్రబాబు నాయుడు ఇలా కమ్మవారుకూడా పాలించారు. దామోదర్ సంజీవయ్య కొంతకాలమే పాలించారు.ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల నుండి మనం గుణాత్మకమైన మార్పును ఆశించలేం. సహజంగా రెడ్లు ఢిల్లీకి లోబడే సామంత రాజుల స్వభావం ఉన్నవారు, అందుకు వారు స్వతంత్రమైన పాలన చేస్తారనే నమ్మకం ఎప్పటికీ లేదు.కానీ తెలంగాణ కోసం పోరాడేకాలంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తెలంగాణ పోరాట సమితితో కలిసి పోరాడింది. అప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే పరిపాలనా పాలకునికి దగ్గరగా ఉంటుందని అన్ని జిల్లాలు ముఖ్యమంత్రులు, మంత్రులు తిరగడానికి వీలుగా, సమస్యలను గుర్తించడానికి వీలుగా భౌగోళిక తెలంగాణను కోరారు.అంతేకాకుండా దక్షిణ భారతదేశ గుర్తింపునకు వీలుగా హైదరాబాద్‌ను రెండవ రాజధానిగా చేయాలని అంబేద్కర్ చెప్పిన రాష్ట్రాల విభజనకు చెప్పిన అంశాలుకూడా చర్చలోకి తీసుకువచ్చారు. అంబేద్కర్ ఆ రోజు మైనార్టీల మీద మెజార్టీలు పెత్తనం చేస్తారని చెప్తూ చాలా కీలకమైన విషయాలను చెప్పారు.భారతదేశ విషయంలో సామాజిక నిర్మాణంఅనేదిహిందూ నాగరికత సంస్కృతుల ప్రత్యేక సృష్టి అయిన కులవ్యవస్థపై నిర్మితమై ఉంది. కులవ్యవస్థ స్వభావం గురించి ఎవరికీ వివరించాల్సిన అవసరం లేదు.దానిగురించి అందరికీ బాగాతెలుసు. అందువల్ల భాషాప్రాయుక్త రాష్ట్రాలపై కులవ్యవస్థ ఎటువంటి ప్రభావాన్ని కలుగచేయబోతోంది అనే అంశాన్ని చెప్పేందుకు నేరుగా ప్రయత్నించవచ్చు. అందువల్ల కులవ్యవస్థకు ఉన్న కొన్ని ప్రత్యేక లక్షణాలను గుర్తించి తీరాలి. కులాలు ఎలా పంపిణీ అయ్యాయి అంటే ప్రతి ప్రాంతంలోనూ ఒకప్రధాన కులం కొన్ని ఇతర చిన్న కులాలు ఉన్నాయి. జనాభా రీత్యా ప్రధాన కులంతో పోల్చినప్పుడు చిన్నవి కావడం వల్లనూ,గ్రామంలో ఉన్నభూమిలో ఎక్కువభాగం సొంతం చేసుకున్నటువంటి ప్రధానకులంపై ఆర్థికంగా ఆధారపడి ఉండడం వల్లనూ ఈచిన్నకులాలు ప్రధాన కులానికి లోబడి ఉండేవి.కేవలం అసమానతలే కులవ్యవస్థ ప్రత్యేకత కాదు. క్రమబద్ధంగా శ్రేణీకరింపబడిన అసమానతతో ఇది ప్రభావితమై ఉంది.అన్ని కులాలు ఒక దానికొకటి సమానంగా ఉండవు.అవి ఒకదానిపై మరొకటి ఉంటాయి.అదొక రకమైన ఆరోహణాక్రమపు ద్వేషం,అవరోహణా క్రమపు ఏవగింపు కలిగి ఉన్నాయి. ఒక ప్రత్యేక దేశానికి ఉండేటటువంటి ప్రత్యేకతలూ,అహం,అభిమానం అన్ని కులాలకి ఉన్నాయి. అందువల్ల కులాల సమూహాన్ని మేజర్, మైనర్ జాతులుగా పేర్కొనడం అసమంజసం కాదు.అంబేద్కర్ ఆలోచనల్లో ధనం ఉన్న మైనార్టీ కులాలు పేదలుగా, సమూహాలుగా దేశీయులుగా ఉన్నా మేజర్ కులాల మీదపెత్తనం చేస్తున్నాయని మనకి అర్థం అవుతుంది. త్రివర్ణాల ఆధిపత్యం గురించి డా॥ రామ మనోహర లోహియా ఇలా పేర్కొన్నారు.భారతదేశపు ఉన్నత కులాల వారందరూ కలిసిపోగల లక్షణాన్ని రుజువుచేసే ఒక విచిత్రం ఇటీవల ఈక్లబ్బులో జరిగింది. భారతదేశంలో వర్తక వాణిజ్యవర్గాల వారు ఎక్కువగా కోమటి కులస్థులు.వృత్తిపరంగా ఈవర్గంలో బ్రాహ్మణులూ, కాయస్థులూ,బెంగాల్‌కు చెందిన బడ్డీ కులస్థులు కూడా చేరారు. యూరోపియన్లకు వీరిమధ్య గౌరవస్థానాలు లభిస్తుంటాయి. ఇటీవల ఒక కోమటి కులస్థుల వారు ఈ క్లబ్బు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. స్వతంత్రం రాకపూర్వం అయితే ఈయన ఈ క్లబ్బు సభ్యత్వం కోసం ఆరాటపడి ఉండేవాడుకాదు.ఆ రోజుల్లో వర్తకవాణిజ్య వర్గం అత్యధికంగా జాతీయ భావాలు కలిగిఉండేది. వృత్తిపరంగా ఈ వర్గంలో చేరినవారు మాత్రమే ఆంగ్లేయులకు అండగా ఉంటూ ఉండేవారు. ఆనష్టాన్నిప్పుడు పూరించుకోవాలని కోమట్లు తంటాలు పడుతున్నారు. ఈ దరఖాస్తుదారుడు తాను తాంతీయా వంశం వాన్ని పేర్కొన్నాడు. క్లబ్బు కమిటీ సభ్యులు బహుశా దానికి అధ్యక్షుడుగా ఉండిన ఆంగ్లేయుడు శ్రీబ్లీజ్ కూడా ఆయన పేరును ఆమోదించలేదు.తాను బిర్లా తాతావంశాలనూ గురించి విని ఉన్నానుగాని, తాంతియా వంశం పేరే వినలేదని కూడా ఆ అధ్యక్షుడు అన్నాడు. ఈ మహాశయుని అన్నగారిని ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కొద్దిపాటి జాతీయ ప్రతిష్ట కలిగి ఉండిన కోమట్లందరూ ఇప్పుడు సంస్కృతిని కొనుగోలు చేసుకోవడానికి బయలుదేరారు.కొంతవరకు డబ్బు సంపాదనలో తలమునకలవడం వల్లనైతేనేమీ కొంతవరకు గాంధీజీ ప్రభావం వల్లనైతేనేమి ఇంతవరకూ దానిని పొందలేకపోయారు. భారతదేశ రాజకీయం,ఆచరణలో మతతత్వం,రాజకీయాలలో వీరపూజ, వ్యక్తి ఆరాధన ఏమాత్ర పనికిరావు. ఈ ధోరణి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, నియంతృత్వానికి దారితీస్తుంది. ఒక మనిషిని దేవునిగా పూజించడం మంచిదికాదు. వ్యక్తి పూజవినాశనానికి తోవ చూపుతుంది. దానిని మొగ్గ దశలోనే తుంచివేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటయే గొప్పది. అధికారం కోసమో, ఐశ్వర్యం కోసమో ముందుకు సాగకూడదు.అట్టిది పోరాట చరిత్రనే బలహీనపరుస్తుంది.26,జనవరి, 1950తేదీన మనంరాజకీయంగా సమానత్వం, సాంఘిక, ఆర్థిక జీవితంలో అసమానత్వం కలిగి ఉన్నాం.పరస్పర విరుద్ధమైన ఈ వ్యత్యాసాలు అత్యంత శ్రీఘ్రంగా తొలగించబడాలి.లేనియెడల అసమానత్వంతో కృంగిపోతున్న వర్గాలు, ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఈ రాజకీయ ప్రజాస్వామిక సౌధాన్ని విచ్ఛిన్నం చేయగలవు. స్వరాజ్యం అంటే ఏమిటి? ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట,నివాసం ఉండాలి. సమాజంలో ఇవన్నీ అందరికీ లభిస్తున్నాయా? లేనప్పుడు స్వరాజ్యం ఎక్కడుంది? (దళిత బహుజనులకు ఇప్పటికీ నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. భారతదేశంలో రాజకీయ ఆధిక్యత అంటే మతపరమైన ఆధిక్యత. హిందూ సాంప్రదాయ పునరుద్ధరణకే ఈ రాజకీయ స్వాతంత్ర్యం పనికివస్తుంది.భారతదేశానికి స్వరాజ్యం ఎంత అవసరమో అస్పృశ్యులకు మతం మార్పిడి అంతే అవసరం. స్వేచ్ఛా పిపాస ఒక్కటే ఈ రెండు ఉద్యమాలలోను అంతర్లీనమై ఉన్న ప్రేరణ. రాజ్యాంగ ఎంత మంచిది అయినప్పటికీ దానిని చేయవలసినవారు చెడ్డవారయితే కచ్చితంగా అది చెడ్డరాజ్యాంగం అయిపోతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలు చేయవలసిన వారు మంచివారయితే అది మంచి రాజ్యాంగంగా మారవచ్చు. మన పోరాటం ఐశ్వర్యంకోసమో, అధికారం కోసమో కాదు. ఈ పోరాటం స్వేచ్ఛ కోసం. ఇది మానవ వ్యక్తిత్వ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటం.ఆయారాష్ట్రాలలో ఇప్పటికీ దళితులు అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేయాలనే నమ్మకంతో ఉన్నారు.అందుకే సొంత పార్టీలలో నిలబడ్డా వారు ఓట్లు వేయడం లేదు. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బి.యస్.పిలో చేరినిన్నటి ఎలక్షన్‌లో నిలబడడమే కాక అభ్యర్థులను నిలబెట్టి తన శిష్యుల చేత రాత్రింబవళ్లు తిరిగి ప్రచారం చేశారు. దళిత ఉద్యోగులు, దళిత విద్యార్థులు నీలివస్త్రాలు ధరించి ఏనుగు గుర్తును ఎంతో అంకిత భావంతో అన్నాహారాలుకూడా మానేసి ఆకలి దప్పులతో తిరిగారు. నిజానికి బి.యస్.పికి వాళ్లు చేసిన శ్రమకి పదిసీట్లయినా రావాలి. ఒకసారి కొత్త ప్రభుత్వానికి భజంత్రీలుగా మారడం సమంజసం కాదు.నిజానికి రాబోయే కాలం తప్పకుండా బహుజనులదే. బహుజన రాజ్యాధికారం వీరికి రావాలంటే వీరు ఇప్పుడు రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. నిజానికి రాజ్యం మార్కెట్ చేతిలో ఉంది. దళిత బహుజల్ని వస్తువులు కొనేవారుగా మార్చేశారు. అందుకే వారు భూమి పంపకాన్ని కాంగ్రెస్ ప్రకటించిన ఈ ఆరు సూత్రాలలో పెట్టలేదు.దళిత, ఆదివాసీలకు స్థిరమైన ఆర్థికవనరుల రూపకల్పన చేయడం ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ రాజకీయ పాలకులకు ఇష్టం లేదు. భారతదేశంలోని సహజ వనరులు కార్పొరేట్‌కి తాకట్టుపెట్టి రాజకీయ నాయకులు కుబేరులవుతున్నారు. దళిత బహుజనులు మోసగించి రాజకీయ ప్రకటనకు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. నిజానికి అగ్రవర్ణ అగ్రకుల రాజకీయాధికారం వల్ల దళిత ఆదివాసీలకు ఎక్కువ ఒరిగిదేమీ లేదు. 2028లో వచ్చే ఎన్నికలకంతా డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలో ఒక తెలంగాణలోనే కాకుండా భారతదేశ వ్యాప్తంగా దళిత బహుజనులు రాజకీయాధికారానికి వచ్చే విస్ఫుత అయితే కనిపిస్తుంది. అయితే దీనికి సొంత మీడియా,సొంత పత్రికలు, సొంత మేనిఫెస్టోలు రూపొందించుకోవాలి. మోసపూరితమైన అగ్రకులాల, రాజకీయ నినాదాల మోజు నుంచి బయటపడాలి. అందుకే అంబేద్కర్ ఇలా అన్నారు. ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది.ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీన మైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం. ●

# కొత్త ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లు!

కిరణ్ ఫిషర్

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్ల గడిచింది. గతపదేళ్లుగా తెరాసా ప్రభుత్వం అధికారంలో కొనసాగింది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెరాసా ప్రభుత్వానికి చెక్ పెట్టిన ప్రజలు మరల కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. నూతన నాయకత్వంలో అభివృద్ధి కోరుకుంటున్నారు ప్రజలు. అయితే కొత్త ప్రభుత్వం చాలా సవాళ్ల ఎదుర్కోవాల్సి ఉంది. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీలు బాగా కలిసి వచ్చినట్టుంది.అసలు ఉచితాలు ఇవ్వటమే పెద్ద సమస్య అని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే చాలా పకడ్బందీగా డబ్బులు ఖర్చులు పెట్టాలి. దుబారా తగ్గించాలి. ముఖ్యంగా రైతుబంధు వంటి పథకం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు అంతా ఖర్చు అవుతుంది. సన్నచిన్నకారు రైతులు కేవలం పది శాతం ఉంటే మిగత తొంభై శాతం వరకు భూస్వాములు రాజకీయ నాయకుల దగ్గర భూమి కేంద్రీకృతమై ఉంది.కేవలం ఐదు ఎకరాలలోపు కట్ చేసి రైతుబంధు అమలు చేయాలి.అదే విధంగా ఆరు గ్యారెంటీల విషయంలో కూడా ఉచితంగా ఇచ్చేవి చాలా ఉన్నాయి. అందులోపేదవారిని గుర్తించి, వాళ్లకు మాత్రమే అందితే బాగుంటుంది. కౌలుదారు విషయంలో రైతుకు డబ్బులు ఇవ్వడం ఏవిధంగా ఇస్తారో తెలియదు. మన దేశంలో కౌలుదారుల చట్టం అసలు అమలే కాదు. మరీ వాళ్లని ఏవిధంగా ఆదుకుంటారో తెలియదు. ఆరు గ్యారెంటీలా మీద మళ్లీ ఒకసారి పునఃపరిశీలన చేయడం ఎంతైనా అవసరం ఉంది. రాష్ట్రంలో చాలా పెండింగ్ పనులు ఉన్నాయి. అయితే అందులో భాగంగా గత పదేళ్లుగా రేషన్ కార్డుల జారీలేదు. దానివల్ల చాలా కుటుంబాలు బాధలుపడ్డారు. వివిధ రకాల పనులకు రేషన్ తప్ప నిసరిగా ఉంటుంది. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదేవిధంగా చాలా ఏళ్లుగా దక్షిణతెలంగాణలో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో నిలచిపోయాయి. అందులో నల్గొండలో ఉన్న ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు, దిండి ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులా పనులు పెండింగ్‌లోఉన్నాయి. వాటి మీద ప్రభుత్వం దృష్టి సారించాలి. కొత్త ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్ లోన్స్ విషయంలో కూడా 2018నుండి నేటివరకులోన్స్ ఇవ్వడం లేదు. చాలా సబ్బండ వృత్తులు ఉద్యోగాలు, ఉపాధి లేక ఖాళీగా ఉన్నవాళ్లు ఎంతో మంది ఉన్నారు. వాళ్లను దృష్టిలో ఉంచుకొని బిసి కార్పొరేషన్స్ లోన్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇల్లు లేని పేదవాళ్లకు ఇళ్లు కట్టుకునే వారికి ఐదు లక్షల మేర ఆర్థిక సహాయం అందించడంలో ముందు ఉండాలి. అసలు తెలంగాణలో రోజు అధికారులు చుట్టూ తిరిగే పది మందిలో తొమ్మిది మంది భూ సమస్యల తోటే ఉంటారు. ప్రతిసోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లలో చెప్పులు అరిగే దాకా తిరుగుతారు. కానీ సమస్యలు మాత్రం తిరవ్, ధరణీ విషయంలో ప్రభుత్వం ప్రక్షాళన చేయాలి. రూరల్ స్థాయి విషయంలో కాస్తూ కాలం పట్టకాలం వంటివి డిజిటల్ సర్వే చేయించి యేళ్ల తరబడి ఉన్న సమస్యలకు చెక్‌పెట్టాలి. కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు తగ్గుముఖం పడతాయి.కాబట్టి ప్రధాన సమస్యలలో భూ సమస్యలు ఒకటి.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్య,వైద్యం సౌకర్యాలలో ముందు ఉండాలి. ఇప్పటికే గత పదేళ్లుగా తెరాసా ప్రభుత్వం మెడికల్ కాలేజీవిషయంలో చాలా నెలకొల్పింది.వీటిని మరిన్ని జిల్లాలకు పెంచి, వైద్యం సామాన్యుడికి అందు బాటులో ఉండేవిధంగా నూతన నాయకత్వం చొరవ తీసుకోవాలి. ప్రభుత్వ హాస్పిటల్‌లలో చాలా సౌకర్యాలు లేవు. స్టాఫ్‌లు లేక ఇబ్బందుల పట్ల చాలా ప్రభుత్వ హాస్పిటల్‌లు నడుస్తున్నాయి.వాటినిమరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల విషయంలో కూడా పౌష్టిక ఆహారం, పెరుగుదల రేటు, ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా ఉండేటట్టు ప్రభుత్వం పాఠశాలలు ఆధునీకరించాలి. ఢిల్లీస్థాయిలో ఉన్న విధానం రావాలి. ●

# సాంకేతిక విప్లవంతో సామాజిక విలువలు మృగ్యం!

మేకిరి దామోదర్

ఆధునిక టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఎంతో పురోగతిని సాధించినప్పటికీ, అవి చేసే లాభాలతో పాటు నష్టాలు భరించాల్సివస్తుంది. టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. సక్రమంగా వినియోగిస్తే పురోభివృద్ధికి తోడ్పతుంది. కానీ దాన్ని పరిస్థితి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నేడు ఈ టెక్నాలజీ తెచ్చిన సౌకర్యం మూలంతో అరచేతిలో ఆన్రాయిడ్ ఫోను ఉంది.అంతర్జాలం డేటా చౌకగా అందుబాటులోకి వచ్చింది. దీనితో సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతూ మానవులు వాళ్ల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. ఈ సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్లుగా మెసేజులు వచ్చినవి వచ్చినట్లుగా వాటిలో నిజానిజాలు మంచేదో, చెడేదో రూఢీ చేసుకోకుండానే ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తున్నారా.. అయితే ఇకపై ఇలా చేసేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే, ఎందుకంటే నకిలీ వార్తలు అర్ధసత్యాలు, అసత్యాల మెసేజులు వ్యాప్తి చేసినవారిపై పోలీసులు కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ పరిణామాలపై నేరం నిరూపితమైతే మూడేళ్ల శిక్షపడేందుకు ఆస్కారం కూడా ఉంది.ప్రస్తుతం ప్రజలకు నిత్య జీవితంలో సామాజిక మాధ్యమాలతో విడదీయరాని బంధం ఏర్పడింది.అదే అదనుగా వీటి ద్వారా కొందరు వాస్తవాలకంటే! వదంతులను అర్ధసత్యాలను, అసత్యాలను ఎక్కువగా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాటి కారణంగా ఇబ్బందులు ఉండటంతో వీటిని కట్టడి చేసేందుకు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)నివేదిక ప్రకారం.. గత ఏడాది నకిలీ అర్థ, అసత్య వార్తలు సమాచార వ్యాప్తికై అత్యధిక కేసులను తెలంగాణలో నమోదు అయినాయి.గత ఏడాది ఈనకిలీ వార్తల ప్రచారానికి సంబంధించి రాష్ట్రంలో 264 కేసులు, రెండవ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 147 కేసులు నమోదు అయ్యాయి. దేశంలో మొత్తం మీద ఈ తరహా కేసులు 858 నమోదు కాగా, ఇందులో నాలుగోవంతు ఒక్క మన తెలంగాణ రాష్ట్రంలోనే కావడం గమనార్హం. ఇలాంటి వదంతులు ప్రచారం చేస్తే అవి తట్టుకోలేని అనేకమంది మానసిక వేదనకు గురైన సంఘటనలను చూసినం. ఇలా అమానవీయంగా వదంతుల ప్రచారం చేయడం క్షమించరాని నేరమని గ్రహించండి. ఇదిలా ఉంటే.. డీప్ ఫేక్ పరిజ్ఞానం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నట్లు వీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు ఈ మధ్య అనేక సంఘటనలు చూస్తున్నాం. సాంకేతిక విప్లవం సామాజిక మాధ్యమాలను సైతం మార్చే



స్థాయికి సామాజిక మాధ్యమాలు చేరుకున్నాయంటే అతిశయోక్తి కాదు. దీనికి డీప్ ఫేక్ వంటి పరిజ్ఞానం తోడవడంతో ఏ విషయాన్ని అయినా సరే తమకు కావలసిన విధంగా మార్పులు చేసి సామాజిక మాధ్యమాల్లో గుప్పించడం పరిపాటిగా మారింది. ఇటీవల ఓ హీరోయిన్‌కు సంబంధించిదంటూ సృష్టించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం మనకు తెలిసిందే. అనని విషయాన్ని అన్నట్టుగా, చిత్రీకరిస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖనయంగా మతాలు, వర్గాలు మధ్యవైరం సృష్టించేందుకు కొందరు పనిగట్టుకొని వదంతులను, అర్ధ సత్యాలను, అసత్యాలను సృష్టిస్తూ ఉంటారు. కొన్ని రాజకీయ పార్టీలు కూడా సామాజిక మాధ్యమాలను ప్రత్యర్థులపై దుష్ప్రచారాన్ని ఆయుధాలుగా మలుచుకుంటున్నాయి. వదంతులు, అర్ధసత్యాలు, అసత్యాలను వ్యాప్తి చేయడం భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ)సెక్షన్ 505 ప్రకారం నేరం. దీనికి ఐటీ చట్టం జోడించి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇందులో నేరం నిరూపితమైతే మూడేళ్ల వరకు శిక్షపడుతుంది. తెలంగాణలోని కొన్ని దృష్టాంతాలను పరిశీలిస్తే ఓ మహిళ రాజకీయ నేతలకు విదేశాల్లో ఖరీదైన ఇల్లు ఉన్నాయంటూ తమ యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేసినందుకు హైదరాబాద్, హుజురాబాద్‌లకు చెందిన ఇద్దరు విలేకరులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ కలెక్టర్‌కు కరోనా వచ్చిందని వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై నిర్మల్ పోలీసులుకేసు నమోదు చేశారు. ఒకప్పుడు ఇలాంటి వదంతులు వ్యాప్తి చేసిన చాలామంది చూసి చూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాంతో తప్పుడు వార్తలను,అర్ధసత్యాలను, అసత్యాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే మందు అప్రమత్తంగా వ్యవహరించాల్సి అవసరం ఉంది.వార్తలు సృష్టించడమే కాదు వాటిని ప్రచారం చేసిన పోలీసులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని నేడు సామాజిక మాధ్యమాలను విరివిగాచూస్తున్న విలువైన కాలాన్ని వృధాచేస్తున్న ప్రతి ఒక్కరు ఈ వాస్తవాన్ని గ్రహించాలి. చేతిలో సెల్ఫోన్ చౌకగా (డాటా) సౌకర్యం వచ్చిన ప్పటి నుండి వయసు తారతమ్యాలు లేకుండా రాత్రిపగలనకుండా పోర్న్ వీడియోలు చూస్తూ అనేక అఘాయిత్యాలకు అత్యాచారాలను పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఎంతో విజ్ఞానాన్ని సంపాదించాల్సిన యువత, విలువైన కాలాన్ని వృధాచేస్తూ సమాజంలో నైతిక విలువలకు,దుర్ఘటనలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు.యూనివర్సిటీల్లో, కాలేజీల్లో యువత చదువులు పక్కన పెట్టి డ్రగ్స్‌రహితంగా తెలంగాణ ఏర్పాటుకు పూనుకోవడం అభినందనీయం.అలాగే పోర్న్మీడియాల నిషేధిస్తూ,విలువలతో కూడిన సమాజం ఏర్పాటుకు అసత్యప్రచారాలుసామా జిక మాధ్యమాలలో కట్టడి చేస్తూ నైతికవిలువలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మనిషి అనైతిక ప్రవర్తన, అసత్య ప్రచారం మారణాయుధాలకంటే ప్రమాదకరమని భావించి నేరాలకు గురికాకుండా ఆధునిక టెక్నాలజీని జ్ఞాన విస్తృతికి ఉపయోగించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం



## వారణాసిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**వారణాసి,డిసెంబరు 18:** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా తన నియోజకవర్గం వారణాసిలో ఉన్నారు. దీనిలో భాగంగా సోమవారం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమైన స్వర్‌వేద్ మహామందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేసారి 20వేల మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఇక్కడ గడిపే ప్రతిక్షణం అద్భుతంగా ఉంటుంది.

కాశీ నాకెప్పుడూ సొంతింటికొచ్చిన అనుభూతి నిస్తుంది. సాధువుల మార్గదర్శకత్వంలో నూతన నిర్మాణాలు, అభివృద్ధి విషయంలో కాశీ ప్రజలు సరికొత్త రికార్డులు సృష్టించారు. అందుకు ఈ మహామందిరం ఓ నిదర్శనం' అని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే వారణాసినుంచి ఢిల్లీ మధ్య నడిచే రెండో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. ఉత్తర రైల్వే వర్గాల కథనం ప్రకారం ఆ రైలు కాషాయ రంగులో ఉండనుంది. డిసెంబరు 10 నుంచి ఈ రైలు సేవలు అందించనుంది. ఇక ఆదివారం సాయంత్రం నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం రెండో ఎడిషన్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిలో భాగంగా డిసెంబరు 17-30 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందుకోసం తమిళనాడు నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని కృత్రిమ మేధ సాయంతో అనువదించారు. 'తమిళనాడు నుంచి వచ్చిన వారంతా ఇయర్ ఫోన్స్ ధరించాలని కోరుతున్నాను. ఈ సాంకేతికత నా హిందీ ప్రసంగాన్ని తమిళంలో అనువదిస్తుంది. ఇది నాకు తొలి అనుభవం' అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువకావడానికి ఈ సాంకేతికత ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాశీ తమిళ సంగమం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుంచి కన్యాకుమారి మధ్య రాకపోకలు సాగిస్తుంది.



# క్వీన్స్‌లాండ్‌లో భారీ వరదలు

## విమానాశ్రయంలోకి వర్షం నీరు

**కాన్‌బెర్రా, డిసెంబరు 18:** ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్ లాండ్‌లో జాస్పర్ తుఫాన్ కారణంగా రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. 1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్ లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. తుఫాన్ మొదలైన నాటి నుంచి 20 చోట్ల మీటరుకుపైగా వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశం ఈ స్థాయిలో వర్షపాతం చవిచూడడం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు. ఫలితంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకొన్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది.

దీంతో అక్కడ భారీ వరదలు విరుచుకుపడ్డాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లారు. మరికొందరు అక్కడే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని రక్షించారు. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న పుజాల్‌పుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యాప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.

# బైడెన్ కాన్వాయ్‌ని ఢీకొన్న కారు

**విల్మింగ్టన్, డిసెంబరు 18:** అగ్రరాజ్యం అమెరికాలో భద్రతా వైఫల్య ఘటన కలకలం రేపింది. అధ్యక్షుడు జో బైడెన్ కాన్వాయ్‌లోని వాహనాన్ని ఓ ప్రైవేట్ కారు ఢీకొంది. శ్వేతసౌధం తెలిపిన వివరాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ ఆదివారం రాత్రి డెలావర్‌లోని తమ పార్టీ ప్రచార కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిన్నర్ ముగించుకుని బైడెన్ దంపతులు ఆఫీసు బయట ఉన్న కాన్వాయ్ వద్దకు వస్తుండగా, ఓ కారు వేగంగా దూసుకొచ్చి యుఎస్ సీక్రెట్ సర్వీస్ వాహనాన్ని ఢీకొంది. అనంతరం మరో వాహనంపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో జిల్ బైడెన్ అధ్యక్ష వాహనంలో కూర్చుని ఉండగా, జో బైడెన్ వాహనానికి సమీపంలోనే ఉన్నారు. బైడెన్‌కు కేవలం 130 అడుగుల దూరంలో ఈ ఘటన జరిగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది బైడెన్‌ను వేగంగా అధ్యక్ష వాహనంలోకి తీసుకెళ్లారు. మరోవైపు ఘటనకు పాల్పడిన వాహనాన్ని సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చుట్టుముట్టి సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన నేపథ్యంలో బైడెన్ దంపతులను వెంటనే వైట్‌హౌస్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు, ప్రథమ మహిళ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

# న్యూఇయర్ వేడుకల్లో భారీగా డ్రగ్స్?

## రాచకొండ పోలీసులకు పట్టుబడ్డ రాజస్థాన్ స్మగ్లర్లు



రాజస్థాన్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఓపియంతో పాటు పాపి స్ట్రాను రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 58 లక్షల రూపాయల విలువైన మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ కొత్వాల్ గొట్టె సుధీర్ బాబు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్(31) కొంతకాలంగా శివార్లలోని కొంపల్లిలో వుంటూ చిన్నపాటి పనులు చేస్తున్నాడు. ఇతను గతంలో నేరేడ్‌మెట్‌లో ఓపియం స్మగ్లింగ్ కేసులో అరెస్టయ్యాడు. ఒకసారి జైలుకు వెళ్లినప్పటికీ ఇతను తన తీరును మార్చుకోకుండా మళ్లీ డ్రగ్స్ దందాను సాగించాలని భావించాడు. ఇందుకోసం ఏఎస్ రావు నగర్‌లో వుంటున్న రాజస్థాన్ వాసి మదన్‌లాల్ బిష్ణోయ్ (36)తో మంతనాలు జరిపాడు. నూతన సంవత్సరం దగ్గర పడుతుండడంతో జంట నగరాలలో డ్రగ్స్‌కు మంచి డిమాండ్ వున్న విషయాన్ని శశిపాల్ బిష్ణోయ్ తెలుసుకుని రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో తనకు తెలిసిన డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు మూడున్నర కిలోల ఓపియంతో పాటు 45 గ్రాముల పాపిస్ట్రాను కొనుగోలు చేశాడు. ఈ మాదకద్రవ్యాలను రాజస్తాన్ నుంచి బస్సులో హైదరాబాద్‌కు తరలించాడు, ట్రావెల్ బ్యాగ్‌లో దీనిని దాచి వుంచి నగరానికి తరలించిన తరువాత తన మిత్రుడు మదన్‌లాల్ బిష్ణోయ్‌తో కలిసి ఈ సరుకును తమకు నమ్మకంగా వుండే వారికి అధిక ధరకు అమ్మేందుకు యత్నించాడు.

దీనిపై పక్కా సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటి పోలీసులు సోమవారం ఉదయం ఏఎస్‌రావు నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళుతున్న శశిపాల్ బిష్ణోయ్, మదన్‌లాల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ ఓపియం, పాపిస్ట్రా నూతన సంవత్సర వేడుకల్లో అమ్మేందుకు వీరు తెచ్చినట్లు తేలింది.

పట్టుబడ్డ నిందితులవద్ద రెండు సెల్‌ఫోన్లు వుండగా వాటిని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నేరేడ్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా రాజస్థాన్ స్మగ్లర్లను అరెస్టు చేసి భారీగా ఓపియం సహా పాపిస్ట్రాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్‌ఓటి పోలీసులను కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్‌ఓటి డిసిపి సుధీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తమిళనాడులో భారీ వర్షాలు

## జనజీవనం అస్తవ్యస్తం

**చెన్నై, డిసెంబరు 18:** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. ఫలితంగా ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దాంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వానలతో దక్షిణ తమిళనాడుకుచెందిన తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆయా జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాలు నిలిచిపోయాయి. విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా పాపనాశం, పెరుంజని, పెచుపారై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వరదచేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు నీట మునిగాయి. సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను స్టాలిన్ ఆదేశించారు. ప్రస్తుతం భారీస్థాయిలో ఎన్డీఆర్‌ఎఫ్, పోలీసు బలగాలను మోహరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఈనెల ప్రారంభంలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో తమిళనాడు ఉక్కిరిబిక్కిరైంది. దాని నుంచి కోలుకుంటున్న సమయంలో మళ్లీ భారీ వర్షాలు తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళ్లు రద్దయ్యాయి.

# జ్ఞానవాపి కేసులో కీలక మలుపు

## వారణాసి కోర్టుకు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించిన ఎఎస్ఐ

**వారణాసి, డిసెంబర్ 18:** జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే నివేదికను భారత పురావస్తు శాఖ సోమవారం వారణాసిజిల్లా కోర్టుకు సమర్పించింది. సీల్డ్ కవర్‌లో ఈ నివేదికను ఆర్కియాలజికల్ సర్వే స్టాండింగ్ కౌన్సిల్ అమిత్ శ్రీవాత్సవ అందజేశారు. వారణాసి జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ సర్వే నివేదికను సమర్పించేందుకు కోర్టు గత వారంలో ఎఎస్ఐకి వారం రోజులపాటు గడువు పొడిగించింది. కోర్టుకు సోమవారం నాడు సర్వే నివేదికను అందజేసినట్లు హిందూ వర్గం తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రసిద్ధ కాశీవిశ్వనాథ్ ఆలయానికి ఆనుకుని ఉన్న జానవాపి మసీదును 17వ శతాబ్దంలో నిర్మించడానికి ముందు అక్కడ హిందూ ఆలయం ఉండేదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది. శాస్త్రీయ సర్వేకు వారణాసి జిల్లా కోర్టు అనుమతించడం, జిల్లా కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో, హైకోర్టు తీర్పును జ్ఞానవాపి కమిటీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో శాస్త్రీయ సర్వే ప్రారంభానికి ఆటంకాలు తొలగిపోయాయి.

# మరో వందే భారత్ రైలు ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ మరో వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు వారణాసి -ఢిల్లీ మధ్య సర్వీసులందించనుంది.ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గం వారణాసిలో సోమవారం ఆయన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారణాసి నుంచి ఢిల్లీకి మరో కొత్త వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అధునాతన చేర్లతో తీర్చిదిద్దిన ఈ రైలుకు పచ్చజెండా ఊపారు. అలాగే, పలు గూడ్స్ రైళ్లను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యతో పాటు పలువురు పాల్గొన్నారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందేభారత్ రైలు నడుస్తుండగా.. ఇది రెండోది. ఈ రైలులో వైఫై సేవలతోపాటు టాయిలెట్లు, డిఫ్యూజ్డ్ ఎల్ఐడి లైటింగ్, ప్రతి సీటువద్ద ఛార్జింగ్ పాయింట్లు, టచ్ బెస్డ్ రీడింగ్ లైట్లు వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసులందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 34 రైళ్లు ఉండగా.. తాజాగా ప్రారంభించిన రైలుతో మొత్తం వందే ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య 35కి చేరింది.

ఈ రైలు మంగళవారం మినహా ఆరు రోజుల్లో 6 గంటలకు వారణాసిలో బయల్దేరి రాత్రి 11.05 గంటలకు తిరిగి వారణాసి చేరుకుంటుంది. అలాగే, దేశంలో తొలిసారి 2019 ఫిబ్రవరిలో మొదలైన వందే భారత్ రైలు గురువారం మినహా ఢిల్లీలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు వారణాసి చేరుకుంటుంది. తర్వాత మధ్యాహ్నం3గం.కు బయల్దేరి రాత్రి 11 గంటలకు తిరిగి చేరుకుంది.



# అర్ధరాత్రి ఒంటి గంట వరకూ న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి

**కర్ణాటక, డిసెంబరు 18:** కొత్త యేడాది అంటే ఐటి సిటీలో ఉత్సవ వాతావరణం నెలకొంటుంది. డిసెంబరు ఆఖరి రోజు సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారే వరకూ రోడ్లు, కూడళ్లలో నగర వాసులు మజాచేస్తారు. ఈనేపథ్యంలో రాబోయే నూతన సంవత్సర సంబురాలపై బిబిఎంపి, పోలీస్ శాఖ మార్గదర్శకాలను విడుదల చేశాయి. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటలోగా న్యూ ఇయర్ వేడుకలను ముగించాలి. బెంగళూరు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, ఇందిరా నగర్‌లో న్యూ ఇయర్ సంబురాలకు అనుమతి ఉంది. ఆ రోజు రాత్రి 10 గంటల అనంతరం 31వ తేదీ రాత్రి నగరంలోని ప్రముఖ ఫ్లై ఓవర్లు బంద్. ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో 200కుపైగా సిసిటివి అమర్చడంతో ఎలంటి అసాంఘిక ఘటనలు జరగకుండా నియంత్రణ. రాత్రి 8 గంటల నుంచి ఈ రోడ్లలో వాహన సంచారం నిషేధం. సంబురాలకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ. మహిళల భద్రత కోసం భారీగా మహిళా పోలీసుల మోహరింపు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత బార్, పబ్‌లను మూసివేయాలి. సామూహిక న్యూ ఇయర్ విందు వినోదాలకు అనుమతి తప్పనిసరి. లౌడ్ స్పీకర్లు, టపాసులు కాల్చడంపై ఆంక్షలు. రాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు, సిటీ బస్సులు తిరుగుతాయి.

# క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు

## 16 మంది మృతి

**మెక్సికో, డిసెంబరు 18:** క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెక్సికోలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సాల్వటియెర్రా నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి సాల్వటియెర్రా నగరంలో ఓ ప్రాంతంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు.

వేడుకలు ముగిసిన తర్వాత అక్కణ్నుంచి వెళ్లిపోతున్న వారిపై ఆరుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 16 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువమంది యువతీయువకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తులను నిర్వాహకులు వేడుకకు ఆహ్వానించలేదని, వారి గుర్తింపును ప్రశ్నించడంతో కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# హిందువులు హలాల్ మాంసం తినొద్దు

## కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, డిసెంబరు 18:** హిందువులు హలాల్ మాంసం తినడం మానేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారాయి. బిహార్‌లోని తన సొంత పార్లమెంటు నియోజకవర్గమైన బెగుసరాయ్‌లో పర్యటించిన గిరిరాజ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆహారపు అలవాట్లపైనా కేంద్రమంత్రి స్పందించారు. తాను ముస్లింలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ముస్లింలు.. వారి మతాచారాల ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని మాత్రమే తింటారని పేర్కొన్నారు. అలాంటి వారిని తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మంలో ఎప్పటి నుంచో జంతుబలి ఉందని గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. మత ఆచారం ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని తినే ముస్లింలను తాను గౌరవిస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే హిందువులు వెంటనే హలాల్ మాంసాన్ని తినడం ఆపేయాలని హితవు పలికారు. హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే తినాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ కోరారు.

ఒక్క వేటుతో జంతువును చంపేసి దాని నుంచి వచ్చిన మాంసాన్ని జట్కా మాంసం అన్నారు. హిందువులు తమ ఆహార ఆచారాలకు కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా హలాల్ మాంసాన్ని తినం అని ప్రతిజ్ఞ చేయాలని తన మద్దతుదారులను గిరిరాజ్ సింగ్ కోరారు. హిందువులు హలాల్ మాంసాన్ని తిని తమను తాము భ్రష్టు పట్టించుకోకూడదంటూ కేంద్రమంత్రి హితవు పలికారు. ఎల్లప్పుడు జట్కా మాంసం తినేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కేవలం జట్కా మాంసాన్ని అమ్మేందుకు రిటైల్ ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసే కొత్త వ్యాపార మార్గాల వైపు మళ్లాలని వ్యాపారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ విషయంపై కొన్ని వారాల క్రితమే బిహార్ సిఎం నితీష్‌కుమార్‌కు కూడా గిరిరాజ్ సింగ్ లేఖ రాశారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ లాగా హలాల్ అని లేబుల్ చేసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. హిందువులు ఖాళీ సమయాల్లో సాయంత్రం పూట దేవాలయాన్ని సందర్శించాలని స్థానికులకు సూచించారు.

ఇక పార్లమెంట్‌లో భద్రతా వైఫలం కుట్ర వెనుక ఉన్నదెవరో త్వరలో బయటపడుతుందని గిరిరాజ్ సింగ్ తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడి.. రైతుల ఉద్యమం లాంటిదేనని పేర్కొన్నారు. ఇందులోకూడా టూల్‌కిట్ గ్యాంగ్ హస్తం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై విచారణ జరుగుతోందని.. ఘటనకు కారణమైన వాళ్లు ఎవరో త్వరలో తేలుతుందని పేర్కొన్నారు.

రైతుల ఉద్యమ సమయంలో టూల్‌కిట్ గ్యాంగ్ ఎలా బయటపడిందో అలాగే పార్లమెంట్ ఘటన వెనుక ఉన్నదెవరో త్వరలో తెలుస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సిఎంకు మరోసారి ఇడి నోటీసులు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణ కోసం ఈ నెల 21న తమ ముందు హాజరుకావాలని ఇడి తన నోటీసులలో పేర్కొన్నది.

కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ ఈ కేసులో అరెస్టయ్యారు. సిఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే ఈ కేసులో ఒకసారి విచారించగా ఇప్పుడు మరోసారి నోటీసులు పంపింది.

## ఆత్రేయపురం మండలంలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలు.

**ఆత్రేయపురం, డిసెంబర్ 18( ప్రభాతవార్త)**



ప్రసిద్ధ దేవాలయాలకు నిలయమైన ఆత్రేయపురం మండలం లో సోమవారం సుబ్రహ్మణ్యేశ్వర షష్టి, తీర్థం వేడుకలు అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ప్రధానంగా సంతానాన్ని ప్రసాదించే ఆత్రేయపురం శ్రీ వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో తెల్లవారుజాము నుంచి భక్తుల కోలాహలం గా ఉంది. ఈ ఆలయంలో పురాతన పుట్టకు భక్తులు పూజలు నిర్వహించి, ఆలయంలో స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ య లమర్తి నాగబాబు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి విచ్చేసిన పెద్ద సంఖ్యలో భక్తులకు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు ఉచిత అన్నసమారాధన, ప్రసాదాల పంపిణీకార్యక్రమాలకు సహకరించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తుల కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘ నాయకులు యలమర్తి వెంకటేశ్వరరావు( బాబ్జి), వెచ్చ గోపాలకృష్ణ, పులవర్తి సూర్యనారాయణ, అద్దేపల్లి సుబ్రహ్మణ్యం, పేరూరి రామారావు,దండు పెద్దబ్బాయి సోదరులుతదితరులు పాల్గొన్నారు.అలాగే ఆత్రేయపురం మండలం పేరవరం,వాడపల్లి, ర్యాలీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాల వద్ద సష్టి తీర్థం వేడుకలు నిర్వహించారు. ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో షష్టి తీర్థాలలోపోలీసులు శాంతిభద్రతలు అదుపునకు కృషి చేశారు.



## అశేష జనవాహిని మధ్య బిక్కవోలు షష్టి మహోత్సవం

### స్వామివారిని దర్శించుకొన్న లక్షలాది మంది భక్తులు

### విశేష ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ

**బిక్కవోలు ప్రభాత వార్త డిసెంబర్ 18.**

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు లో వేంచేసి ఉన్న గోలింగేశ్వర స్వామి ఆలయం లో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి సందర్భంగా ఈ రోజు తెల్లవారు జాము నుండి భక్తుల రద్దీ మొదలయింది. దేశ వ్యాప్తంగా పేరు గాంచిన అతి పురాతన దేవాలయం గా ఈ ఆలయం కు పేరుంది. నమ్మి కొలిచిన వారి పాలిట కొంగు బంగారం లా సుబ్బారాయుడు కాపాడుతూ ఉంటాడని భక్తుల నమ్మకం.సంతానం లేని వారు ఈ ఆలయం ను దర్శించి నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు చేసి గుడి చుట్టూ పొర్లు దండాలు పెట్టి సంతాన ప్రాప్తి పొందుతారు. బిక్కవోలు పరిసర ప్రాంతాలే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకొంటారు. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు వచ్చి స్వామి వారిని దర్శించుకొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి ఆది లక్ష్మి దంపతులు స్వామి ని దర్శించుకొని ఏర్పాట్లు ను పరిశీలించారు. బిక్కవోలు ఎస్ ఐ బుజ్జి బాబు నేతృత్వం లో పోలీస్ లు అనుక్షణం భక్తుల కు ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ జరిపారు.దేవాదాయ శాఖ ఏర్పాట్లు పై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రొంగల అప్పాజీ, పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), బుద్దాల కన్నారావు, మురళీకృష్ణ రెడ్డి, , తాళ్ల వీర రాఘవరెడ్డి, బుద్దాల శ్రీను, యామన దుర్గారావు, గువ్వల సత్తిరెడ్డి, జంగా గంగాధర్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు బృందాలు గా ఏర్పడి భక్తుల కు సౌకర్యలు కల్పించడం చేశారు.శ్రీ శారదా రామ కృష్ణా సమితి పెద బ్రహ్మదేవం వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లల కు పాలు పంపిణీ చేశారు. బిక్కవోలు వంతెన మొదలు దేవాలయం ప్రాంగణం అంతా భారీ విద్యుత్ దీపాల అలంకరణ తో ముంచెత్తారు. రాత్రికి భారీ బాణా సంచా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు.





## ఓటుపై అవగాహన కోసం..

### -21న రంగవల్లుల పోటీలు

### -కమిషనర్ నాగ నరసింహారావు వెల్లడి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 18(ప్రభాతవార్త):**



'ఓటు'హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈనెల 21వ తేదీ గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన సోమవారం నగరపాలక సంస్థ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్ లో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులు కూడా అందిస్తామన్నారు. ఓటు నమోదు చేసుకోవడం నుంచి ఓటు హక్కు వినియోగం వరకు ప్రజల్లో అవగాహన కల్పించేలా వేసే ఉత్తమ రంగవల్లులను న్యాయ నిర్ణేతలు బహుమతులకు ఎంపిక చేస్తారన్నారు. పోటీలలో పాల్గొనే మహిళలు అవసరమైన రంగులు, ముగ్గులు వారే తెచ్చుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన మహిళలు ఈనెల 20వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటల లోపుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని కమిషనర్ చెప్పారు. ఇందుకోసం మొబైల్ నెంబర్ 18004255990 నెంబర్ ను సంప్రదించవచ్చునన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు పోటీలలో పాల్గొవాలని కమిషనర్ కోరారు. టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని ఓడించే సత్తా అంగన్వాడీలకుంది

### -కాకినాడ ఆర్డీవో కార్యాలయ ధర్నావద్ద ఎమ్మెల్సీ ఐవి

### -తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

తెలంగాణ కంటే అదనంగా చెల్లిస్తానని జగన్ ఇచ్చిన హామీ ఆర్థిక అంశం అయినప్పుడు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆర్థిక డిమాండ్లు తప్ప అన్ని పరిష్కరిస్తామనడంలో అర్థంలేదని అంగన్వాడీల ఆర్డిఓ ఆఫీస్ ధర్నాలోపాల్గొన్న ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వన్ని విమర్శించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అంగన్వాడీలందరూ కాకినాడ ఆర్టీవో ఆఫీస్ వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఇళక్కియాకి వినతిపత్రం అందించారు.ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ %డ% యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె ప్రారంభమై ఏడు రోజులు గడుస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదని, తెలంగాణాలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అంగన్వాడీ టీచరుకు 18వేలు, ఆయమ్మకు 13500 చెల్లించాలని ఉత్తర్వులు విడుదల చేయడాన్ని స్వాగతించారు. ఆంధ్రా రాష్ట్రంలో మాత్రం నాలుగున్నర ఏళ్లుగా అధిక ధరలతో సతమతమవుతున్న అంగన్వాడీలు కనీస వేతనాలు చెల్లించమంటే జగన్ ప్రభుత్వం నిరాకరిస్తుందని, కావున రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి అంగన్వాడీలందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ సెంటర్ల అద్దెలు సైతం ఆయమ్మ, టీచరు తమ జీతాలలోంచి చెల్లిస్తూ పేదల పిల్లలకు పౌష్టికాహారం అందించే పనిని నిర్విరామంగా సాగిస్తున్నారని, జగన్ ప్రభుత్వం అద్దెలు చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెట్టి అంగన్వాడీ టీచర్ల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018లో అంగన్వాడీలకు చెల్లించే కేంద్ర వాటాలో వెయ్యి రూపాయలు పెంచుతానని ప్రకటించి ఆరేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి నేటికి చెల్లించలేదని, పైపెచ్చు ఐసిడిఎస్ బడ్జెట్ కేటాయింపులను కుదించి పేదల పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకి సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదరాజ సాంచి, నరాల శివ, కృష్ణమోహన్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





కె.సత్తిరాజు, జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, యు కొత్తపల్లి మండల సిఐటియు కన్వీనర్ సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు తదితరులు మద్దతుగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి రమణమ్మ, ప్రాజెక్ట్ నాయకులు జ్యోతి, ధనలక్ష్మి, నీరజ, తులసి, అమలావతి, వీరవేణి, వీరమణి, మేరీ సమాధానం, సుబ్బలక్ష్మి, చామంతి, రామా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యానంలో నీరుగారుతున్న ఉచిత గ్యాస్ పథకం

### హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ నిర్లక్ష్యపు సమాధానం

**యానం డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని నిరుపేదల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఉజ్వల ఫ్రీ గ్యాస్ పథకం యానాంలో నీరుగారిపోతుంది.యానాం హెచ్. పి గ్యాస్ కంపెనీ, డిస్ట్రిబ్యూటర్ రవణమ్మ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో యానం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. యానంలో దాదాపు 200 మంది వరకు ఉచిత కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకోగా కొంతమందికి మాత్రమే ఇచ్చి మరి కొంతమందికి సరైన సమాధానం ఇవ్వడం లేదు. కొంతమంది దరఖాస్తుదారులు ఈ విషయంపై యానం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజుని సంప్రదించగా దరఖాస్తుదారులను తీసుకుని బిజెపి ప్రెసిడెంట్ హెచ్.పీ గ్యాస్ ఆఫీసుకు వెళ్లగా సిబ్బంది నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఫోన్లో డిస్ట్రిబ్యూటర్ రమణమ్మని వివరణ కోరగా ఆమె నుండి నిర్లక్ష్యపు సమాధానం రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్.పీ గ్యాస్ కంపెనీ పై పలు ఆరోపణలు వస్తున్నాయి.ఈనెల 23న కేంద్రమంత్రి ఎల్ మురుగన్ రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి యానంలో పర్యటించనున్నారు. యానంలో హెచ్.పీ గ్యాస్ లో జరుగుతున్న అక్రమాలపై భారత ప్రభుత్వానికి, కేంద్రమంత్రి ఎల్ మురుగన్ ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సబ్బతి లోకేష్, శ్యామ్ మరియు బీజేపీ మండల సభ్యులు పాల్గొన్నారు.




## ఐటీ అధ్యక్షురాలిగా కృష్ణప్రియ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షురాలిగా బీర కృష్ణప్రియ నియమితులయ్యారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదంతో పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఈ నియామకాన్ని ప్రకటించింది. మహిళలపై లైంగిక వేధింపుల నియంత్రణా కమిటీ ( పోష్ ) కమిటీ సభ్యురాలిగా కూడా కృష్ణప్రియ పనిచేస్తున్నారు. విద్యావంతురాలైన కృష్ణప్రియ పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర వహిస్తున్నారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సిఫార్సు మేరకు ఈ నియామకాన్ని ప్రకటించారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని కృష్ణప్రియ పేర్కొన్నారు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. తన నియామకం కోసం సిఫార్సు చేసిన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు,సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.

## జిల్లా ను కుష్ఠు రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు కృషి చెయ్యాలి

### :కలెక్టర్ డా. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా జిల్లా లోని ఆరోగ్య మహిళా కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి చర్మ వ్యాధులు మరియు నరములకు సంబంధిచిన అనుమానిత కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వీసీ హాల్లో జిల్లా కాలక్టర్ అధ్యక్షతన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లా లోని వార్డు ,గ్రామ సచివాలయాల పరిధిలో ఆశ కార్యకర్త,మగ వాలంటీరులు, ఆరోగ్య మహిళా కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేసి అనుమానిత చర్మ వ్యాధులు, నరములకు సంబంధిచిన కేసులను గుర్తించి వైద్య సహాయాన్ని అందించాలన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం భాగంగా డిసెంబర్ 27 నుంచి 2024 జనవరి 12 వ తేది వరకు నిర్వహించనున్న కుష్టువ్యాధి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. .కే .వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోని వైద్యాధికారులందరికీ శిక్షణ యిచ్చి ఈ కార్యక్రమముని విజయవంతం చేస్తామన్నారు. . జిల్లా లెప్రోసీ,ఎయిడ్స్,టిబి అధికారిణి డా. ఎన్. వసుంధర మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోని వైద్యాధికారులందరికీ పార మెడికల్ సిబ్బందికి,ఆశ కార్యకర్తలకు మరియు వాలంటీరులు మరియు ఎన్ఎల్ఈపి నోడల్ పర్సన్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగినదన్నారు..గతం లో జరిగిన రెండు కార్యక్రమములు మరియు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమునందు ఆరోగ్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారన్నారు. కార్యక్రమములో కూడా విజయవంతంగా నిర్వహించాలని ఎక్కువ అనారోగ్య కేసులను గుర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మాధవీలత జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, జిల్లా ఎస్ పి. జగదీష్, మున్సిపల్ కమీషనర్ దినేష్ కుమార్, కుష్ఠు వ్యాధి నిర్ములనపై నిర్వహించే అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీ సీ సీ బి చైర్మన్ ఆకుల వీర్రాజు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి ఎమ్.సందీప్ డీపి ఓ జె.సత్యనారాయణ డిపి ఆర్ ఓ ఐ కాశయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ పి డి ఐ సి. డి. ఎస్ కె.ఎస్. ఆర్ వి ఎస్ ఎన్ ఎల్ విజయ కుమారి, జిల్లా ఆశా ప్రతినిధి ఎమ్.అర్జునరావు, డి పి ఎమ్ ఓ సిహెచ్.అభిషేక్ రెడ్డి, కె.వీరలక్ష్మి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవిఎం మిషన్ స్క్రీన్ పనితీరు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన.

**ఆలమూరు డిసెంబర్ 18, (ప్రభాత వార్త):**

ఓటరుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవడం వ్యక్తిగత బాధ్యతని, ఈవీఎం పరికరం వినియోగంపై సామాన్య ప్రజానీకం అవగాహన కలిగి ఉండాలని ఆలమూరు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తాసిల్దార్ ఐపి శెట్టి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి పంచాయతీ కార్యాలయం వద్ద నమూనా ఈవిఎం మిషన్ స్క్రీన్ పనితీరుపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ ఈవీఎం పరికరానికి అనుసంధానమై 15 మంది పోటీలో నిలబడే అభ్యర్థుల గుర్తులతో కూడిన కీప్యాడ్ ఉంటుందని, ఆ యొక్క అభ్యర్థి గుర్తు చూసుకుని మీట నొక్కాలని అన్నారు. మీట నొక్కిన అనంతరం ప్రక్కనే ఉన్న స్క్రీన్ డిస్ప్లే పై చూసుకోవాలని అన్నారు. అభ్యర్థుల జాబితా 15 మంది కంటే ఎక్కువగా ఉన్న యెడల రెండవ జాబితాతో కూడిన మరో కీప్యాడ్ ఏర్పాటు చేస్తారని అన్నారు. ఓటు హక్కు కలిగిన వారు తప్పనసరిగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మనలను పాలించే ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం మనకు ఉందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా నమూనా ఈవిఎం పరికరాన్ని ఇక్కడ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి ఓటు హక్కును ఈవిఎం ద్వారా ఎలా ఓటు వెయ్యాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నమూనా మిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జానకి రామయ్య, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఎన్ రాజేష్, వీఆర్వోలు సూర్యప్రకాశ్, జ్యోతి, పలువురు సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజలతోపాటు వాలంటీర్లు పాల్గొన్నారు



# కొత్తూరు సెంటర్ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం ఇంకెప్పుడు.

## రవికుమార్ ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్

**ఆలమూరు డిసెంబర్ 18, (ప్రభాత వార్త):**

ఆలమూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకుని పదిహేను సంవత్సరాలు దాటినప్పటికీ కళాశాల అభివృద్ధిని పట్టించుకునే నాథుడే లేడు, ఇంకా ఎన్నాళ్ళు ఇలా, ఎప్పుడు పడిపోతుంది తెలియని దుస్థితి కాలేజీ లో విద్యార్థులు ఎన్నాళ్ళు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చదువుకుంటారు, ఎవరికైనా ప్రమాదం జరిగే వరకు ఈ ప్రభుత్వం కళ్లు తెరవదా , నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేస్తాం అని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప అమలు చెయ్యదా ప్రభుత్వ కాలేజీలు ఇలా ఉంటే విద్యార్థులు ఎందుకు చేరతారు, అప్పులు చేసి అయిన ప్రైవేట్ కళాశాలలో చేరుతున్నారు, అడ్మిషన్ లు లేవని నెపం చూపించి కాలేజీలు మూసివేయ్యాలని ప్రభుత్వం చూస్తుంది, ఈ విధంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని కనుమరుగు చేయాలని చూస్తుంది ఈ ప్రభుత్వం..ఈ విద్యా సంవత్సరం లోనే ఆలమూరు జూనియర్ ప్రభుత్వ కాలేజీని ఆధునీకరించి తద్వారా విద్యార్థులు అడ్మిషన్లు పెరిగేలా చేయాలని , కాలేజీ సరిహద్దులు సర్వే చేయించి ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని కళాశాలకి అప్పచెప్పాలి, కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి, విద్యార్థులకు ఆట స్థలం ఆడుకోవడానికి అనుకూలంగా తయారు చేయాలి, పెట్ పోస్ట్ భర్తీ చేయాలి, కళాశాలకి సెషన్ విధానం రద్దు చేసి ఉదయం తొమ్మిది గంటలనుండి, మధ్యాహ్నం నాలుగు గంటలవరకు నడిచేలా చర్యలు తీసుకోవాలి, అలాగే మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలి, ఖాళీగా ఉన్న స్వీపర్, వాచ్మెన్ పోస్టు భర్తీ చేయాలి. చెయ్యని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో.కన్వీనర్ వెంకట్,కుమార్, సాయి కుమార్, భాను కార్తిక్, సతీశ్,సందీప్,గణేష్,అంజలి, లావణ్య,మరికొంతమంది విద్యార్థులు విద్యార్థినిలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.




# విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత ఏఇఇ శ్రీనివాసరావు

**కాకినాడ రూరల్,డిసెంబర్18(ప్రభాతవార్త):**

విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు అవసరం అయిన మేరకు కరెంటును వాడాలని, విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని డి8 సెక్షన్ ఏ ఇ ఇ ఎం శ్రీనివాసరావు కోరారు.సర్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్తును ఆదా చేయాలని, ఒక యూనిట్ విద్యుత్ పొదుపు చేయడం వల్ల రెండు యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యుత్ అదా పై రాత పరీక్షను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఆర్ పి కుమార్, సర్పవరం లైన్ మాన్ సత్యనారాయణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



# విన్నూత్న రీతిలో అంగన్వాడీల నిరసన.

**మామిడికుదురు.డిసెంబరు18 ప్రభాతవార్త.**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక రిలేదీక్షలు సోమవారం ఏడవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు నోటిలో పచ్చగడ్డి పెట్టుకుని విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.



# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఘనంగా పాల కావిళ్ళ సంబరం.

**మామిడికుదురు.డిసెంబరు18 ప్రభాతవార్త.**

సుబ్రహ్మణ్య షష్టి తీర్థ మహోత్సవం సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. బి.దొడ్డవరం గ్రామంలోని బాల సుబ్రహ్మణ్య స్వామి వారికి పాల కావిళ్ళ సంబరం ఘనంగా నిర్వహించారు.శిరస్సులపై మహిళలు పాల బిందెలు పెట్టుకుని ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు.మండల పరిధిలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాల వద్ద షష్టి తీర్థాలు జరిగాయి.భక్తులు ఆలయాల్లో పూజలు నిర్వహించి,స్వామికి అత్యంత ప్రీతికరమైన ఆవు పాలతో అభిషేకాలు చేయించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద అన్న సమారాధనలు జరిగాయి.



# అమృత లింగేశ్వరునికి జలాభి షేకార్చనకు ఘనంగా ఏర్పాట్లు.

**మామిడికుదురు.డిసెంబరు18 ప్రభాతవార్త.**

వైనతేయ గోదావరి నదీ తీరం అప్పనపల్లి లో కొలువు తీరిన శ్రీ ఉమా అమృత లింగేశ్వరునికి ఈనెల 27వ.తేదీ బుధవారం 108 బిందెలతో జలాభిషేకార్చన, పంచామృత అభిషేకార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ శివ కేశవ భక్త బృందం సభ్యులు సోమవారం తెలిపారు.మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం శివుడు ఉద్భవించిన రోజును పురస్కరించుకుని ఈ పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.2005 సం. నుండి ఈ పూజా కార్యక్రమాలు ప్రారంభించామని ఇప్పటికి 18 సం.లు.పూర్తి అయ్యాయని 19వ.ఏడాది 108 బిందెలతో జలాభిషేకానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం సంధర్భంగా ప్రథమ వార్షికోత్సవం పురష్కరించుకుని మండల కేంద్రమైన కరప లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 51 అడుగుల విగ్రహం వద్ద చిక్కాల దొరబాబు,చిక్కాల సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆద్వర్యంలో ఘనంగా షష్ఠి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ్య శ్రీపీఠం పరిపూర్ణానంద స్వామి విచ్చేసి పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.రామచంద్రపురం నుండి కాకినాడ వరకూ పరిసర ప్రాంతాల ప్రజలందరూ స్వామివారి షష్టి మహోత్సవ కార్యక్రమానికి వేలాది మంది విచ్చేసి భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పంతం నానాజీ, రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదం సెట్టి శ్రీదేవి శ్రీధర్ , కరప జెడ్పీటీసీ యాళ్ల వెంకట సుబ్బారావు, కరప ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, కాదా వెంకటరమణ, పెంకే బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, పిసంగి ఆదినారాయణ, కడలి ఈశ్వరి, ముత్యాల జయ, బుంగ రాజు, దేగల సతీష్, చింతపల్లి బన్నీ, తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి తీర్థం..

## స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

**అంబాజీపేట,డిసెంబర్ 18, ప్రభాతవార్త..**

వల్లి,దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. మండలంలోని మాచవరం,పుల్లేటికుర్రు, ఇరుసుమండ, వాకలగరువు, కోఠీవారి అగ్రహారం గ్రామాలలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల షష్టి తీర్థం సోమవారం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. వేకువ జామునుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ ముడుపులు, మొక్కుబడులు తీర్చుకున్నారు. మాచవరంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గోకవరపు సత్యనారాయణమూర్తి, వారి కుమారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను సత్యసాయి సేవా సమితి సభ్యులు భక్తులకు అందించారు. తీర్థం జరిగే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంబాజీపేట ఎస్సై ఎ.చైతన్యకుమార్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



# ప్రజారారోగ్యానికి పెద్దపీట..

## ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట,డిసెంబర్ 18, ప్రభాతవార్త..**

ప్రజారారోగ్యానికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం పై సోమవారం నిర్వహించిన ఆరోగ్య సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సును అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు ఆరోగ్య సిబ్బంది తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ 2024 జనవరి ఒకటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాలుపై దిశా నిర్దేశం చేశారన్నారు. ప్రతి పేద కుటుంబం ఒక ఏడాది కాలంలో 25 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మట్టా పార్వతి, విత్తనాల దుర్గాభవాని, ఎంపీడీఓ కె.సత్యనారాయణమూర్తి, వైద్యాధికారులు వి.గౌతమి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యానంలో జిప్మెర్ వైద్య సేవలు ప్రారంభం

**యానం డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో కేంద్రప్రభుత్వ నిధులు కోట్లాది రూపాయిల ఖర్చుతో యానాం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిర్మాణం చేసిన జిప్మెర్ మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ ఆసుపత్రి ద్వారా సోమవారం నుంచి అవుట్ పేసెంట్ వైద్యసేవలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జిప్మెర్ వైద్యబృందం, వైద్యసిబ్బంది, సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో జ్యోతి వెలిగించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులకు స్వాగతం పలికారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రస్తుతం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు.మొదటిరోజు ఔట్ పేషెంట్లు 42 మంది వచ్చారన్నారు. ప్రస్తుతం మెడిసిన్, ఎముకలు, ప్రసూతి, గైనకాలజీ విభాగాల సేవలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిప్మెర్ వైద్యులు నోడల్ ఆఫీసర్ డాక్టర్ దీలీప్ మౌర్య. చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆనంద్ రాజ్, డాక్టర్ పార్వతి తదితరులు ఉన్నారు. సెంట్రల్ పిడబ్ల్యుడి శాఖ చీఫ్ ఇంజనీర్ ఎం వి రావు, ఏఇ కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# యానంలో ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**యానం డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం యానంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యానంలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెల్లవారుజామున నాలుగు గంటలకు సహస్రనామార్చన అనంతరం భక్తులకు దివ్యదర్శనం,తీర్థ మహోత్సవం జరిగింది.తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయం వెలుపల బారులు తీరారు. కనకలపేట, గణపతి నగర్ లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ధర్మకర్త కవల గణపతి రావు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం మూడు గంటల నుండి సుబ్రహ్మణ్యస్వామిని గ్రామోత్సవం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కవల కోటేశ్వరరావు, కవల తిరుమల నాయుడు,కోన వెంకన్న, కోరుకొండ గంగరాజు, కొప్పిశెట్టి వెంకన్న, బంధన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బత్తుల గెలవాలి... రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి కావాలి..

-ఎన్నికల సమర శంఖారావం పూరించిన "బత్తుల"

-20 వ తేది నుండి మహాపాదయాత్ర

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ గెలుపొందాలని నియోజకవర్గంలోని రాజానగరం,కోరుకొండ, సీతానగరం మండలాలలోని పలు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో నినదించారు.సోమవారం గెలుపే లక్ష్యంగా ఎన్నికల రణరంగానికి కార్యాచరణను జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ ప్రకటించారు.రాజానగరం నియోజకవర్గం మండల కేంద్రమైన కోరుకొండలో బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం మండలం వంగలపూడిలో తోట పవన్ కుమార్, రాజానగరం మండలం చక్రద్వారబంధంలో తోట ప్రత్యూష దేవి ఒకేసారి మూడు మండలాల్లో మూడు గ్రామాల్లో ఒకే రోజు ఒకే సమయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "జనంలోకి జనసేన" "మహాపాదయాత్ర" ఈనెల 20 వతేది బుధవారం మద్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిగిన పాదయాత్రలో ఇంటింటా పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.ఇప్పటినుండి జరగబోయే "పాదయాత్ర"లో సమస్యలు తెలుసుకోవడంతో పాటు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన -తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం. దుర్మార్గపు పరిపాలనను తరిమేద్దాం. దౌర్జన్య కాండను అంతమొందిద్దాం. బెదిరింపులు, బాధింపులు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్, దోపిడీ దారుల నుండి రాజానగరం నియోజకవర్గ ప్రజానీకానికి విముక్తిని కలిగిద్దాం.అంటూ జనసైనికులు నినదించారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొని 20 వ తేది నుండి జరిగే మహాపాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ముగ్గుళ్ల సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన బత్తుల దంపతులు రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం ముగ్గుళ్ల గ్రామంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణ





మహోత్సవానికి రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ,జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణనికి పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ బత్తుల దంపతులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, ముగ్గుళ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైకో పాలన వద్దు.. టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వమే ముద్దు..

## మల్లేపల్లిలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు

**గండేపల్లి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

సైకో పాలన వద్దు.. టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వమే ముద్దు అని వైఎస్సార్ పార్టీ నుండి టిడిపిలో చేరిన పలువురు ముక్త కంఠంతో పలికారు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నీలకుండీలపేట చెందిన వల్లభ శెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీకి రాజీనామా చేసి జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని ఒక్కసారి జగన్మోహన్ రెడ్డి మొహం చూస్తే అర్థమవుతుందని రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తుంటే ఎమ్మెల్యేలపై వేటు వెయ్యడం గులిగింతపూస తన కింద ఉన్న నలుపు చూసుకోకుండా నా అందం చూడండి అన్నట్టుగా ఉందని ప్రజల్లో జగన్ పై వ్యతిరేకత ఉంటే దాన్ని కప్పు పుచ్చుటానికి ఎమ్మెల్యేలపై వ్యతిరేకత అంటూ ఎమ్మెల్యేల సీట్లు తప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని ప్రజా పాలన, అభివృద్ధి సంక్షేమ సమపాళ్ల లలో అందించే ప్రభుత్వం రాబోతుందని దీనికి ప్రతి ఒక్కరూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, బొల్ల%శీ%రెడ్డి రామకృష్ణ, తెలగ రెడ్డి వీర భద్రరావు, దాపర్తి సీతారామయ్య, కాటేపల్లి భద్రరావు తదితరులు పాల్గొన్నారు



# పేదల ఆకలి తీరుస్తున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్

**గండేపల్లి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి అన్నదానం నిర్వహించడం విధితమే. కంది తాతాజీ, కొత్తూరు బంకు యజమాని శ్రీనివాస్ కలిసి రెండవ సోమవారం వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను పేదలకు మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, వడ్డించారు. గత ప్రభుత్వంలో పేదవారి ఆకలి తీర్చాలని దృఢ సంకల్పంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఐదు రూపాయలకే భోజనం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్ రద్దుచేసి పేదల నోటి కాడ అన్నం లాగిన ఘనత ఈ సైకో జగన్ రెడ్డికి చెందుతుందని మళ్లీ జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, చింతల ఈశ్వరుడు , దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తొమ్మిదో వార్షికోత్సవం..

## భారీ ఊరేగింపుతో పాల కావిడి మహోత్సవం

**కాకినాడ రూరల్,డిసెంబర్ 18(ప్రభాతవార్త):**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీ హరిద్ర గణపతి సహిత శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించుకొని స్కంద షష్ఠి మహోత్సవం మాదారపు సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాదారపు తాతాజీ నేతృత్వంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోకా నరసింహారావు సునీత దంపతులచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. మంగళ వాయిద్యాలు నడుమ భారీ ఊరేగింపుతో గ్రామంలో పాల కావిడి సేవతో ఊరేగింపు నిర్వహించారు. జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం నానాజీ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పిల్లారిశెట్టి రాజేశ్వరి, మాజీ ఎంపిటిసి ముద్దన శ్రీనివాసరావు,ఆకుల వెంకటరమణ, తలాకం సత్యనారాయణ, కుర్ర చంటిబాబు, కొల్లం శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎండిఓ సత్యవతి, తాతాజీ యూత్ సభ్యులు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ఆదిత్య లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే

**గండేపల్లి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**



భారతదేశం అంతటా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే కు ప్రతిష్ఠాకరమైన 47 నోడల్ కేంద్రాలలో ఒకటిగా ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు స్థానం దక్కడం గర్వంగా ఉంది అని ఆదిత్యా విద్యాసంస్థలు వైస్ చైర్మన్. డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఎఐసిటిఇ నిర్వహించిన ఈ దేశవ్యాప్త ఈవెంట్, వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా ఉన్న వినూత్నమైన ఆలోచనలు కలిగిన యువ ఇంజనీర్లు విజ్ఞాదాయక ఆలోచనలకు,ఆవిష్కరణలకు వేదికగా నిలిచేందుకు ఆదిత్య సిద్ధంగా ఉందన్నారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే గ్రాండ్ ఫినాలేలో 27 జట్లు పాల్గొంటాయని ఒక్కొక్కటి 5 సమస్య ప్రకటనలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాయని. సమస్య ప్రకటనల వైవిధ్యం పాల్గొనేవారిని విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించడం సమాజంపై ప్రభావాన్ని చూపే సామర్థ్యంతో సృజనాత్మక పరిష్కారాలను కనుగొనడానికి వారి నైపుణ్యాలను వర్తింపజేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం 19 వతేది ఉదయం 8 గంటల నుండి ఆద్యంతం నిర్విరామంగా 36 గంటల పాటు జరగనున్నదని సతీష్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం శ్రీనివాస రెడ్డి,డీన్ జే.డి.వెంకటేష్,కార్యక్రమం కో.ఆర్డినేటర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో కోటి మట్టి శివలింగాల తయారీ

## పర్యవేక్షిస్తున్న జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి వన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా కుంభాభిషేకం కోసం కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతున్న విషయం విధితమే. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి కోటి మట్టి శివలింగాల తయారీ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక ప్రాంతాల నుంచి భక్తజనం తండోప తండాలుగా ఇర్రిపాక వస్తున్నారు. వారికోసం జ్యోతుల నెహ్రూ మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. జ్యోతుల నెహ్రూ దగ్గర ఉండి మరీ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ సతీమణి మణి, జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ, బస్వా సూర్యప్రకాశరావు, జ్యోతుల వీరభద్రరావు, అనేకమంది భక్తులు పాల్గొన్నారు.



# యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చెయ్యాలి..

**అంబాజీపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త..**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం చేయాలని పి.గన్నవరం నియోజవర్గ ఎస్సీ సెల్ విభాగం పిలుపునిచ్చింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిన్నం బాలవిజయరావు అధ్యక్షతన నియోజకవర్గ యస్సీ సెల్ సమావేశం మండలంలోని పుల్లేటికుర్రు వైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నారా లోకేష్ పెట్టిన యువగళం-నవశకం పాదయాత్ర 226 రోజులపాటు 97 నియోజకవర్గాల్లో సుమారు 2100 గ్రామాల్లో నిర్విరామంగా కొనసాగి, ఈనెల 20న విజయనగరం జిల్లా పోలిపల్లి లో నిర్వహించనున్న బహిరంగ సభకు నియోజవర్గ ఎస్సీ నాయకులు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో పి. గన్నవరం ఎమ్మెల్యే సీటును స్థానికులకే కేటాయించాలని సమావేశంలో పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ సమావేశంలో పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, నేదునూరి వీర్రాజు, చిట్టుగుళ్ళ కిషోర్, గోడా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# బద్దిరెడ్డి వంశీకులచే మహా అన్నదాన కార్యక్రమం.

**గోకవరం డిసెంబర్ 18. ప్రభాత వార్త**

గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన బద్దిరెడ్డి వంశీయులు ఫజుల్లాబాద్ శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం వద్ద గొప్ప అన్నదానం నిర్వహించారు. 5 వేల మంది పైగా ఈ అన్నదానంలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మహానదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఎంతో మహిమగల దేవుడని, కోరిన కోర్కెలు తీర్చే నిజ స్వరూపుడని, ఈ స్వామికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దేవస్థానం వద్ద బదిరెడ్డి వంశీకులు తరతరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని దానిని మేము కొనసాగించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బద్దిరెడ్డి వంశీకులైన అచ్చన్నదొర, శ్రీకృష్ణ, సర్పంచ్ అప్పన్నదొర,నాని, సుబ్బారాయుడు, ఫణి, మాజీ సర్పంచ్ రెడ్డమ్మ, అగ్రికల్చర్ చైర్మన్ నాగ వెంకటేశ్వరరావు, మెహర్ బాబా,పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్, సత్యనారాయణ చేతుల మీదుగా జరిగింది.



# జలజీవన్ మిషన్ పనులకు డ్వాక్రా సొమ్ములు వినియోగిస్తే ఊరుకొం..

## మండల పరిషత్తు ప్రజాప్రతినిధులు ధ్వజం.

**రాజవొమ్మంగి, డిసెంబరు 18,ప్రబాతవార్త**

జలజీవన్ మిషన్ పనుల్లో మహిళలను భాగస్వామ్యులు చేయడం మంచిదే కానీ, డ్వాక్రా సొమ్ములు పనులకు వినియోగిస్తే ఊరుకోమని ఎంపీటీసీలు గొల్లపూడి పెద్దిరాజు,మీనవల్లి సుబ్బారావులు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం యం పి పి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఆర్ డబ్ల్యూ యస్ ఏఇ సీతారాం నాయక్ మాట్లాడుతూ మండలాల్లో 56 జలజీవన్ మిషన్ పనుల్లో 30 టెండర్ల ద్వారా, మరో 20 పనులు మహిళలు భాగస్వామ్యంతో చేయడం జరుగుతుందని తెలిపారు. స్పష్టంగా పనులపై చెప్పాలని యం పి పి గోము వెంకటలక్ష్మి ఏఇ ని అడగడం జరిగింది. ప్రస్తుత పనులకు టెండర్లకు రావడం లేదని ఏఇ అన్నారు. రాష్ట్రస్థాయి అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు రాలేదన్నారు. బడ్జెట్ రావాలని ఏఇఓ అన్నారు. జలజీవన్ పనులకు డ్వాక్రా మహిళల కమిటీని తీర్మానం చేసి ఇచ్చామని ఎన్నికలు వచ్చేలోపు పనులు మొదలు పెడతారా అని పెద్దిరాజు అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాలను వినియోగంలోనికి తెస్తామని చెప్పి నేటికీ ప్రారంభించలేదని పెద్దిరాజు అన్నారు. గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు పూర్తి కాకుండా నిధులు కాజేసారని నేటికీ చర్యలు లేవని గడవకుర్తి, చెరుకుంపాలెం సర్పంచులు సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు అన్నారు. మీకు చేతకాక నిర్దారణ చేయలేక పోయారని లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఎద్దేవా చేశారు ప్రభుత్వం వద్దని డబ్బులు లేవని మీకు ఎలా తెలుసు అనే దాసరి నాగేశ్వరరావు ఏఇ ఇ ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ ఇంజనీర్ శాఖ ఏఇ వీరభద్రరావు మాట్లాడుతూ మహిళలు భాగస్వాములను చేయడం వల్ల డబ్బులు మిగిలి అభివృద్ధి పనులకు చేయడానికి దోహదపడుతుందని వివరణ ఇచ్చారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయిల ద్వారా జరిగిన పనులతో పాటు నాలుగేళ్లలో ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పాలని సర్పంచ్ చంద్రుడు అన్నాడు. వెలుగు ఏపీఎం ఆదినారాయణ మాట్లాడుతూ 860 మంది మహిళలకు రూ.6 కోట్ల 60 లక్షలు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంచార్జి ఏఇ,జె.వెంకట్రాజు ప్రభుత్వ పథకాల్లో ఇళ్ళ నిర్మాణ ప్రగతిని వివరించారు. లాగరాయి పి.హెచ్.సి డా. ఉషశ్రీ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో కంటి ఆపరేషన్లు గుర్తించిన వారికి జనవరి 30 తేదీ, ఫిబ్రవరి 6 తేదీన ఆపరేషన్లకు తీసుకొని వెళ్తామన్నారు. తుఫాన్ లో జరిగిన పంట నష్టం పై పరిహారాన్ని చెప్పాలని దూసరపాము యంపిటిసి నల్ల సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట నష్టం ఇవ్వడం జరుగుతుందని ఏఓ రమేష్ నాయుడు వివరించారు. సబ్ ప్లాన్ నిధులలో గిరిజన రైతులకు ఇచ్చిన బరకాలు స్ప్రేయర్లు సమాచారాన్ని గిరిజన ప్రజాప్రతినిధులకు చెప్పరా అంటూ కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయుడు ప్రశ్నించారు. హైవే పనులు వలన తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అన్నారు. ఉపాధి హామీ ప్రగతిని ఏపిఓ సురేష్ కుమార్ తెలిపారు. అంగన్వాడి పథకాలను సిడిపిఓ దేవమణి వివరించారు. ఈ సమావేశంలో యం పి పి గోము వెంకటలక్ష్మి యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు.తహశిల్దార్ వై వి సుబ్రమణ్యా చారి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, యం పి టి సి లు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, గొల్లపూడి పెద్దిరాజు, నల్లా సత్యనారాయణ ఆవుగడ్డ నిర్మలాదేవి, కానెం అచ్చియమ్మ, మీనవల్లి సుబ్బారావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, కుంజం జగన్నాథం, బూసరి సత్యనారాయణ, ఆగూరి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన సదస్సు.

**గోకవరం డిసెంబర్ 18. ప్రభాత వార్త**

గోకవరం ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం పేజ్ -2 జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోకవరం మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేజ్ టు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి ఒకటో తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీ యాప్, దిశా యాప్ లు, గ్రామ వాలంటరీ, ఏఎన్ఎంలు, సి హెచ్ ఓ డబ్ల్యు, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ఈ యాప్ ను డౌన్లోడ్ చేయించే బాధ్యత వీళ్ళందరూ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయం నందు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు, వైసిపి నాయకులు సుంకర రమణ, అచ్చుతాపురం సర్పంచ్ బి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీ రాంజీ ప్రత్యేక పూజలు

**గండేపల్లి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి పర్వదినం పురస్కరించుకుని జగ్గంపేట మండలం కాట్రావులపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట శ్రీరామ్ జీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గఫూర్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## తమ భూమిని తమకు అప్పగించాలని కోరుతూ రైతు సత్యం గంగాధర్ దంపతుల నిరాహార దీక్ష

**గోకవరం డిసెంబర్ 18. ప్రభాత వార్త**

తమకు చెందిన భూమి వేరే వాళ్లకు మా అనుమతి లేకుండా కలిపేసిన అధికారులపై చర్యలుతీసుకోవాలని సంవత్సర కాలంగా గోకవరం రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నపట్టించుకోకపోవడంతో తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షకు దిగిన సత్యం గంగాధర్ దంపతులు....గత ఆరు నెలల క్రితం ఇదే విషయంపై సంబంధిత వ్యక్తి సత్యం గంగాధర్ నిరసన దీక్షకు దిగడంతో అధికారుల అప్రమత్తమై సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేటికి పరీక్షరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నా భూమి నాకు ఇస్తూ ఇలాంటి పొరపాటులు చేసిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునే అంతవరకు దీక్ష విరమించేది లేదంటున్న సత్యం గంగాధర్ దంపతులు. ఈ విషయమై గోకవరం తాసిల్దార్ ఏ శ్రీనివాసులు ప్రజాకాంక్ష విలేఖరి వివరణ కోరగా సత్యం గంగాధర్ కు చెందిన భూమి వేరే వాళ్ళ భూముల కలిసిపోయినట్లు రికార్డులో ఉందన్నారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందిందని, భూమి కలిసిపోయిన వ్యక్తిని కబురు పెట్టడం జరిగిందని అతను వచ్చిన వెంటనే లోపాలను సరిచేసి సత్యం గంగాధర్ దంపతులకు చెందిన భూమిని త్వరలోనే గంగాధర్ కు అప్పజెప్పడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. తాసిల్దార్ చెప్పిన సమాచారం విన్నవెంటనే సత్య గంగాధర్ దంపతులు తమ దీక్షను విరమించారు.



## లోక శాంతికై సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక

### స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

**శంఖవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త**

సర్వ కార్యాలు నెరవేర్చే సుబ్రమణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కత్తిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఉంచి వేద పండితులు బలుసు అరుణ్ కుమార్ శర్మ వేమకోటి త్రినాథ్ శర్మ పండిత బృందం కల్యాణ వేడుక నిర్వహించారు . కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ పంచామృత అభిషేకం అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను ఎంపీటీసీ జిలకర విష్ణు సత్య దంపతులతో పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులుకు తెలియజేశారు. కళ్యాణం అనంతరం ప్రసాదాలను తలంబ్రాలను భక్తులకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో బాగంగా బుధవారం స్వామివారి శ్రీ పుష్పయాగం కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని కోరారు. స్వామివారిని ఎంపీపీ రాజబాబు జానకి దేవి దంపతులు ప్రతిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ దర్శించుకున్నారు వీరికి ఆలయ కమిటీ సభ్యులు చాలా స్వాగతం పలికారుఅనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి మేళతాళాలు కోలాటం మధ్య శ్రీ బాల షణ్ముఖ యువ సైన్యం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో భారీ బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోభక్తులు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## నేడు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉచిత గ్యాస్ పంపిణీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాత వార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు 264 మందికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా లబ్దిదారులకు గ్యాస్ స్టవ్, బండలను అందించడం జరుగుతుందని మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పకుండా పాల్గొనాల్సిందిగా రామకృష్ణ కోరుచున్నాము

## మందపల్లి శనీశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 18 (ప్రభాత వార్త) :**

కొత్తపేట మండలం మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 130 రోజులకు ప్రధాన హుండీల నుంచి రూ. 5,51,696, అన్న ప్రసాద ట్రస్టుకు రూ. 16,500, శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం హుండీల నుంచి రూ. 25,514 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్, కార్యనిర్వణాధికారి కె. విజయలక్ష్మి తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారులు ఎం. రాధాకృష్ణ, ఎన్.వి.ఎన్.ఎస్.వి. ప్రసాద్ రాజు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాధు చెంచయ్య, అడపా వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా వాలంటీర్లు పాల్గొన్నారు.





## డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

### -కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

### -ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన

### -కలెక్టర్ డాక్టర్ కృతీకా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

సోమవారం తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్.2 ను ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతీకా శుక్లా, ఎస్పీ ఎస్ .సతీష్ కుమార్ , ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా మంచి ఆరోగ్యంగా ఉండాలన్న గొప్ప ఆలోచనతో మన రాష్ట్రంలోని అందరికీ అత్యున్నత స్థాయి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందాలనే తలంపుతో నిరంతరం వినూత్న సంస్కరణలు, వినూత్న మార్పులు ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. దేశ చరిత్రలోనే మొదటిసారి ఆరోగ్యశ్రీలో చేయించుకునే చికిత్సలకు 25 లక్షల రూపాయలు వరకు పెంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి ఆరోగ్యశ్రీ భరోసా, ప్రతి గుమ్మానికి ఫ్యామిలీ డాక్టర్, ప్రతి పల్లెకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ముందుకు వేళు తున్నా మన్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో గణనీయమైన మార్పులకు నాంది పలుకుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ అమలుచేయడం జరుగుతుందని అన్నారు. అందరికి సులభంగా వాడుకునేందుకు, మరింత మందికి లబ్ధి చేకూర్చేందుకు ఆరోగ్యశ్రీ యాప్ తీసుకురావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పురోగతిలో ఉన్నందున, పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఏపీ ప్రభుత్వం పని చేస్తోందని,క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ కార్డులు, లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్‌లో పొందుపరిచిన ఆరోగ్య సమాచారం, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన ఐడి తో కూడిన వివరాలు అందులో పొందుపరచి ఉంటాయనీ తెలిపారు. ఈ స్మార్ట్ కార్డులు ప్రతి ఇంటికి చేరేలా చూసేందుకు ఇంటింటికీ పంపిణీ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందనీ, సమగ్ర ఆరోగ్య వివరాలను చేర్చడం వలన అతని ఆరోగ్యం వివరాలన్నీ కూడా ఆ కార్డులోనే నిక్షిప్తమై ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జనవరి 1 నుండి అన్ని గ్రామాలలో ఈ కార్డులు పంపిణీ కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు . ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ %ఇ% హెచ్ ఒ డాక్టర్ జె. నరసింహ నాయక్ ,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాధాకృష్ణ , జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి , డి సి హెచ్ ఎస్ డాక్టర్ స్వప్న , డి ఐ ఓ డాక్టర్ కే . రత్న కుమార్, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారి డాక్టర్ రమేష్ , పలువురు డాక్టర్లు , వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## కారుణ్య నియామకాల కింద తొమ్మిది మందికి ఉద్యోగాలు

### -నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

### డా కృతికాశుక్లా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**డిసెంబర్ 18 (ప్రభాతవార్త)**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు సోమవారం జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద తొమ్మిది మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వీరిలో ఒకరికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులోని బాధిత కుటుంబ సభ్యునికి ఉద్యోగ నియామక పత్రం అందించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం తొమ్మిది మందిలో ఐదుగురికి జూనియర్ సహాయకులుగా, నాలుగురికి ఆఫీస్ సబార్డినేట్ గా నియామక పత్రాలు అందజేశామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వారిగా ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటి ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని కలెక్టరు ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, ఇన్చార్జి డీఆర్వో కె శ్రీరమణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జీఎస్ఎస్. శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప.గో జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షునిగా వెలగా

**గోపాలపురం డిసెంబర్ 18, (ప్రభాతవార్త):**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా గోపాలపురం మండలం, కోమటిగుంట గ్రామానికి చెందిన వెలగా శ్రీరామమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు శ్రీరామమూర్తికి ధ్రువపత్రాన్ని అందజేశారు. పలువురు ఆయన్ను అభినందిస్తూ శుభాకాంక్షలు చెప్తున్నారు. శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందన సత్కార సభను నిర్వహించి, ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీరామమూర్తి మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, నిరంతరం సేవలందిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు సమాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని శ్రీరామమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా గాదంశెట్టి శ్రీనివాసరావ్, మామిడి వెంకటేశ్వరరావులు వ్యవహరించగా.. కోన శ్రీనివాసరావ్, బొండడా రాంపండు, నాలం బాపిరాజు, వెత్స నారాయణ, విశ్వసరావు, నగరగంటి సత్యనారాయణ, కొల్లూరు సత్యనారాయణ, నుదురుమాటి శ్రీనివాస్, బొమ్మా మురళి, బొమ్మా సాయి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## జావెలిన్ లో స్వర్ణం సాధించిన గంగాదుర్గ ను ప్రసంగించిన కలెక్టర్

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త):**

ఈ నెల 1వ తేది నుండి 9 వ తేది వరకు థాయిలాండ్ లో జరిగిన ప్రపంచ డిజాబిల్ స్పోర్ట్స్ లో కాకినాడ జిల్లా నుండి అథ్లెటిక్స్ విభాగంలో ఇండియా తరపున మహిళల జావెలెన్ త్రో డిస్కస్ లో ప్రాతినిధ్యం వహించి బంగారు పతకము సాధించిన గాలిదేవర శివగంగాదుర్గ సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా నుంచి దేశం తరుపున ప్రాతినిధ్యం వహించడమే కాకుండా బంగారు పతకం గెలిచినందుకు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా శివగంగాదుర్గను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు ,అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ నారాయణ మూర్తి, జిల్లా డిసేబుల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు శివగంగాదుర్గను అభినందించారు.



## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత, జిల్లా ఎస్పీ పి జగదీష్, మున్సిపల్ కమిషనర్ కే దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డి ఆర్ ఓ జి నరసింహులు తో కలిసి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. మాధవీలత మాట్లాడుతూ స్పందనలో పెట్టి ప్రతి అర్జీని అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత కాలవ్యవధిలోనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలతో కూడిన వినతులను సమర్పిస్తున్నారని వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ రోజు ప్రజల నుంచి 171 అర్జీలను స్వీకరించామన్నారు. ఇందులో ఆన్ లైన్ 160 ఆఫ్ లైన్ 11 ఉన్నాయన్నారు. ఆయా శాఖలు వారీగా హోమ్ 40, సివిల్ సప్లై 37, రెవెన్యూ 34 , విభిన్న ప్రతిభవంతులు 14, పంచాయత్ రాజ్ రూరల్. డెవలప్మెంట్ 11, వైద్య ఆరోగ్య శాఖ 5, అర్బన్ డెవలప్మెంట్ 4,విద్యుత్, సచివాలయం, హౌసింగ్ 3 చెప్పున, వార్టర్ రిసోర్స్ 2,పశుశామవార్ధ శాఖ, విద్య, మైనారిటీ సంక్షేమం, రవాణా శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు సేవిస్తూన్నా, కలిగి ఉన్నా వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సివిల్ తగాదాలకు చెంది భూ వివాదాలకు దారి తీసే కేసులు నమోదు కోసం అర్జీలు రావడం జరుగుతొందని, సామరస్య చర్చలు ద్వారా పరిష్కారం చేసుకోవడం కేసు ఇరు పక్షాలు రాజీ పడడం వల్ల త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. స్పందనలో పోలీసు శాఖ కు వచ్చిన అర్జీలను సత్వర పరిష్కరించేండిసగా స్టేషన్ హౌజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, డీఆర్వో జి.నరశింహులు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు యం.భానుప్రకాష్ రెడ్డి, పి. సువర్ణ, డియంహెచ్ఓ డా. కె.వేంకటేశ్వరరావు, డిసిహెచ్ఓ డా. ఎమ్. సనత్ కుమారి, సీపీఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, డ్వామా పి.జగదాంబ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి,డి ఈఓ ఎస్. అబ్రహం, డి ఎల్ డిఓ పి. వీణాదేవి, సివిల్ సప్లై జిల్లామేనేజరు వి.నాగార్జున రెడ్డి, ఎస్ ఈ పి ఆర్ ఎ బి వి ప్రసాద్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకరరావు, డి ఎల్ డివో వి. శాంతమణి పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా ఇంటి స్థలాలంటూ నిరుపేదలకు ఆశలు!

## ఒక్కొక్కరి వద్ద రూ.200 తీసుకొని హద్దులతో 120 గజాల భూమి అప్పగింత

### జగిత్యాలకు భారీగా తరలివచ్చిన మహిళలు.. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

### ఏడుగురు సిపిఎం నాయకులపై కేసు నమోదు


మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలుపడంతో అనేకమంది మహిళలు తరలివచ్చి ధరఖాస్తు చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా గత మూడు నెలల నుండి సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఉచితంగా 120 గజాల ప్లాటు ఇస్తున్నామని తెలప డంతో జగిత్యాల జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అనేకమంది మహిళలు తరలిరాగా వారి వద్ద నుండి రూ.200 తీసుకుంటూ 120 గజాల ఇంటి స్థలానికి హద్దులపెట్టి వారి పేర్లు నమోదు చేసుకుంటు న్నారు. ఇట్టి విషయం తెలియడంతో సోమవారం జగిత్యాల జిల్లా నుండి కాక సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి మహిళలు సుమారు 5000 మంది వరకు జగిత్యాల చేరుకున్నారు. మొదట కలెక్టర్ కార్యాలయం అక్కడ పోలీస్ బందోబస్తు ఎక్కువగా ఉండడం చేత కలెక్టర్‌ను కలవలేకపోయారు. అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం ఒక్కొక్కరి వద్ద నుండి ధరఖాస్తులు తీసుకొని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు, గత మూడు నెలల నుండి ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రచారం చేయడంతో అనేకమంది తరలివస్తూ రూ.200 వారి వద్ద తీసుకొని 120 గజాల భూమి హద్దులు పెట్టి వారి పేరు నమోదు చేసుకుని వారికి అప్పగించడంతో ఆ స్థలంలో గుడిసెలు నిర్మించు కున్నారు. ప్రభుత్వం భూమి కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు 5000 పైన మహిళలు జగిత్యాలకు వచ్చి ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ, ధర్నా**

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆ ధార్‌కార్డులు, ధరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్‌రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహిళలు ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు. నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన ఏడుగురు సిపిఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# రవాణా, బిసి శాఖ మంత్రిగా పొన్నం బాధ్యతల స్వీకారం

### టిఎస్ఆర్టీసి, రవాణా శాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు సోమవారం ఆయన తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో వేద పండితుల పూజా కార్యక్రమంతో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పొన్నం టీఎస్ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటగా ఆర్టీసీ ఫైల్‌పై రూ.375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటిసంతకం చేశారు. మంత్రితో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసీకి 3వ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ.375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలుపై సంతకం చేశారు. అలాగే, అదే సంవత్సరానికి గాను రూ.162.50ను విడుదల చేస్తూ మరొక ఫైల్‌పై ఎల్. రాజ్యలక్ష్మి, హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌కు రూ.లక్ష మెడికల్ క్లెయిమ్ మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై సంతకం చేశారు. అలాగే, కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పండు బాబు కుటుంబానికి రూ.లక్ష పరిహారంకు సంబంధించిన ఫైల్‌పై కూడా పొన్నం సంతకం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పొన్నంను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణి ప్రసాద్, టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసి బస్సులు

### • జీరో టికెట్ జారీతో తేలిన లెక్క

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపిస్తోంది. గతంతో పోలిస్తే ప్రతీ రోజు 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మహిళలే అని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గింది. అయితే, ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయనున్నందున సంస్థకు అదనపు ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి ప్రతీ రోజూ రూ.13 నుంచి 14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో ప్రతీ రోజు ఆర్టీసీ బస్సుల్లో 25 నుంచి 30 లక్షల మంది ప్రయాణించే వారు. ఇప్పుడా సంఖ్య 43 లక్షలు దాటుతోందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. మామూలు రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే సోమవారాల్లో ఆ సంఖ్య దాదాపు 6 లక్షలు అధికంగా ఉంటుంది. గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు తేల్చారు. మూడు రోజుల నుంచి జీరో టికెట్ జారీతో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నారు ? ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే అంశాలపై ఆర్టీసీ అధికారులకు స్పష్టత వచ్చింది. దీనికి ఎంత చెల్లించాలో లెక్కించి ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించనుంది.

# ఆసిఫాబాద్ జడ్‌పి ఛైర్‌పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి బిఎస్‌పి డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పదవి ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డస్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా ఛైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ సూర్తికి వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జిల్లాలో మొత్తం 15 జడ్‌పీటీసీలకు గాను నలుగురు ఆదివాసీ గిరిజన మహిళలు జడ్‌పీటీసీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆస్థానంలో ఎస్టీ(మహిళ)ను ఎంపిక చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

### అధికారులతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు పాలన అందించే విదంగా అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో విధులునిర్వహించాలని గ్రామాల అబివృద్ది కోస వాటి అవసరాల కోసం ప్రణాళికలు సిద్దం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసబ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులకు ప్రజలు వినతి పత్రాలు అందిస్తే వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేవిదంగా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెనూ య అధికారులు ఈవిషయంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ప్రజల నిర్ణయం మేరకు నూతన ప్రభుత్వం ఏర్పాటైందని ఇక పై మంథని నియోజకవర్గంలో వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజల కేంద్రంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో అన్ని జవాబుదారి తనం తీసుకవస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అధికారలు ఇకనుండి నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. అధికారులపైన ఏలాంటి రాజకీయ ఒత్తిడిలు ఉండవని ప్రజలకు సుపరిపాలన అందించటంలో తనవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం


మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

చిత్త శుద్దితో పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి ఆరుగ్యారెంటీలు అందేవిధంగా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు. మంథని అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి త్వరిత గతిన అభివృద్ది అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు.

# 20న డిఇఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 30న సీట్ల కేటాయింపు

### డిఇఇ సెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో డీఈఈసెట్‌లో ప్రవేశాల కోసం గతంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని వారు ఈ నెల 20న జిల్లాల్లోని డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలని డీఈఈసెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీటు కోసం వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు ఇవ్వాలని సూచించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన అభ్యర్థులు జనవరి 1, నుంచి 3 వరకు ఫైనల్ అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని జనవరి 5 లోపుగా కాలేజీల్లో చేరాలని పేర్కొన్నారు. జనవరి 8 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 2023-25 విద్యా సంవత్సరంకు సంబంధించిన అడ్మిషన్లను పూర్తి చేయనున్నట్టు చెప్పారు.


నర్సాపూర్‌లో భూనిర్వాసిత రైతుల పాదయాత్ర

# కొండపోచమ్మ సాగర్ కెనాల్ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలి

### భూనిర్వాసితుల భూములను కాపాడాలంటూ రైతుల పాదయాత్ర

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ మెయిన్ ప్రాజెక్ట్ కాలువ రిచ్ 2 కాలువ పనులు రద్దు చేయాలని. భూసేకరణ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు కాళేశ్వరం బాధితుల భూసాదన కమిటీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుద్దాం భూములను కాపాడుదా మన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాల రైతులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని పెద్ద చింతకుంట శివారులోని జలహనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమై హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్రలో తిమ్మాపూర్, పిల్లుట్ల, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి లింగాపూర్, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ మా గ్రామాల నుండి వెళుతున్న కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులు నిలిపి వేయాలని ప్రాజెక్ట్ ను పూర్తిగా రద్దు చేయాలన్నారు.

# మంత్రుల పేషీల్లో మునుపటి సిబ్బందికి బైబై

### పాతవారిని పక్కన పెట్టాల్సిందే

### పిఎ, ఓఎస్డీ, పిఆర్వోల నియమాకంలో ఆంక్షలు

### ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఇప్పటికే అధికారుల ప్రక్షాళన ప్రారంభించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం విషయంలోనూ దృష్టి సారించింది. మంత్రుల కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది నియామకం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం పట్ల పలు ఆంక్షలు విధించింది. ఇష్టానుసారంగా సిబ్బందిని నియమించుకునే వీలు లేకుండా పరిమితిలు విధించింది. పర్సనల్ సెక్రటరీ (పీఎస్‌స), ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) నుండి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో) వరకూ ఎవరిని నియమిస్తున్నా ముందు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి తప్పనిసరి చేసింది. సీఎం కార్యాలయ అధికారుల పర్యవేక్షణ, అనుమతిని తప్పనిసరి చేసింది. మంత్రులు సిఫారసు చేసిన వారిపై అవసరమైతే ఇంటిలిజెన్సీతో విచారణ చేయించిన తదుపరే వారిచ్చే నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయం సంబంధిత సిబ్బందికి అనుమతిని ఇవ్వనుంది. గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పని చేసిన వారినెవరినీ ప్రస్తుత మంత్రులెవరూ నియమించు కోరాదని సీఎం కార్యాలయం నుండి అంతర్గతంగా స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ప్రధానంగా గత ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయంలో పలువురు మంత్రుల పీఏ, పీఎస్, పీఆర్వోలపై విమర్శలు వచ్చాయి. సీఎం పీఏగా అజిత్‌రెడ్డిని ఉన్నపళంగా పక్కన పెట్టారు. సీఎం పీఆర్వో విజయకుమార్ అకస్మాత్తుగా రిజైన్ చేశారు. అదేవిధంగా మంత్రుల పేషీల్లో మియాపూర్ భూ కుంభకోణంలో పీఎస్ పాత్ర, మరో మంత్రి పేషీలో పనిచేసిన హరీష్, అశోక్‌లను క్యాసినో కేసులో ఈ డీ విచారించడం, ఇంకో మంత్రి పీఆర్వో సెటిల్‌మెంటలు వంటి పలు సంఘటనలు గత ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చాయి. అటువంటి సంఘటనలు ప్రస్తుత ప్రభుత్వంలో పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా మంత్రుల కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాలను ప్రతిక్షాలకు లీక్ చేసేవారు, ఇతర పార్టీల సానుభూతి పరులకు ఎక్కడా చోటు లేకుండా సిబ్బంది నియామకం పట్ల ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసినట్లు సమాచారం. మంత్రుల వద్ద పనిచేసేందుకు ఆసక్తి చూపే అధికారులు, సిబ్బంది పట్ల జాగరూకతతో, వారి గుణగణాలు, చివరకు వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుంది. ప్రతీ మంత్రీ తమ పేషీల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది వివరాలను ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి విధిగా పంపాల్సి ఉంటుంది. ఇంటిలిజెన్సీ వర్గాల నుండి రిపోర్టు తెప్పించుకుని వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే వారి నియామకం పట్ల తుది నిర్ణయం తీసుకోనుంది.

### లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి

# యువతిపై అర్ధరాత్రి సామూహిక అత్యాచారం

### ఐదుగురు నిందితుల అరెస్టు, రిమాండ్


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి జైపాల్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 18, ప్రభాతవార్త:** తార్నాకలో లిఫ్ట్ పేరిట ఓ యువతిపై ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 7న ఘటన జరిగినా పోలీసులు గోప్యంగా ఉంచారు. ఘటన గురించి ఈస్ట్‌జోన్ ఎసిపి జయపాల్‌రెడ్డి, సిఐ మధులత తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న అర్ధరాత్రి లాలాగూడ రైల్వేక్వార్టర్స్ వద్ద లాలాపేట్‌కు చెందిన ఓ యువతి ఒంటరిగా నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వద్దకు లాలాపేటకు చెందిన బర్నా ఏసు (32) ఆక్టివాపై వచ్చి తాను డ్రాప్ చేస్తానంటూ మాయ మాటలు చెప్పడమే కాకుండా తార్నాకలో దింపుతానని లిఫ్ట్ ఇచ్చాడు. అయితే ఆమెను మాటల్లోపెట్టి ప్రశాంత్‌నగర్‌లోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతం లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. వెంటనే తన స్నేహితులైన మల్కాజిగిరి చెందిన సేతు మధుయాదవ్ (31), మౌలాలి ప్రశాంత్‌నగర్‌కు చెందిన సిరిగిరి ప్రశాంత్‌కుమార్ అలియాస్ మిల్కీ బాయ్(20), పస్తం తరుణ్ కుమార్ అలియాస్ పూరి(20), ఉప్పుగూడకు చెందిన కేజోజు రోహిత్ అలియాస్ టక్కర్ కిట్టు(19)లను ఫోన్‌చేసి రప్పించుకున్నాడు. ఆ తర్వాత ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అనంతరం నిందితులు ద్విచక్రవాహనంపై ఆమెను తార్నాకలో వదిలిపెట్టి వెళ్లారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు భయం తో మిన్నకుండిపోయింది. అయితే కుటుంబసభ్యులు ఆమె అన్య మనస్కంగా, మూభావంగా ఉండటంతో గమనించి ప్రశ్నించగా అసలు విష యం బయటపడింది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు వెంటనే లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు 10 రోజుల తరువాత నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో డిఐ ప్రభాకర్, ఎస్సైలు నాగరాజు, సాహెద్ పాష, ప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులుతోపాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామమంతా వింత వ్యాధి?

### భయాందోళనలో గ్రామస్తులు...

### ఒకరికి వస్తే ఇంట్లో అందరికీ వచ్చినట్టే

### ముందు జ్వరం, కీళ్లవాపు, దురద, నొప్పులు

### గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు?

**గరిడేపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంతుచిక్కని వ్యాధి కలవరం సృష్టిస్తుంది. గ్రామంలోని ఒక వీధిలో మొదలైన ఈవింత వ్యాధి 20రోజులలో గ్రామం మొత్తం వ్యాపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈవ్యాధి ఇంటిలో ఒకరికి వస్తే చాలు ఇంటిల్లిపాది వ్యాపిస్తుంది. దీంతో గ్రా మస్తులు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జ్వరంతో మొదలయ్యి రెండు రోజుల్లో జ్వరం తగ్గి అనంతరం కీళ్ల వాపు, విపరీతమైన నొప్పులు వస్తున్నాయని, ఈకీళ్లవాపు నొప్పులు వచ్చిన వారిలో కొంతమంది నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఆర్ఎంపిలతో పాటు హుజుర్‌నగర్, కోదాడు, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికి ఫలితం లేదని, ఇరవై రోజులైనా నొప్పులు తగ్గటం లేదని తెలిపారు. విషయం తెలిసిన వైద్య


కాల్వపల్లిలో ఈ వ్యాధి సోకి వాపుతో ఒక వ్యక్తి కాళ్లు

బృందం ఒకరోజు క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించా రు. అయితే రక్త పరీక్షల్లో ఏమి తేలలేదని, కేవలం వైరల్ ఫీవర్ అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఒకరితో మొదలయ్యి నేడు ఊరంతా పాకిందని దాదాపు గ్రామంలో ఈవ్యాధి సోకని వారు ఎవరులేరని మాజి స ర్పంచు సూరయ్య తెలిపారు. ఈవ్యాధి సోకిన వారిని ఎవరైన చూసేందుకు వస్తే వారికి కూడా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బస్సు డ్రైవర్ ఈవ్యాధి బారిన పడి 20రోజులయ్యిందని ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ రక్త పరీక్షలో వైరల్ జ్వరంగా తేలినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. అయితే జ్వరం తగ్గిన అనంతరం భరించలేనంత కీళ్ల నొప్పులు, వాపులు, దురద వసుందని జ్వరం తగ్గి 20 రోజులు దాటినా ఇప్పటికి కీళ్ల నొప్పులు తగ్గలేదని తెలిపారు.

**మండల వైద్యాధికారి వివరణ**

మండలంలోని కాల్వపల్లిలో ఈరకమైన వ్యాధి సోకిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెం టనే అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అయితే రక్త పరీక్షల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులున్నట్లు తేలలేదని తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా వైద్యాధికారులకు తెలియచేసినట్లు తెలిపారు. కాల్వపల్లిలో మంగళవారం నుంచి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి గొప్ప బాధ్యత..



ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు.. బాధ్యత అని నమ్మారామె. అందుకే బోధించడం, మార్కులొచ్చేలా చూడటంపైనే దృష్టిపెట్టలేదు. విద్యార్థులను ఇతర అంశాల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. పేద కుటుంబాల పిల్లలను విదేశీబాట పట్టిస్తున్నారు. సంభాన రూపవతి.. ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..

విద్యార్థులను ఎంతసేపూ మార్కులంటూ పరుగెత్తిస్తే.. మానసిక వికాసం సాధ్యమయ్యేదెలా? వాళ్ల ఆలోచనా పరిధి ఎలా పెరుగుతుంది. దానిలో మార్పు తేవాలనుకున్నా. మాది మన్యం జిల్లా పాలకొండ. ఎంఎ బిఇడి చదివి, శ్రీకాకుళం గురుకుల పాఠశాలలో ఉపాధ్యానిగా పనిచేస్తున్నా. పాఠాలే కాదు ఎక్స్‌ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్‌కీ ప్రాధాన్యమివ్వాలని నమ్ముతాను. అందుకే పిల్లలను వివిధ పోటీల్లో పాల్గొనేలా చూస్తా. 2016లో ప్రిన్సిపల్‌గా ఉన్నప్పుడు స్టెమ్ రంగాలపై వారిలో ఆసక్తి కలిగించాలని అటల్ టింకరింగ్ ల్యాబ్ మా కళాశాలకి వచ్చేలా చూశా. దీనిద్వారా కేంద్రప్రభుత్వం నుంచి నిధులతోపాటు అధునాతన సైన్స్ పరికరాలెన్నో వస్తాయి. వీటితో పిల్లలు ప్రాజెక్టులు చేయొచ్చు. సమాజంలో ఏ సమస్యనైనా సైన్స్ సాయంతో పరిష్కరించొచ్చనే ఆలోచన కలిగించడమే ఉద్దేశం. అంతేకాదు. ఏఐ, రోబోటిక్స్ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలూ పరిచయమవుతాయి.

**టాప్‌లో.. తప్పకుండా.** జాతీయస్థాయిలో ఏటా ఏటిఎల్ మారథాన్ నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా 300 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. మా విద్యార్థులు తయారు చేసిన. మురికి నీటిని మంచి నీటిగా మార్చడం, అంధులకు ప్రత్యేకమైన కుర్చీ, స్టిక్, రోబోలు వంటి సైన్స్ ప్రాజెక్కుటలెన్నో ఇక్కడ ఎంపికయ్యాయి. నేనెక్కడ పనిచేసినా మా స్కూలు టాప్ 20లో తప్పక ఉండేది. దీని ద్వారా ఎంపికైన మా విద్యార్థిని రష్యా వెళ్లడమే కాదు. రోబోటిక్స్‌లో 15 రోజుల శిక్షణతోపాటు అధ్యక్షుడు పుతిన్‌నీ కలిసింది. దేశవ్యాప్తంగా జరిగే సైన్స్ ఇంక్యుబేషన్, ఫెస్ట్‌లకీ తీసుకెళుతుంటా. 2016లో న్యూయార్క్‌లో నిర్వహించిన వరల్డ్ మేకర్‌ఫెయిర్‌లో 100 దేశాలు పాల్గొంటే మా పిల్లలు తయారు చేసిన రెండు రోబోలుఎంపికయ్యాయి. అమెరికా కౌన్సెళ్లుగా కెనడీ లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ స్టడీ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీనిలో 8 దశల్లో వడపోతలు ఉంటాయి. ఎంపికైన విద్యార్థి ఇతర దేశాలవాళ్లతో కలిసి ఏడాది అక్కడ చదువుకోవచ్చు. ఖర్చులన్నీ నీతిఆయోగ్ భరిస్తుంది. 9, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు పాల్గొనవచ్చు. నేను 2020లో సమన్వయకర్త అయినప్పటి నుంచీ మా పిల్లలను పంపిస్తున్నా. ఏటా కనీసం ఇద్దరు మా విద్యార్థులు ఉంటున్నారు. ఈ ఏడాదికి ఇద్దరు ఇప్పటికే ఆరోదశకు చేరుకున్నారు కూడా. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లోణాలు. సమాజానికి సాయపడే గుణం వంటివెన్నో పరీక్షిస్తారు. అన్ని స్కూళ్లలో పిల్లలకు కొన్ని అంశాలిచ్చి రాయమంటారు. దాని ద్వారా ఎంపిక చేసి, దరఖాస్తు చేయిస్తున్నాం. వారికి అవసరమైన శిక్షణనీ ఇప్పిస్తాం. ఇవేకాదు.. విద్యార్థుల ఆసక్తినిబట్టి ఆటలు, నృత్యం అన్నింట్లో ప్రోత్సహిస్తున్నా.

**పురస్కారాలెన్నో....** 30 ఏళ్ల సర్వీసు.. వరుసగా పదేళ్ల ఉత్తమ ఉపాధ్యాయినిగా నిలిచా. శ్రీమతి సావిత్రిబాయి పూలే. ముఖ్యమంత్రి ఎక్సలెన్స్ సహా పురస్కారాలెన్నో అందుకున్నా. తొలిరోజుల్లో ఈవిడేంటి.. కూర్చోరు. కూర్చోనివ్వరు. ఏదో ఒక పోటీ అంటారు అనుకునేవారు. తర్వాతత్తర్వాత నా ఉద్దేశం అర్థం చేసుకొని టీచర్లంతా ముందుకొచ్చారు. మా విద్యార్థులకు కమ్యూనికేషన్, ఇంగ్లీష్, సైన్స్, మేథ్స్ ల్యాబ్‌లు ప్రారంభించాం. ఆసక్తి ఉన్నవారికి ఐఐటి, నీట్ శిక్షణతోపాటు కెరియర్ గైడెన్స్‌నీ ఇస్తున్నాం మా దగ్గరంతా పేద, కులీ కటుంబాల పిల్లలే. వాళ్లు అభివృద్ధి చెంది ఇంకొంతమందికి సాయపడే స్థాయిలో నిలపాలని నా కోరిక. అందుకే నన్ను నేను అప్‌డేట్ చేసుకుంటా. 150 వరకు ఆన్‌లైన్ కోర్సులు చేశా. టీచర్ ప్రొఫెషియన్సీ టెస్ట్ జాతీయ స్థాయిలో ఉంటుంది. ఏటా రాస్తుంటా, టీచర్లనూ రాయమంటా. నా దగ్గర చదివిన వారెందరో ఐఎఎస్, ఐపిఎస్, ఇంజినీర్లయ్యారు. ఆ సంతృప్తి కోసమే ఈ కష్టమంతా. ❑



# 3వ పాశురం



ఓఙ్గియులగళన్ద ఉత్తమన్ పేర్పాడి
నాఙ్గళ్ నంపావెక్కు, చ్చాణ్ణినీరాడినాల్
తీఙ్గిన్టినాడెల్లామ్, తిఙ్గళ్
ముమారిపెయ్‌దు
ఓఙ్గుపెరుంశెన్నె లూడకయలుగళ
ప్పూఙ్గువళైప్పోదిల్, పాతివణ్డుకణ్పడుప్ప
తేఙ్గాదేపుక్కిరున్దు, శీర్తములైపణ్ణి
వాఙ్గ. కుడంనిఱైక్కుం,
వళ్ళల్పెరుంపశుక్కళ్

## తిరుప్పావై

నీఙ్గాదశెల్వం, నిఱైన్దేలో
రెమ్బావాయ్॥మూడవపాట
వామనునిగవచ్చి, వాయువేగమున ఎదిగి
అంబరంబున కెగసి, మూడులోకముల కొల్చి
దేవాదిదేవతలు సేవించు దేవుని
శ్రీహరిని కీర్తించి స్తోత్రములపాడి
శ్రీపాదసేవకై తీర్థమాడినోచ
అవనియంతయు దుర్భిక్షమంతరించు
నెలమూడువానలై పైరుపంటలు ఎదుగు
ఎర్రకలువలు విరయు, తుమ్మెదలు మురియు
పాలసంపద పెరగు, లోకమున శాంతి పెరుగు
పరమేశ్వరుడు మెచ్చు, పరలోకములు మెచ్చు
ఇట్లు మన నోము మంచి ఫలమునిచ్చు.

**భావం:** బలి చక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడు లోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించుదాము. నెలకు మూడు వానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువ పూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరం దాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** ఇహలోక, పరలోక సంపద పొందుటకు. ❑

# కొత్తిమీర వడలు..



కొత్తిమీర వడలు

కరివేపాకు, కొత్తిమీరను దాదాపు అన్ని కూరల్లో వేస్తాం. బిర్యానీ అంటే పుదీనా ఉండాల్సిందే. అయితే కాస్త భిన్నంగా ఈసారి కొత్తిమీరతో వడలు వేసుకుని కరివేపాకు చట్నీతో బ్రేక్‌ఫాస్ట్ చేయండి. సాయంత్రం వేళ పుదీనా పరోటా రుచి చూడండి.

**కావలసినవి :** శనపిండి-రెండు కప్పులు, కొత్తిమీర-రెండు కప్పులు, బియ్యపిండి-ఒక టేబుల్‌స్పూన్, పసుపు-ఒక టీస్పూన్, జీలకర్ర-రెండు టీస్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-ఎనిమిది, అల్లం- అంగుళం ముక్క, పచ్చిమిర్చి-నాలుగైదు నూనె-పరిపడా. ఉప్పు-రుచికి తగినంత.

**తయారీ విధానం :** అల్లం, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి పేస్టులా తయారుచేసుకోవాలి. ఒక బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో బియ్యపిండి, తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లపోసికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక జీలకర్ర, పసుపు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమర్చి పేస్టు వేసి వేగించాలి. కాసేపు వేగిన తరువాత కొత్తిమీర వేయాలి. ఒకనిమిషం పాటు వేగిన తరువాత శనగపిండి మిశ్రమం వేసి కలుపుకోవాలి. మిశ్రమం చిక్కగా అయ్యేంత వరకు ఉంచి దింపుకోవాలి. ఒక ప్లేట్‌లో సిల్వర్ ఫాయిల్ పేపర్ తీసుకుని దానిపై ఈ మిశ్రమం ఓయాలి. అంతటా సమంగా పరుచుకునేలా చేతితో ఒత్తాలి. చల్లారిక తరువాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# చాక్‌పీస్‌ని ఇలా కూడా..

చిన్న చిన్న వస్తువులే ఒక్కోసారి పెద్ద సమస్యలు తీరుస్తాయి. అలాంటిదే చాక్‌పీస్కూడా.. ! కేవలం బోర్డు మీద రాయడానికో, ముగ్గులు వేయడానికో కాకుండా దీన్ని చాలా రకాలుగా వాడొచ్చు. అదెలాగో తెలుసుకుదాం.



- దుస్తుల మీద, లెదర్ వస్తువుల మీద నూనె మరకలు పడ్డప్పుడు చాక్‌పీస్‌తో రుద్ది, ఒక పది నిమిషాల తర్వాత దులిపేయాలి. చాక్‌పీస్ నూనెను పూర్తిగా పీల్చుకుని మరకని మాయం చేస్తుంది.
- వెండి, రాగి, ఇత్తడి వస్తువులు నల్లబడుతున్నాయా? అయితే వాటిని తిరిగి మెరిపించాలంటే చాక్‌పీస్ పొడితో శుభ్రపరిస్తు సరి.
- చాక్‌పీస్ పొడిని గుడ్డలో కట్టి తడిగా ఉన్న లేదా చెమట వాసన ఉన్న షూలలో రెండు గంటపాటు (రాత్రంతా ఉంచితే మరీ మంచిది) ఉంచాలి. ఇలా చేస్తే తడి, వాసన పోయి షూలు శుభ్రంగా ఉంటాయి.
- పెన్నుతో రాసేటప్పుడు తప్పు దొర్లిందా.. అందుబాటులో వైట్‌నర్ లేకపోతే కంగారు పడకండి. చాక్‌పీస్ వైట్‌నర్‌గా ఉపయోగించి చూడండి. సమస్య ఇట్టే పరిష్కారమౌతుంది.
- అతి ముఖ్యమైన పేపరు మీద నీళ్ల ఒలికిపోయాయా..? ఫర్వాలేదు. ఆ తడి మీద చాక్‌పీసును దొర్లించండి. నీరంతా మాయమౌతుంది.




- తాళపు చెవి తరచూ తాళంలో ఇరుక్కుపోతుంటే ఆ తాళానికీ తాళపు చెవికీ చాక్‌పీస్ను రుద్దండి సమస్య పరిష్కారమౌతుంది.
- చీమలు పోవాలంటే ఇలా చేయండి. చాక్‌పీసుని కాస్త గ్యాసోలిన్ నూనెలో తడపాలి. లేదంటే దానిపై నాలుగు లెమన్ గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలు వేయాలి. ఆ చాక్‌పీస్ను గోడ వెంబడి గీస్తే ఇక చీమలు ఆ ప్రదేశానికి రావు.



- తెల్లని గోడలపై పగుళ్లను మేకులు కొట్టిన మరకలను, ఆక్‌పీస్తో రుద్ది కవర్ చేయొచ్చు.
- పాత దుస్తులు, దుప్పట్లు పెట్టే ప్రదేశంలో చాక్‌పీస్లని ఒక పల్చని గుడ్డలో కట్టి ఉంచితే ముతక వాసన రాదు. ❑

# దుస్తులకు సహజ పరిమళాలు !



తాజాగా కనిపించాలి, చెమట దుర్వాసన రాకూడదు అని సువాసనలిచ్చే ఫ్యాబ్రిక్ కండిషనర్లను వాడతాం. లేదంటే పర్‌ఫ్యూమ్‌లను స్ప్రే చేసుకుంటాం. వీటితో ఎన్నో అనారోగ్య సమస్యలు. బదులుగా సహజ నూనెలను ప్రయత్నించి చూడండి.

- పెర్‌ఫ్యూమ్‌లు, ఫ్యాబ్రిక్ కండిషనర్ల లోని రసాయ నాలు కొన్నిసార్లు చర్మ సమస్యలకు దారితీస్తే.. మరికొన్ని శ్వాస సంబంధ సమస్యలు తెచ్చిపెడతాయి. సహజ నూనెలు తాజా అనుభూతిని కలిగించడమే కాదు.. ఒత్తిడినీ దూరం చేస్తాయి.
- లావెండర్, నిమ్మ, యుకలిప్టస్, పెప్పర్‌మింట్.. ఇలా మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ని తీసుకోండి. సహజమైనవే కదా.. అని నేరుగా దుస్తులపై చిలకరించేయొద్దు. ఎంచుకున్న ఫ్లేవర్ ఏదైనా ముందు చర్మానికి ఎక్కడైనా రాసుకొని చూడండి. గంటలు గడిచినా ఎలాంటి దురద, మంట ఉండకపోతేనే మీకు నప్పుతుందని అర్థం.
- . ఆ తర్వాత దుస్తులపై ఏదో మూలన కొద్దిగా పూసి కాసేపు వదిలేయాలి. వాటిపైనా మచ్చల్లాంటివి కనిపించకపోతే ఎంపిక సరైయినదన్నట్లే ఇక అప్పుడు అరకప్పు వైట్ వెనిగర్‌కి 10 చుక్కల సహజ నూనెలు కలిపి, జాడించే నీటిలో కలిపితే సరి. దుస్తులు సహజ సువాసనతో నిండిపోతాయి. ❑

# జుట్టుకు రాత్రిపూట నూనెవద్దు..



మనలో చాలామంది రాత్రి నిద్రపోయే ముందు జుట్టుకు నూనె రాస్తారు. కొందరు ఎప్పుడూ నూనెపెట్టుకునే ఉంటారు. ఇలా చేస్తే మేలుకన్నా జుట్టు రాలిపోయే ప్రమాదమే ఎక్కువ.

- జుట్టుకు రాత్రిపూట నూనె రాసుకుని మరుసటి రోజు ఉదయం షాంపూతో స్నానం చేస్తుంటాం. ఎంత ఎక్కువ సేపు నూనెతో ఉంటే అన్ని పోషకాలు అనుకుంటాం. ఇలా చేస్తే జుట్టుకు పోషణ అందదు సరికాదా. మురికి పేరుకుపోతుంది. జుట్టుకు నూనె పెట్టిన రెండు గంటల తర్వాత తలస్నానం చేస్తే చాలు.
- చుండ్రు ఎక్కువగా ఉన్నప్పుడు తలపై నూనె పెట్టొద్దు. ఇలా చేస్తే సమస్య రెట్టింపవుతుంది. బదులుగా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించండి.
- చాలామంది జుట్టు రాలుతుంది అంటే ఎక్కువ మొత్తంలో నూనెను రాస్తుంటారు. ఇదే చికిత్స అనుకుంటారు. కానీ జుట్టు రాలడానికి కారణం హార్మోన్ల హెచ్చుతగ్గులు. సరైన పోషకాలు అందకపోవడం, కేవలం జుట్టు పొడిగా మారినప్పుడు మాత్రమే నూనె రాస్తే సరిపోతుంది. అంది కూడా తగినంత.
- ఏదైనా మితిమీరి చేయకూడదు. చాలమంది హాయిగా ఉంది కదా అని నూనె రాసుకున్నప్పుడల్లా గంటల కొద్ది మసాజ్‌లు చేయించుకుంటుంటారు. ఇలా చేయడం సరైనది కాదు. దీని వల్ల కుదుళ్ల బలహీనమవుతాయి. ఎక్కువసేపు కురులను తాకడం వల్ల అవి రాలిపోయే అవకాశమూ ఉంటుంది. అందుకే ఆయిల్ మసాజ్‌ను నెలకోసారి చేయించుకుంటే చాలు. ❑

## చెలి చిట్కా

కూరగాయలు వడిలినట్లయితే.. వాటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు ఉంచండి. తాజాగా మారతాయి.



# పిల్లల్ని సముదాయించేద్దామిలా !

**పొత్తిళ్లలోని పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఎదిగే సమయంలోనే మనల్ని క్షణం ఊపిరి తీసుకోనివ్వరు. ఏదైనా ఇవ్వకపోయినా..** వద్దని వారించినా ఏడుపూ ఆలకలు. మనకేమో విసుగొచ్చేస్తుంది. అలాగని కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చెడు ప్రభావం పడగలదు కాబట్టి. పిల్లలు ఎదిగే సమయంలో పడిపోవటం, ఏడవటం, చేతికందినవి దొర్లించటం.. వాళ్ల చేసే అల్లరి మామూలుగా ఉండదు. అంత మాత్రాన మనం కోపం, చిరాకు ప్రదర్శించకూడదు. ఎందుకంటే ఇదంతా వాళ్ల కొత్త విషయాల్ని నేర్చుకునే క్రమమే. ఆ సమయంలో మన స్పందనను బట్టే పిల్లల ప్రర్తన కూడా మారుతుంది. గట్టిగా అరిచి చెప్పినా, కొట్టినా మొండిగా తయారవుతారు. అందుకే వీలైనంత నెమ్మదిగా ప్రశాంతంగా ఉండాలి. మాట్లాడాలి. అప్పుడే వాళ్లూ మన మాట వింటారు. మనసికంగానూ ఆరోగ్యంగా ఉంటారు.



**భావోద్వేగాలను గమనించండి...** అప్పుడప్పుడే అన్నీ నేర్చుకునే దశలో ఉన్న పిల్లలు.. వాళ్ల భావాలను సరిగా వ్యక్తీకరించలేరు. అడిగినది ఇవ్వలేదనో, నచ్చినట్లు చేయనివ్వల్లేదనో ఏడవటం, మాట వినకపోవడం మామూలే. అలాగని వారి భవోద్వేగాలను కొట్టిపారేయకూడదు. వారి చిట్టి మనసుల్లో ప్రతికూల భావాలు ఏర్పడి, మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. ఎంత అసహనమైనా రానీ.. మనం మాత్రం సానుకూలంగానే మాట్లాడాలి. అప్పుడు వాళ్లూ చెప్పింది అర్థం చేసుకుంటారు. క్రమంగా వారిలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెరుగుతుంది.

**దృష్టి మరల్చండి...** ప్రతిదీ వద్దు అని చెబితే పిల్లలు చిన్నబుచ్చుకుంటారు. ఒకటి వద్దూ అన్నప్పుడు వాళ్ల దృష్టిని మరల్చడానికి ఇంకేదైనా ఇవ్వాలి. అప్పుడు నెమ్మదిస్తారు. అలాగే నిర్ణయాధికారం కూడా చిన్నప్పటి నుంచీ పెంపొందిం చాలి. రెండు వాళ్ల ముందుంచి ఏదో ఒకటి ఎంచుకోనిస్తే వాళ్లకీ సంతృప్తి. ఈ తీరుతో వాళ్లని వాళ్ల నియంత్రించుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఒక్కోసారి మనం అశ్రద్ధ చేసినప్పుడు వాళ్ల అసంతృప్తిని ప్రదర్శించడానికి కూడా ఇలా మొండిగా ప్రవర్తిస్తుంటారు. కోపం పెంచుకోక మనల్ని మనం పరిశీలించుకుంటే ఆ తీరునీ మార్చొచ్చు. పిల్లలు చెప్పేది వినడం, ఏదైనా ప్రయత్నించే మెచ్చుకోవడం, బహుమతుల్విడం వంటివి చేస్తే వారి ప్రవర్తనలో మొండితనానికి తావుండదు. ❑

17 చుక్కలు 9 వరకు మధ్య చుక్కలు





శాంతి
పి.అండ్ టి కాలని
సరూర్‌నగర్

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com




## వన్డేల్లో కివీస్‌పై పాకిస్థాన్ మహిళా జట్టు తొలి విజయం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 పరులు కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో పాకిస్థాన్ వన్డేల్లో న్యూజిలాండ్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.



సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసి 11 పరుగులు బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కేర్ సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒకసిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి దేవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది. మొదట ఆడిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. అమేలియా కేర్ 77 పరుగులు, మడ్డీ గ్రీన్ 65 పరుగులతో అర్ధ శతకాలతో రాణించారు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు బిస్మాహ్ మరూఫ్ 68 పరుగులు, అలియా రియాజ్ 44 పరుగులు దంచికొట్టారు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. స్కోర్లు సమ కావడంతో విజేతను నిర్ణయించేందుకు అంపైర్లు సూపర్ ఓబర్ నిర్వహించారు.




### ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో
## మళ్లీ నంబర్ 1 స్థానానికి భారత్ జట్టు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత్ జట్టు మళ్లీ నవంబర్ 1 స్థానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్ట్‌లో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానానికి చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా చేతిలో భారీ ఓటమితో పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో పాయింట్ల పట్టికలో కొనసాగుతున్నాయి. వరుసగా రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా ఆఖరి మెట్టుప తడబడింది. దాంతో ఈ సారి ఎలాగైనా టెస్ట్ మ్యాచ్‌ను దక్కించుకోవాలనే కసితే భారత్ ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్ టెస్ట్ చాపింయన్ షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా 2024 సంవత్సరంలో భారత్ 16 టెస్ట్‌లు ఆడనుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మ నేతృత్వంలోని భారత్ రెండు టెస్టుల సీరిస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. ఈ నెల 26 నుండి ఇరు జట్ల మధ్య టెస్ట్ సమరం షురూ కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మొదట టెస్టు 2024 జనవరి 25న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఐపీఎల్ మాక్ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు (ఐపీఎల్) సంబంధించి జరిగే వేలానికి ముందు నిర్వహించిన మాక్ వేలంలో పలువురు ఆటగాళ్లకు భారీగా ధర పలికింది. వేలానికి ఈ నెల 19వ తేదీన జరిగే వేలానికి ముందు సోమంవారం జియో సినిమా దీన్ని నిర్వహించింది. ఈ వేలంలో భారీధర కొల్లగొట్టిన వారిలో అగ్రస్థానంలో స్టార్క్ ఉండగా, రెండోస్థానంలో కమిన్స్ ఉన్నా డు. అలాగే ఎవరూ ఊహించని విధంగా శార్దూల్ ఠాకూర్ కూ అధిక ధర పలికింది. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌తో పాటు, ఆ జట్టు సారధి పాట్ కమిన్స్‌లు ఈ మాక్ వేలంలో భారీ ధరను దక్కించుకున్నారు. మిచెల్ స్టార్క్ గతంలో ప్రాతినిధ్యం వహించిన బెంగుళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ అతడిని ఏకంగా 18.5కోట్ల రూపాయలుపెట్టి దక్కించు కుంది.





ఇక వన్డే ప్రపంచ కప్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ రెరాల్డ్ కోయెట్జ్ కూడా 18 కోట్ల రూపాయల మేర ధర పలకగా, ఆసిస్‌కు చెందిన పాట్ కమిన్స్‌ను హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ రూ. 17.50కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. గత 2సీజన్లలో అటు బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్‌లో కూడా విఫలమవుతున్న శార్దూల్ ఠాకూర్ అయితే ఏకంగా రూ.14 కోట్ల చొప్పున ధర దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, పార్థివ్ పటేల్, అనిల్ కుంబ్లేతో పాటు, ఆర్సీబీ మాజీ డైరక్టర్‌ఐక్ హెసెన్, ఇంగ్లండ్ మాజీ సారథి ఇయాన్ మోర్గాన్‌లు ఈ మాక్ వేలంలో పాల్గొన్నారు. హైదరాబాద్ తరపున ఈ వేలంలో పాల్గొన్న మోర్గాన్, కమిన్స్‌కు భారీ ధరకు వెచ్చించగా, గుజరాత్ తరపున పార్దీవ్ పటేల్ కోయెట్జ్ కోసం పోటా పోటీగా వేలం పాడాడు. ఇక తన సుదీర్ఘ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే ఆడిన సురేశ్ రైనా, సీఎస్కే ప్రతినిధిగా వ్యవహరించిన హసరంగ, ట్రావిస్ హెడ్, జోష్ హెజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లను దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అనిల్ కుంబ్లే, శార్దూల్ ఠాకూర్‌కు 14 కోట్ల రూపాయల చొప్పున ధర పలకడం విశేషం. లంక యువ పేసర్ దిల్షాన్ మధుశంకను కోల్‌కతా నైట్ రైడర్స్ 10.50 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. అయితే మాక్ వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లంతా ప్రధానంగా బౌలర్లే కావడం గమనార్హం. దుబాయ్‌లో ఈ నెల 19వ తేదీన జరగనున్న అసలైన వేలంలో కూడా ఈ 10 ఫ్రాంచైజీలు బౌలర్ల మేదే దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గత ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీతో గొడవపడి అతడి అభిమానుల ఆగ్రహానికి గురైన అఫ్గానిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్ తగిలింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ 20) ఈ అఫ్గానిస్థాన్ పేసర్‌పై 20 నెలల పాటు నిషేధం విధించింది. ఈ లీగ్‌లో షార్జా వారియర్స్ తరపున ఆడుతున్న నవీన్ రెండుతో పాటు, మూడో సీజన్‌కూ దూరమవనున్నాడు. కోహ్లీ అభిమానులతో మ్యాంగో మ్యాన్ అని పిలిపించుకున్న నవీన్ నిషేధానికి కారణం ఏమిటనేది తెలుసుకుంటే ఐఎల్‌టీ 20లో భాగంగా నవీన్ ఉల్ హాక్ షార్జా వారియర్స్ తరపున ఆడుతున్నాడు. అయితే వచ్చే జరుగబోయే రెండో సీజన్ కోసం ఇటీవలే రిటెన్షన్ ప్రక్రియ కూడా మొదలైంది. ముందస్తు ఒప్పందంలో భాగంగా షార్జా టీమ్ నవీన్‌ను రెండో సీజన్‌లో కూడా రిటైన్ చేసుకుంది. ఆ మేరకు అతడికి పేపర్లు పంపినా అగ్రిమెంట్ మీద సంతకం చేయ లేదు. దీనిపై పలు మార్లు అతడిని సంప్రదించినా నవీన్ నుండి ఏ స్పందనా రాకపోవడతో షార్జా జట్టు అఫ్టాన్ పేసర్ నిబంధనలను ఉల్లంఘించాడని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ లీగ్ టీ 20 క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన డిసిప్లినరీ కమిటీ నవీన్‌పై ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో 20 నెలల పాటు నిషేధం విధించింది.

## ఐటి రంగంపై ఆర్థికమాంద్యం ఎఫెక్ట్..

**న్యూఢిల్లీ, డిసెంబరు** 18: ఐటి రంగం ఈ యేడా ది తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్న డూ లేనంతగా ఈ యేడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్ ఫోర్స్, ట్విట్టర్ ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక పింక్‌స్లిప్‌ల బాధ వదిలి పోయిందనుకుంటున్న వేళ ఐటి రంగంలో మరోమారు కుదుపు కనిపిస్తోం ది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగ ళూరులోని ఐటి సంస్థలు షాకింగ్ నిర్ణ యాలు తీసుకుంటున్నాయి.



ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమో షన్లు నిలిపి వేయాలని నిర్ణ యించాయి. బెంగళూరు కేంద్రంగా పనిచేసే దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగు లకు ఇచ్చే వార్షిక పెంపును 10శాతం లోపుకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలందిస్తున్న గ్లోబల్ ఐటి కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ యేడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐటి రంగం పట్టాలెక్కుతుందని భావించారు. అయితే పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కనపెట్టే శాయి. సాధారణంగా ఐటి కంపెనీల్లో వార్షిక పెంపు 20శాతం వరకు ఉంటుంది. ప్రమో షన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ సారి ప్రమోషన్లను నిలిపివేశారు. ఇప్పటికే ప్రమో షన్లు పొందిన వారికి కూడా 10 నుంచి 20శాతంలోపే పెంపు ఇస్తున్నట్లు తెలిసింది. అమెరికా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఉద్యోగి ఒకరు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 2007, 2009 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఐటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల స్థానాన్ని ఆక్రమిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ఒకరు తెలిపారు.

## 10% ఉద్యోగులకు ఉడాన్ ఉద్వాసన

ముంబై, డిసెంబరు 18: ఇ-కామర్స్ యూనికార్న్ ఉడాన్ రూ.2,800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను అంటే 10శాతం తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు కంపెనీలోని ఎఫ్‌ఎంసిజి బృందం దేశ వ్యాప్తంగా




పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహించన్నుట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబడులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగం గా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్ లో రూ.990 కోట్ల మేర కన్వర్జబుల్ నోట్లను సేకరిం చిన తర్వాత ఉడాన్10శాతం ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పు తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ యేడాది ఇప్పటి వరకు రూ.2800 కోట్ల మేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా, 2025లో ఇనిషి యల్ పబ్లిక్ ఆఫర్‌గా స్టాక్ మార్కెట్లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటి పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.


# వాణిజ్యం

## సంపద సృష్టిలో రిలయన్స్ టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హవా కొనసాగుతోంది. గత ఐదేళ్లలో ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ టాప్ ఆల్‌రౌండ్ వెల్త్ క్రియేటర్‌గా నిలిచినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన 2018లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ షేరు గత ఐదేళ్లలో యేటా 78శాతం చొప్పున ఇన్వెస్టర్లకు లాభాలు పంచింది. స్టాక్ మార్కెట్లో కంపెనీల పని తీరు ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. ఇన్వెస్టర్లకు అత్యధికంగా రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్



వరుసగా ఐదోసారీ ఈ జాబితాలో అత్యధిక సంపద సృష్టికర్తగా నిలిచింది. టిసిఎస్ రూ.6,77,400 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,15,500 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.3,61,800 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.2,80,800 కోట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గత ఐదేళ్లలో అత్యంత వేగంగా సంపద సృష్టించిన టాప్ 10 కంపెనీల షేర్లలో రూ.10 లక్షల మదుపు చేస్తే, ఆ పెట్టుబడుల విలువ యేటా 59శాతం వృద్ధితో ఇప్పుడు రూ.కోటికి చేరినట్లు నివేదిక తెలిపింది. కాగా గత ఐదేళ్లలో దేశంలోని టాప్-100 లిస్టెడ్ కంపెనీలు ఇన్వెస్టర్లకు రూ.70.5 లక్షల కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. అంతకు ముందు ఐదేళ్లలో సృష్టించిన రూ.92.2 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువే. ఇదే సమయంలో సంపద సృష్టి వేగం కూడా 28శాతం నుంచి 21 శాతానికి పడిపోయింది. అయితే బిఎస్ఇ సెన్సెక్స్ వృద్ధి రేటు 12శాతంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం ఎక్కువని నివేదిక వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.